



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY — నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 6 శనివారం | సెప్టెంబర్ 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 353


Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur





## 6న అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు..



2

## అక్కడ రాత్రికి రాత్రే సమాధులు మాయమయ్యాయి



2

## ఆలయంలో చోరీ.. నెల రోజుల తర్వాత ఊహించని ఘటన..



3

### బెంజ్ కారుపై, హవాయి చెప్పులపై

# ఒకే జీఎస్టీ వేయలేం

- దేశవ్యాప్తంగా ఒకే జీఎస్టీ రేటు ఇప్పట్లో అసాధ్యం
- స్పష్టం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- అభివృద్ధిలో అసమానతలే ప్రధాన కారణమని వెల్లడి
- బెంజ్ కారు, హవాయి చెప్పులపై ఒకే పన్ను అన్యాయమన్న మంత్రి
- పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే ఆలోచన లేదని స్పష్టం



2

**న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి**

పెట్రోల్, డీజిల్‌పై అధిక పన్నుల భారం గురించి ప్రజలు తరచూ ప్రశ్నిస్తుంటారు. వాటిని జీఎస్టీ పరిధిలోకి చేర్చితే ధరలు తగ్గుతాయనేది సామాన్య ప్రజల అభిప్రాయం. ఈ విషయంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత ఇచ్చారు. ఓ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మలా సీతారామన్ ఈ అంశాలపై మాట్లాడారు. పెట్రోల్, డీజిల్‌పై కేంద్రం సిద్ధం కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. అయితే ఈ అంశంపై ఏకాభిప్రాయం కుదరకపోవడం ప్రధాన అడ్డంకి అని ఆమె పేర్కొన్నారు. జీఎస్టీని ప్రవేశపెట్టినప్పుడు పెట్రోల్, డీజిల్‌ను అందులో చేర్చడానికి ప్రయత్నించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మద్దతు లభించలేదని ఆమె తెలిపారు. ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్రాలు విధించే పన్నుల ద్వారా భారీ ఆదాయాన్ని పొందుతాయి. ఈ ఆదాయం కోల్పోవడానికి రాష్ట్రాలు సుముఖంగా లేవని నిర్మలమ్మ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు రేట్లపై ఏకాభిప్రాయానికి వచ్చినప్పుడు.. పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం సాధ్యమవుతుం దని.. అయితే ప్రస్తుతం దీనికి సంబంధించి ఎలాంటి ప్రతిపాదన లేదని ఆమె స్పష్టం చేశారు. జీఎస్టీ 2.0: సామాన్యుడికా లాభం జీఎస్టీలో తాజాగా చేపట్టిన సంస్కరణల గురించి మాట్లాడిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. వీటి వల్ల 99 శాతం ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గాయని తెలిపారు. పన్నుల తగ్గింపు వల్ల వచ్చిన లాభాలను కంపెనీలు ప్రజలకు బదిలీ చేయాలని, అలా చేయని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్రం ప్రతి సంవత్సరం జీఎస్టీలో పన్ను సంస్కరణలు తీసుకురావడానికి ప్రయత్నిస్తుం దన్నారు. ఎక్కడ పన్ను తగ్గించవచ్చో గమనించి అందుకు తగిన చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ సారి కూడా అదే చేశామన్నారు. ఇది కేవలం సామాన్య ప్రజల కోసం తీసుకున్న నిర్ణయమని, కంపెనీల కోసం కాదన్నారు. విమర్శలకు నిర్మలమ్మ కౌంటర్ విపక్షాలు జీఎస్టీని 'గబ్బర్ సింగ్

## గణపతి మహా నిమజ్జనానికి వేళాయె

### ట్రాఫిక్ రూట్స్ ఛేంజ్



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తి శ్రద్ధలతో గణపతి బప్పాను ఆరాధిస్తూ పూజలు, ఊరేగింపులు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఈ ఉత్సవాలకు విశేషమైన స్పందన లభిస్తోంది. పెద్ద ఎత్తున గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేసి అంతే వైభవంగా ముగింపు ఘట్టమైన నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం తరఫున పర్యావరణ

### రెండోసారి, మూడోసారి

# సీఎం అవుతా

### విద్యాశాఖలో నూతన సంస్కరణలు తీసుకురావాలి: సీఎం

- తెలంగాణ ఉద్యమంలో టీచర్ల కీలకపాత్రపై ప్రశంసలు
- గత బీఆర్ఎస్ పాలనలో నియామకాలు, బదిలీల నిర్లక్ష్యం
- కేజీ టూ పీజీ ఉచిత విద్యలో విఫలమైన గత ప్రభుత్వం
- ప్రభుత్వ పాఠశాలల్లో చేరికల పెరుగుదల వాస్తవం
- సిఎస్సార్ ఫండ్స్ ద్వారా విద్యా సదుపాయాల బలోపేతం
- ప్రపంచ స్థాయి పోటీకి తెలంగాణ విద్యార్థులను తీర్చిదిద్దే ప్రణాళిక
- టీచర్లకు విదేశీ శిక్షణ - ప్రతీ ఏటా 200 మందికి అవకాశం
- డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో కఠిన చర్యలు



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యను అందుబాటు లోకి తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కార్పొరేట్ విద్య కంటే సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. టీచర్స్ డే సందర్భంగా శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..

**ఉద్యమంలో టీచర్లది కీలకపాత్ర..**

తెలంగాణ ఉద్యమంలో టీచర్లది కీలకపాత్ర అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదం చేర్చింది టీచర్లే అని స్పష్టం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో కూడా ఉపాధ్యాయులది ముఖ్యమైన పాత్ర అని చెప్పుకొచ్చారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యమైనదని తెలిపారు. విద్యాశాఖలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అందుకే విద్యాశాఖను తానే పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. టీచర్లను చిన్నచూపు చూసే ఆలోచన తమకు లేదన్నారు. తరచూ టీచర్ల సంఘాలతో చర్చలు జరుపుతున్నట్లు గుర్తు చేశారు.

**గత పదేళ్లుగా విద్యారంగం నిర్లక్ష్యం..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8 ఏళ్లుగా టీచర్ల నియామకం చేపట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గత పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదని తెలిపారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. గత పాలకులు కేజీ టూ పీజీ ఉచిత విద్య అమలు చేయలేదని విమర్శించారు. గత పదేళ్ల విద్యను వ్యాపారంగా మార్చి సొమ్ముచేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.

### యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామికి

# భారీ విరాళం

- స్వామి వారికి రూ.4 కోట్ల విలువైన ఇల్లు విరాళం
- మూడంతస్తుల ఇంటిని విరాళమిచ్చిన వ్యక్తి

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడానికి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. స్వామి వారికి భారీ ఎత్తున విరాళాలు కూడా సమర్పిస్తుంటారు. గతంలో కొందరు స్వామి వారికి భారీ మొత్తంలో బంగారం, నగదు సమర్పించిన సంఘటనలు చూశాం. తాజాగా ఓ భక్తుడు యాదాద్రి నర్సన్నకు రూ.4కోట్ల విలువైన ఆస్తిని విరాళంగా అందించి తన భక్తిని చాటుకున్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి ఒకరు యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలాయానికి రూ.4 కోట్ల విలువైన ఇంటిని విరాళంగా అందించారు. దేవస్థానం అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. ముత్తినేని వెంకటేశ్వర్లు అనే విశ్రాంత ఉద్యోగి.. హైదరాబాద్‌లో ఉన్న తన మూడంతస్తుల ఇంటిని యాదాద్రి ఆలయానికి దానం చేశారు. వెంకటేశ్వర్లు ఇల్లు.. తిలక్‌నగర్‌లో ఉంది. 152 గజాల ఇంటిని నర్సన్న పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారు. గురువారం ఆలయ ఈవో వెంకట్రావు సమక్షంలో.. చిక్కడపల్లిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించారు.అనంతరం ఇంటి పత్రాల్ని ఆలయ ఈవో వెంకట్రావుకు అందించారు. ఈ సందర్భంగా ఈవో.. దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానించి.. ఆయనకి స్వామి వారి ప్రసాదం అందించారు. దాతను దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ,

### భారీ ఎన్ కౌంటర్..

## మావోయిస్టులకు ఎదురుదెబ్బ..




2

**ఛత్తీస్‌గఢ్: -నవభూమి ప్రతినిది**

నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. కాగా, ఈ ఘటన ఇవాళ (శుక్రవారం) ఉదయం దంతెవాడ-బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది.

## చైనాతో సరిహద్దు సమస్యే అతిపెద్ద సవాలు.. సీడీఎస్ వెల్లడి



2

### ఆ జిల్లాలో డబుల్ లైన్

# నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

### ఆరు రైల్వే స్టేషన్లకు కష్టాలు తప్పినట్లే



2

**హైదరాబాద్-నవభూమి:**

రైల్వే శాఖ తీసుకున్న ఒక్క నిర్ణయంతో రాష్ట్రంలోని ఆరు రైల్వే స్టేషన్లకు ఉన్న సింగిల్ లైన్ కష్టాలు తొలగిపోనున్నాయి. ఇంతకు ఆ నిర్ణయం ఏంటి అంటే... భద్రాచలం రోడ్డు, డోర్నకల్ మధ్య డబుల్ లైన్ నిర్మాణానికి కేంద్రం తాజాగా ఆమోదం తెలిపింది. ఇందుకు కావాల్సిన భూమిని సేకరించేందుకు గాను తాజాగా గెజిట్ విడుదల చేసింది. ఈక్రమంలో ఆరు గ్రామాల పరిధిలో 32 ఎకరాలకు పైగా భూమిని సేకరించనున్నారు. ఈ రైల్వే లైన్ విస్తరణ కోసం కేంద్రం ప్రభుత్వం 770 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయనుంది. ఆ వివరాలు..భూసేకరణ నిర్ణయంతో.. భద్రాచలం రోడ్డు-డోర్నకల్ మార్గాల మధ్య డబుల్ లైన్ నిర్మాణానికి అడుగులు ముందుకు పడినట్లు అయ్యింది. ఇందుకు గాను క్రితం సంవత్సరం అనగా 2023-2024 వార్షిక బడ్జెట్ రూ.100 కోట్ల నిధులు కేటాయించింది. ఈ డబ్లింగ్ ప్రక్రియ పూర్తయితే.. ఈ మార్గంలోని ఆరు రైల్వేస్టేషన్లకు సంబంధించి 54.53 కిలోమీట్ల పరిధిలో సింగిల్ లైన్ కష్టాలు తప్పనున్నాయి. ఇందుకోసం ఖమ్మం, సింగరేణి మండలంలోని 6 గ్రామాల పరిధిలో 355 మంది రైతుల వద్ద నుంచి 32.03 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ ప్రక్రియ పూర్తయితే త్వరలోనే ఈ పనులు పట్టాలెక్కుతాయి.భద్రాచలం, డోర్నకల్ మధ్య డబుల్ లైన్ నిర్మాణం కార్యరూపం దాల్చితే ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలు మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఈ మార్గంలో 3 ఎక్స్‌ప్రెస్‌లు, సుమారు 14 గూడ్స్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. అయితే ప్రయాణికులతో పాటు సరుకు రవాణాకు

### "ఈజ్ ఆఫ్ జస్టిస్"తోనే

# సత్వర న్యాయం

- వివాదాల పరిష్కారానికి మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రాధాన్యం
- శ్రీకృష్ణుడే ఉదాహరణతో మధ్యవర్తిత్వం చరిత్రను గుర్తుచేసిన సీఎం
- విశాఖలో అంతర్జాతీయ మీడియేషన్ కాన్ఫరెన్స్‌కి సీఎం హాజరు
- ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులపై చంద్రబాబు వ్యాఖ్యలు
- కంపెనీల రాకతో వివాద పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థల అవసరం
- "ఏడీఆర్ ఎకో సిస్టం" ఏర్పాటు చేయనున్న ఏపీ ప్రభుత్వం
- వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్‌తో సాంకేతిక న్యాయ వ్యవస్థ

2




**అమరావతి-నవభూమి ప్రతినిధి**

ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం అందుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ఇవాళ వ్యాఖ్యానించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుందన్నారు. భారత్ కు మధ్యవర్తిత్వం ద్వారా న్యాయం కొత్త కాదని, తరాలుగా మనకు అందుబాటులో ఉందని సీఎం తెలిపారు. పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్ధవంతమైన మీడియేటర్ గా వ్యవహరించారని గుర్తుచేశారు. గతంలో మన పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్ధంగా మీడియేషన్ ప్రక్రియను నిర్వహించేవారన్నారు. విశాఖపట్నంలో జ్యుడీషియల్, మధ్యవర్తిత్వ రంగాలపై చారిత్రాత్మక కాన్ఫరెన్స్ నిర్వహించటం సంతోషదాయకమని తెలిపారు. ఏడాదిగా ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని, ప్రతిష్టాత్మక సంస్థలు తమ కార్యకలాపాలు ఏర్పాటు చేస్తున్నాయని చంద్రబాబు తెలిపారు. కంపెనీలు, వ్యవస్థలు వస్తున్న నేపథ్యంలో వివాదాల పరిష్కారానికి మీడియేషన్ లాంటి ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థలు అందుబాటులోకి రావాలన్నారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సిస్టం రావాలన్నారు. సులభంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని కూడా అందిపుచ్చుకోవాలన్నారు. విశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. పెరిగిపోతున్న వివాదాలు, కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయటంతో పాటు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కు కొత్త వ్యవస్థలు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికీ చాలా మంది పౌరులు

### మహానగరంలో

# హై అలర్ట్

- మహానగరాన్ని ఉలిక్కిపడేలా ఫోన్ కాల్
- 34 కార్లలో మానవ బాంబుల బెదిరింపు
- కోటి మందిని చంపుతామని లష్కర్ హెచ్చరిక
- రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లో గట్టి నిఘా



**ముంబై-నవభూమిబ్యూరో**

ముంబై మహానగరం మరోసారి ఉలిక్కిపడింది. ఇటీవల ట్రాఫిక్ పోలీస్ హెల్ప్ లైన్‌కు వచ్చిన ఒక సంచలనాత్మక ఫోన్ కాల్ మహానగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. కాల్ చేసిన వ్యక్తి మొత్తం 34 కార్లలో 400 కిలోల ఆర్డీఎక్స్‌తో నిండిన 34 'మానవ బాంబులు' ఉన్నాయని, అవి నగరాన్ని పూర్తిగా నాశనం చేసేలా భారీ పేలుళ్లకు సిద్ధంగా ఉన్నాయని బెదిరించాడు. ఈ సమాచారంతో ముంబై పోలీసులు వెంటనే అప్రమత్తమై ముంబైలో హై-అలర్ట్ ప్రకటించారు. లష్కర్-ఎ-జిహాది పేరుతో బెదిరింపులు ఈ బెదిరింపు కాల్ "లష్కర్-ఎ-జిహాది" అనే సంస్థ నుంచి వచ్చిందని పోలీసులు గుర్తించారు. ఈ బెదిరింపులు ముఖ్యంగా అనంత్

### రేవంత్ రెడ్డి సర్కార్‌పై

# విరుచుకుపడ్డ హరీశ్ రావు

- మేడిగడ్డ 3 పిల్లర్లకే కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోందని హరీశ్ విమర్శ
- ఏడాదిన్నరగా ప్రభుత్వం ఏం చేస్తోందని నిలదీత
- హైదరాబాద్‌లో రియల్‌ఎస్టేట్ కుప్పకూలిందని ఆరోపణ



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై లండన్ వేదికగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ బ్యారేజీలోని కేవలం మూడు పిల్లర్లు కుంగిపోతే, దానిని పట్టుకుని రేవంత్ రెడ్డి సర్కార్ అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈరోజు లండన్‌లో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ప్రజలకు చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ఏడాదిన్నర కాలంగా ప్రభుత్వం ఏం చేస్తోంది? అని ఆయన సూటిగా ప్రశ్నించారు.వానా కాలంలో విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుందని, ఆ సమయంలో 'బాహుబలి' మోటార్లతో సులభంగా నీటిని ఎత్తిపోసుకోవచ్చని హరీశ్ చెప్పారు. కాంగ్రెస్ పాలన కారణంగా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎన్నారైలు ముందుకు రావడం లేదని అన్నారు.

### 18 నుంచి

# ఏపీ అసెంబ్లీ

### గవర్నర్ గెజిట్ నోటిఫికేషన్

2



**అమరావతి-నవభూమి ప్రతినిది**

ఈ నెల 18వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగబోతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాలు18వ తేదీ ఉదయం 9 గంటలకు, కౌన్సిల్ సమావేశాలు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. మొదటి రోజు సమావేశం అనంతరం రెండు సభల బిఎసి సమావేశాలు జరుగుతాయి. ఆ రోజు సమావేశాల ఏజెండా, ఎన్ని రోజులు సభలు జరగాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు.ఈ సారి కూడా అసెంబ్లీ సమావేశాలకు హజరు కాబోమని ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ చెప్పారు. అయితే, వరుసగా 60 అసెంబ్లీ పని దినాలు హజరుకానిపక్షంలో అనర్హత వేటు పడుతుందని ఇప్పటికే డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు వైసీపీ నేతల్ని హెచ్చరించారు.ఇలా ఉండగా, తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు

### ప్రధాని మోడీతో

# లోకేష్ భేటీ

### రాజకీయ చర్చ సహా అజెండాలో ఇవే..!

2



**అమరావతి-నవభూమి ప్రతినిది**

ఏపీ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ముందుగానే ప్రధాని అపాయింట్ మెంట్ తీసుకున్న లోకేష్ ఇవాళ ఉదయం ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా ప్రధానితో పలు కీలక అంశాలపై లోకేష్ చర్చించినట్లు తెలుస్తోంది. అభివృద్ధి అంశాలతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై వీరిద్దరూ చర్చించుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ ఉదయం ఒంటరిగానే వెళ్లి ప్రధాని మోడీతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి కేంద్ర సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో మంత్రి లోకేష్ చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే యోగాంధ్రపై రూపొందించిన పుస్తకాన్ని ప్రధానికి మంత్రి లోకేష్

నవభూమి
www.navabhoomidaily.com
www.epaper.navabhoomi.in



## నవ వార్త




### కుటుంబానికి వ్యతిరేకంగా వ్యక్తితో పెళ్లి.. సోదరిని కాల్చి చంపిన దివ్యాంగుడు



**లక్నో:-నవభూమి:** ఒక మహిళ తన కుటుంబానికి వ్యతిరేకంగా ఒక వ్యక్తిని పెళ్లి చేసుకున్నది. పుట్టింట్లోనే ఉంటూ ఐఏఎస్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్నది. అయితే దివ్యాంగుడైన సోదరుడు తల్లితో కలిసి కుట్రపన్నాడు. గన్‌తో కాల్చి సోదరిని హత్య చేశాడు. ఆత్మహత్య చేసుకున్నట్లు నమ్మించేందుకు వారు ప్రయత్నించారు. అయితే పరువు హత్యగా పోలీసులు నిర్ధారించారు. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 24 ఏళ్ల మాన్వీ మిశ్రా ఈ ఏడాది జనవరిలో తన కుటుంబానికి వ్యతిరేకంగా ప్రేమ వివాహం చేసుకున్నది. బరేలీకి చెందిన ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్ అభినవ్ కటియార్‌ను ఆర్య సమాజ్ సంస్థ ద్వారా పెళ్లాడింది. అలాగే కోర్టు రిజిస్ట్రేషన్ ద్వారా కూడా వీరు పెళ్లి చేసుకున్నారు.%కాగా, ఐఏఎస్‌కు ప్రిపేర్ అవుతున్న మాన్వీ, అలియాపూర్ గ్రామంలోని తల్లి ఇంట్లో ఉంటున్నది. ఆగస్ట్ 31న ఇంట్లో అనుమానాస్పదంగా ఆమె మరణించింది. మాన్వీ గన్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె తల్లి, దివ్యాంగుడైన సోదరుడు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు ఆ ఇంటికి చేరుకున్నారు.మరోవైపు మాన్వీ మృతదేహాన్ని ఫోరెన్సిక్ సిబ్బంది పరిశీలించారు. ఆమె కుడి చేతిలో పిస్టల్ ఉండగా, తల ఎడమ వైపు నుంచి బుల్లెట్ దూసుకెళ్లినట్లు గుర్తించారు. దీంతో ఆమెను హత్య చేసినట్లు పోలీసులు అనుమానించారు. దివ్యాంగుడైన సోదరుడు అశుతోష్ మిశ్రాను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాడు.సోదరిని నాటు తుపాకీతో కాల్చి చంపినట్లు సోదరుడు ఒప్పుకున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. తల్లితో కలిసి మాన్వీ హత్యకు కుట్ర పన్నినట్లు చెప్పాడని, దీంతో ఆమెను కూడా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. పరువు హత్యపై కేసు

## 6న అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు.. అసలేం జరిగిందంటే..



**హైదరాబాద్-నవభూమి:**గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో పాల్గొనేందుకు గాను కేంద్ర హోం మంత్రి అమిత్ షా సెప్టెంబర్ 6, శనివారం నాడు హైదరాబాద్ రాబోతున్నారని ప్రకటన వెలువడిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఆయన పర్యటన రద్దు అయ్యింది. చివరి నిమిషయంలో అమిత్ షా హైదరాబాద్ టూర్ క్యాన్సిల్ అయ్యింది. మరి ఇంత సడెన్‌గా అమిత్ షా పర్యటన రద్దు కావడానికి కారణం ఏంటంటే.. ఉపరాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో ఎంపీలతో భేటీ కావాల్సి ఉంది. అందుకే అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దయ్యింది.అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అమిత్ షా.. 2025, సెప్టెంబర్ 6న హైదరాబాద్ గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో పాల్గొనాల్సి ఉంది. గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఆయన ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు అంగీకరించారు. ఇక అమిత్ షా హైదరాబాద్‌కు వస్తోన్న నేపథ్యంలో.. నగరంలో పోలీసులు పెద్ద ఎత్తున భద్రత ఏర్పాటు చేయగా.. బీజేపీ శ్రేణులు కూడా భారీ ఎత్తున ఏర్పాట్లు చేశాయి. కానీ ఆఖరి నిమిషయంలో ఆయన పర్యటన రద్దు అయ్యింది.అయితే అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దుకు ప్రధాన కారణం త్వరలోనే నిర్వహించబోయే ఉపరాష్ట్రపతి ఎన్నిక. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఇందుకు సన్నాహాలు, ఎంపీలతో ఢిల్లీలో భేటీ వంటి కారణాల వల్ల అమిత్ షా హైదరాబాద్ పర్యటనను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే త్వరలోనే ఆయన మరోసారి హైదరాబాద్ వస్తారని బీజేపీ శ్రేణులు చెబుతున్నాయి.ఇదిలా ఉంటే.. 9 రోజుల భక్తుల నుంచి భారీ ఎత్తున పూజలు అందుకున్న గణపయ్య శనివారం నాడు అనగా సెప్టెంబర్ 6న గంగమ్మ ఒడికి చేరనున్నారు. భాగ్యనగరంలో వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ వ్యాప్తంగా సుమారు 303 కిలోమీటర్ల మేర గణేష్ నిమజ్జన శోభాయాత్రలు కొనసాగనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా సిటిలో 13 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడమేకాక.. 30 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు అధికారులు చెప్పుకొచ్చారు.ఇక ఖైరతాబాద్ బడా గణపతిని తరలించేందుకు సర్వ సిద్ధం చేశారు. బడా గణపతిని గంగమ్మ ఒడికి చేర్చేందుకు గాను ఎస్టీసీ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన లో బెడ్ వాహనాన్ని వినియోగించనున్నారు. ఇది 100 టన్నుల బరువును తట్టుకోగలదు. ఇక ఖైరతాబాద్ గణపతి దాదాపు 60 టన్నుల బరువుంటాడు. ఇక ఈ వాహనానికి 26 టైర్లు ఉండి.. 75 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పుతో ఉంది. దీనికి సారథిగా ఎం.వెంకట్ రెడ్డి వ్యవహరించనున్నారు. ఆయనను గతంలో మూడు బడా గణపతిని తరలించిన అనుభవం ఉంది.

## ప్రధాని మోడీతో లోకేష్ భేటీ

**(1వపేజీ తరువాయి)**అందజేశారు. అలాగే విద్యారంగ వస్తువులపై జీఎస్టీ తగ్గించడంపై ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.మరోవైపు ఏపీలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధాని మోడీకి మంత్రి నారా లోకేష్ వివరించారు. అమరావతి విషయంలో సింగపూర్ వైఖరి ఎలా ఉంది, రాజధాని మినహా మిగిలిన ప్రాజెక్టుల్లో సహకారానికి సింగపూర్ ఇచ్చిన హామీ వంటి విషయాలు చర్చకు వచ్చాయి. కేంద్రం వైపు నుంచి కూడా రాష్ట్రానికి అవసరమైన సాయం అందించాలని లోకేష్ కోరారు. అలాగే ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటు నిర్ణయంపై ప్రధాని మోదీకి మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు రాజకీయ చర్చలో ఏపీ లిక్కర్ స్కాంపై చర్చించి ఉండొచ్చని తెలుస్తోంది. లిక్కర్ స్కాంపై త్వరలో సిట్ మరో ఛార్జిషీట్ దాఖలు చేయబోతోంది. ఇందులో వైఎస్ జగన్ పేరు కూడా నిందితుడిగా చేర్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీనిపై ప్రధానికి లోకేష్ సమాచారం ఇచ్చి ఉండొచ్చన్న చర్చ జరుగుతోంది. రేపు జగన్ ను అరెస్టు చేయాల్సి వచ్చినప్పుడు దీనిపై కేంద్రానికి సమాచారం ఇచ్చినట్లు చెప్పుకునేందుకే ఈ వ్యవహారంపై ప్రధానికి వివరించినట్లు తెలుస్తోంది. దాదాపు గంటసేపు జరిగిన భేటీ తర్వాత లోకేష్ తిరిగి వెళ్లిపోయారు.

## ఆ జిల్లాలో డబుల్ లైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**(1వపేజీ తరువాయి)**ఇవి సరిపోవడం లేదు. ఈక్రమంలో ఈ మార్గంలో డబుల్ లైన్ నిర్మాణం జరిగితే.. సికింద్రాబాద్, విజయవాడ, బలార్ష ప్రాంతాలకు మరిన్ని గూడ్స్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడిపేందుకు అవకాశం లభిస్తుంది.ఈడబ్లింగ్‌కు అనుమతి రావడానికి ముఖ్య కారణం నల్గొండ జిల్లా దామరచర్లలోని సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్. దీనికి కావాల్సిన బొగ్గును మణుగూరు, కొత్తగూడెం వంటి ప్రాంతాల్లోని గనుల నుంచి డోర్నకల్ జంక్షన్ మీదుగా రవాణా చేస్తారు. ఇందుకు డబ్లింగ్ లైన్ తప్పనిసరి అని రైల్వే శాఖ గుర్తించడంతో.. దీని నిర్మాణానికి ఆమోదం లభించింది.ఈ డబుల్ లైన్ నిర్మాణం జరిగితే.. పలు ప్రాంతాల నుంచి ఖమ్మం భద్రాచలం రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు తిప్పలు తప్పుతాయి. ఈ లైన్ అందుబాటులోకి వస్తే.. సికింద్రాబాద్, విజయవాడ, బెళగావి వైపు నుంచి రాముల వారి దర్శనానికి రైలు ప్రయాణం అందుబాటులోకి రావడంతో.. భక్తుల సంఖ్య పెరుగుతుంది. అలానే భద్రాచలం కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుంది. డబుల్ లైన్ వల్ల రైళ్ల ఆలస్యం తగ్గి.. ప్రయాణ సమయం కలిసి రావడంతోపాటుగా రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయి. రైళ్ల రాకపోకలు పెరిగితే స్థానికంగా వ్యాపారాలు, వసతులు, ఇతర సర్వీసులు పెరిగి.. ఆర్థికంగా కూడా అభివృద్ధి సాధిస్తుంది.

## భారీ ఎన్ కౌంటర్.. మావోయిస్టులకు ఎదురుదెబ్బ..

**(1వపేజీ తరువాయి)**మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అంద డంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుప డ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేప థ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయి స్టులు మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు, పేలుడు పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్ తో ఆ ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కాగా, మృతి చెందిన మావోయిస్టులను గుర్తించే పనిలో భద్రత దళాలు ఉన్నాయి.

## అక్కడ రాత్రికి రాత్రే సమాధులు మాయమయ్యాయి



**హైదరాబాద్-నవభూమి:**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లాభాల కోసం కొంతమంది ఎంతటి దారుణ చర్యలకు వెళ్తారో ఈ సంఘటన మరోసారి నిరూపించింది. స్థానికంగా ఒక కుటుంబానికి చెందిన ఆరు సమాధులను రాత్రికి రాత్రే మాయం చేసిన ఘటన వెలుగులోకి రావడంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మొదట ఆ భూమి యజమానులు తమ పొలంలోని ఒక భాగాన్ని శంకరయ్య అనే రియల్ ఎస్టేట్ వ్యాపారికి విక్రయించారు. అయితే ఆ స్థలంలో పెద్దల సమాధులు ఉండటంతో ఆ చిన్నభాగాన్ని అమ్మకుండా మినహాయించారు. తరువాత శంకరయ్య ఆ భూమిని రవి అనే మరో వ్యాపారికి అమ్మేశాడు. కానీ సమాధులు తాను కొన్న స్థలంలో అడ్డుగా ఉన్నాయన్న కారణంతో.. రాత్రివేళల్లో ఆ సమాధులను తవ్వించి నిర్మాణాల ఆనవాళ్లను తొలగించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, సమాధులలోని హస్తికలను సైతం ఎత్తుకుపోయారని బాధితులు చెబుతున్నారు.దాదాపు 24 ఏళ్లుగా తమ కుటుంబానికి చెందిన పూర్వీకుల సమాధులు ఇక్కడే ఉన్నాయని బాధితులు తెలిపారు. అలాంటి పవిత్ర స్థలాన్ని ధ్వంసం చేయడం మానవీయ విలువలకు విరుద్ధమని.. ఆ చర్యతో తాము తీవ్ర మనోవేదనకు గురయ్యామని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమ భూమిని తిరిగి అప్పగించాల్సిందిగా.. అలాగే ఈ దారుణానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై గ్రామ ప్రజలు కూడా స్పందించారు. సమాధులు కేవలం మట్టి గుట్టలు కాదు, అవి మన పూర్వీకుల జ్ఞాపకాలు.. మన చరిత్రలో భాగం" అని స్థానికులు పేర్కొన్నారు. లాభాల కోసం పితృదేవతల సమాధులను ధ్వంసం చేయడం నేరమే కాకుండా సమాజాన్ని కలవరపరిచే చర్య అని వారు అభిప్రాయపడ్డారు.రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రస్తుతం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ.. ఆ రంగంలో నియంత్రణ లేకపోతే ఇలాంటి అనైతిక ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలు భూముల పర్యవేక్షణను కఠినతరం చేసి.. పూర్వీకుల సమాధులను పరిరక్షించే చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. భవిష్యత్తులో ప్రతి గ్రామంలో ఇలాంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అందుకే అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నైతిక విలువలు పక్కనబెడితే, సమాజం మొత్తానికి ఇది ముప్పుగా మారే అవకాశం ఉంది. మహేశ్వరం ఘటన అందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది.

## ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం.. ఈ ప్రత్యేకతలు తెలుసా..

**హైదరాబాద్-నవభూమి:**ఖైరతాబాద్ గణేషుడు అంటే 2 తెలుగు రాష్ట్రాల్లోనే కాక.. దేశవ్యాప్తంగా కూడా ఎంతో ఫేమస్. 71 ఏళ్ల చరిత్ర కలిగిన ఖైరతాబాద్ వినాయకుడు ఈ ఏడాది శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చి.. నవరాత్రులు పూజలు అందుకున్నారు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో భక్తులను ఆకర్షించారు. వినాయక చవితి ప్రారంభం నుంచి గురువారం అర్ధరాత్రి వరకు ఖైరతాబాద్ గణేషుడి దర్శనానికి అనుమతించారు. లక్షల మంది భక్తులు బడా గణపతిని దర్శించుకున్నారు. నేడు అనగా శుక్రవారం నుంచి ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి ఎవరికి అనుమతి లేదు. కారణం నిమజ్జనం ఏర్పాట్లు మొదలు కావడమే.బడా గణేశుడిని నిమజ్జనం కోసం విజయవాడ నుండి భారీ టస్కర్ వచ్చింది. శనివారం ఉదయం విగ్రహాన్ని పోలీసులకు అప్పగిస్తారు. నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా ఖైరతాబాద్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు శోభాయాత్ర నిర్వహిసారు. బడా గణేషుడి నిమజ్జన శోభాయాత్ర కోసం నగరవాసులతో పాటుగా.. రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక బడా గణేషుడి నిమిజ్జన కార్యక్రమంలో భాగంగా ఆయనని ప్రతిష్టించిన చోటు నుంచి హుస్సేన్ సాగర్ తీరంలోని ఆరో నంబర్ క్రేన్ వద్దకు తరలిస్తారు. ఇందుకోసం విజయవాడ నుంచి భారీ టస్కర్‌ని తీసుకువచ్చారు. దీన్ని బడా వినాయకుడి ఎదుట నిలిపి వెల్డింగ్ పనులు మొదలుపెట్టారు. ఈ టస్కర్ రెండు రోజుల క్రితమే విజయవాడ నుంచి హైదరాబాద్ బయలుదేరి... బుధవారం తెల్లవారుజామున ఖైరతాబాద్ చేరుకుంది. నగరవాసులు దీని గురించి తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ టస్కర్ ప్రత్యేకత ఏమిటంటే ఇది 100 టన్నుల బరువును కూడా సులువుగా మోయగలదు. ఖైరతాబాద్ గణేశుడు 40 నుంచి 50 టన్నుల బరువు ఉంటాడు. ఇంత భారీ విగ్రహాన్ని సాధారణ ట్రక్కులపై తరలించడం అసాధ్యం. అందుకే బడా గణపతి నిమజ్జనం కోసం 100 టన్నుల బరువును మోయగల టస్కర్‌ను రప్పించారు. దీని పొడవు 75 అడుగులు, వెడల్పు 11 అడుగులు. దీనికి 26 చక్రాలు ఉన్నాయి.

బడా వినాయకుడి నిమజ్జనం కోసం వినియోగించే క్రేన్ కూడా చాలా ప్రత్యేకమైనది. 50 టన్నుల బరువున్న ఖైరతాబాద్ గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేసే క్రేన్ 100 టన్నుల సామర్థ్యం కలిగి ఉంటుంది. అంటే, ఇది బడా గణేష్ విగ్రహాన్ని అవలీలగా ఎత్తి నీటిలో నిమజ్జనం చేయగలదన్నమాట. దీని ఎత్తు 60-70 అడుగుల పైగా ఉంటుంది. కాబట్టి విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌లో సురక్షితంగా నిమజ్జనం చేయవచ్చు. ఈ క్రేన్‌లు సాధారణంగా హైడ్రాలిక్ టెలిస్కోపిక్ బూమ్ క్రేన్‌లు. వీటిని భారీ బరువులను ఎత్తడానికి ఉపయోగిస్తారు.టస్కర్‌పై వెల్డింగ్ పనులు చేయడానికి 20 మంది పనిచేస్తున్నారు. ఒకవైపు దర్శనం జరుగుతుండగానే మరోవైపు టస్కర్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు వెల్డింగ్ పనులు చేస్తున్నారు. విగ్రహాన్ని సురక్షితంగా అమర్చేందు కు ఐరన్ స్తంభాలతో బేస్ ఏర్పాటు చేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి గణపతి మండపం చుట్టూ ఉన్న షెడ్ తొలగిస్తారు. రాత్రి 12 గంటలకు కలశ పూజ చేస్తారు. ఆ తర్వాత విగ్రహాన్ని శోభాయాత్రకు సిద్ధం చేస్తారు.

రాత్రి ఒంటి గంట ప్రాంతంలో బడా గణపతిని టస్కర్ మీదకు ఎక్కిస్తారు. మూడు గంటల పాటు సపోర్టింగ్ వెల్డింగ్ పనులు చేస్తారు. అనంతరం శనివారం ఉదయం ఖైరతాబాద్ వినాయకుడిని పోలీసులకు అప్పగిస్తారు. ఖైరతాబాద్ నుంచి నిమజ్జన పాయింట్ వరకు అంటే.. టెలిఫోన్ భవన్, సెక్రటేరియేట్, ఎన్‌టీఆర్ మార్గ్ మీదుగా 2.5 కిలోమీటర్ల మేర శోభాయాత్ర నిర్వహిస్తారు. బడా గణేశుడి చుట్టూ ఉన్నఇతద దేవి విగ్రహాలను తరలించడానికి హైదరాబాద్‌కు చెందిన మరో ట్రక్‌ను ఉపయోగిస్తారు.

### యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామికి

**(1వపేజీ తరువాయి)**ముఖ్యకార్యదర్శి కూడా అభినందించారు. రెండేళ్ల క్రితం ఓ భక్తుడు నర్సన్నకు భారీ మొత్తంలో బంగారం విరాళంగా అందించిన సంగతి తెలిసిందే. ఆయనే మై హోం గ్రూప్స్ సంస్థల అధినేత జూపల్లి రామేశ్వ రావు. యాదాద్రి స్వామివారి ప్రధానాలయ గర్భగుడిపై ఏర్పాటు చేసిన విమాన గోపురానికి స్వర్ణ తాపడం జూపల్లి రామేశ్వరావు 5 కేజీల బంగారాన్ని విరాళంగా ఇచ్చాడు. చినజీయర్ చేతుల మీదుగా బంగారాన్ని ఆలయ ఈవోకు అందజేశారు.

## చైనాతో సరిహద్దు సమస్యే అతిపెద్ద సవాలు.. సీడీఎస్ వెల్లడి



న్యూఢిల్లీ: చైనాతో సరిహద్దు వివాదమే భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ అని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ అన్నారు. పాకిస్థాన్ సాగిస్తున్న పరోక్ష యుద్ధం రెండవ ప్రధాన సవాలుగా అభివర్ణించారు. ఒక దేశం ముందుండే సవాళ్లు క్షణికమైనవి కావని, వివిధ రూపాల్లో ఉంటాయని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సీడీఎస్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'చైనాతో సరిహద్దు వివాదం భారతదేశానికి అతిపెద్ద సవాలని నేను భావిస్తున్నాను. అది అలాగే కొనసాగుతుంది. భారత్‌పై పాక్ సాగిస్తున్న పరోక్ష యుద్ధం రెండో ప్రధాన సవాలు' అని సీడీఎస్ అన్నారు. ప్రాంతీయ అస్థిరత కూడా ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. భారత్‌కు పొరుగున ఉన్న దేశాలు సామాజిక, రాజకీయ లేదా ఆర్థిక అంశాంతిని ఎదుర్కొంటున్నాయని అన్నారు. వార్ డొమైన్స్‌లో మార్పులు చోటుచేసుకోవడం మరో ఆందోళన కలిగించే అంశమని, అందులో ఇప్పుడు సైబర్, అంతరిక్షం కూడా ఉన్నాయని చెప్పారు.

**అణ్వాయుధ శక్తులు**

'మన ప్రత్యర్థులు ఇద్దరూ అణుశక్తి దేశాలు. వారిపై మనం ఏ తరహా ఆపరేషన్లు జరపాలో నిర్ణయించుకోవడం ఎల్లప్పుడూ ఒక సవాలుగానే ఉంటుంది' అని సీడీఎస్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రణాళికలు వేయడం, లక్ష్యాలను ఎంచుకునే విషయంలో సాయుధ బలగాలకు సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చారని చెప్పారు. ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవడం ఆపరేషన్ సిందూర్ ఉద్దేశం కాదని, దేశ సహనానికి ఎరుపుగీత గీయడమని అన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది సైబర్ వార్‌ఫేర్‌తో సహా మల్టీ డొమైన్ ఆపరేషన్ అని, మిలటరీ విభాగాల మధ్య సమన్వయం చేసుకోవడం, జాయింట్ మొబిలైజేషన్ దీనిలో కీలకమైన అంశమని వివరించారు.

## బెంజ్ కారుపై

**(1వపేజీ తరువాయి**ట్యాక్స్' అని విమర్శించడంపై నిర్మలా సీతారామన్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. ఒకప్పుడు 91 శాతం పన్నులు విధించినవారు ఇప్పుడు జీఎస్టీ గురించి మాట్లాడుతున్నారని అన్నారు. "ఇందిరా గాంధీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదాయపు పన్నుపై 91 శాతం పన్ను విధించింది. అలాంటి వాళ్లు ఇప్పుడు జీఎస్టీని విమర్శించడం విడ్డూరం. విపక్షాల నుంచి జీఎస్టీకి మద్దతు లభిస్తే అదే చాలు" అని నిర్మలా సీతారామన్ అన్నారు. ఇది ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన సంస్కరణ అని, రాజకీయాలు చేయడం సరికాదని ఆమె స్పష్టం చేశారు.

### వినాయక నిమజ్జనంలో అపశ్రుతి.. నీటిలో మునిగి యువకుడు మృతి

**మెదక్-నవభూమి:** హవేలీ ఘనపూర్ మండలం తోగిటలో వినాయక నిమజ్జనంలో అపశ్రుతి చోటు చేసుకుంది. సుధాకర్ (17) అనే యువకుడు రామస్వామి కుంట లో మునిగి మృతి చెందాడు. గ్రామంలోని రామస్వామి కుంటలో గణపతి నిమజ్జనం చేయడానికి వెళ్లిన యువకుడు కనిపించకపోవడంతో గణపతి మండల నిర్వాహకులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు .

## రెండోసారి, మూడోసారి సీఎం అవుతా

**(1వపేజీ తరువాయి)**గతంలో గురుపూజోత్సవానికి సీఎం వచ్చారా..? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం గురుపూజోత్సవాన్ని ఎందుకు నిర్వహించలేదని నిలదీశారు.

**పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే..**

ప్రభుత్వ పాఠశాలల్లో 27 లక్షల మంది చదువుతున్నట్లు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 37 లక్షల మంది చదువుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 3 లక్షల మంది విద్యార్థులు.. ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ బడుల్లోకి చేరారని హర్షం వ్యక్తం చేశారు. టీచర్లకు జీతాలు ఇవ్వడమే కాదు.. సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. %జూ=% ఫండ్స్ నుంచి స్కూల్స్‌కు అదనంగా రూ.130 కోట్లు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే నొక్కిచెప్పారు. స్కూళ్లలో పిల్లలతో కలిసి టీచర్లు కూడా మధ్యాహ్న భోజనం చేయాలని ఆయన సూచించారు.

**రెండోసారి, మూడోసారి సీఎం అవుతా..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓయూకు వీసీని కూడా నియమించలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక సోషల్ జస్టిస్ విత్ మెరిట్‌తో వీసీని నియమించామని వివరించారు. విద్య, పేద పిల్లల పట్ల టీచర్లు బాధ్యతగా ఉండాలని సూచించారు. విద్యలో ప్రపంచ దేశాలతో మనం పోటీ పడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ కోసం కమిటీ వేసినట్లు చెప్పారు. మీరు బాగా పనిచేస్తే రెండోసారి, మూడోసారి సీఎం అవుతా అని.. చెప్పుకొచ్చారు. ఫామ్‌హౌస్‌లో ఉండను.. కష్టపడతా, మీరు కష్టపడి పనిచేయాలని ఉద్ఘాటించారు.

**ఒక్క గంజాయి మొక్క కూడా మొలవనివ్వను..**

పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని టీచర్లు గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలిసోతెలీకో కొంతమంది పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చిన్నచిన్న పట్టణాలకు డ్రగ్స్ చేరుకుంటున్నాయని పేర్కొన్నారు. తప్పుదోవ పడుతున్న పిల్లలను దారిమళ్లించాలని టీచర్లకు సూచించారు. గంజాయి, డ్రగ్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ గడ్డపై ఒక్క గంజాయి మొక్క కూడా మొలవనివ్వను అని నొక్కిటచెప్పారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. తెలంగాణలో ఎక్కడ గంజాయి మొక్క మొలిచినా.. వాళ్ల సంగతి తేల్చేందుకే ఈగల్ ఫోర్స్ పనిచేస్తోందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## మహానగరంలో హైఅలర్ట్

**(1వపేజీ తరువాయి)**చతుర్దశి నాడు రావడం ఆందోళన కలిగించింది. 34 కార్లలో మానవ బాంబులు పేలితే కోటి మందికి పైగా చనిపోతారని బెదిరింపు సందేశంలో ఉంది. ఈ బెదిరింపు కాల్ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా భద్రతను పెంచారు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, ప్రధాన పర్యాటక ప్రదేశాలు, జనాలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్ల గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. ఇలాంటి ఘటనలు కొత్తేమీ కాదు.. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగాయి. ఇలాంటి తప్పుడు బెదిరింపులు ముంబైకి కొత్తేమీ కాదు. గత కొద్ది నెలలుగా ఇలాంటి ఘటనలు చాలానే నమోదయ్యాయి. ఈ నివేదికలు నగర భద్రతకు ఒక సవాలుగా మారాయి. గత సోమవారం మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఒక రైల్వే స్టేషన్ ను పేల్చివేస్తానని బెదిరించినందుకు రూపేష్ మధుకర్ రాంపిసే అనే 43 ఏళ్ల వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసారు. అతను పోలీసుల హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి, కల్వా రైల్వే స్టేషన్‌లో బాంబు పెట్టానని చెప్పాడు. కానీ తనిఖీల తర్వాత అది ఒక తప్పుడు సమాచారమని తేలింది. ఇస్కాన్ ఆలయానికి బెదిరింపు: ఆగస్టులో ముంబైలోని గిర్గావ్ ప్రాంతంలో ఉన్న ఇస్కాన్ ఆలయానికి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. ఆలయ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించగా.. బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ ఆలయాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసింది. అయితే, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. ఇది ఒక ఫేక్ ఈమెయిల్ అని తర్వాత నిర్ధారించారు. విమానాశ్రయానికి బెదిరింపు: జులై 25న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులోని టెర్మినల్-2లో బాంబు పేలుడు జరుగుతుందని ముంబై పోలీసులకు ఒక బెదిరింపు కాల్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఎయిర్‌పోర్టు మొత్తాన్ని తనిఖీ చేశారు. కానీ ఎటువంటి అనుమానాస్పద వస్తువులు దొరకలేదు. ఈ వరుస ఘటనల నేపథ్యంలో ముంబై పోలీసులు బెదిరింపు కాల్స్ చేసే వారిపై నిఘా పెంచారు. తప్పుడు సమాచారంతో ప్రజలను భయపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, కానీ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఏదైనా అనుమానాస్పద వస్తువు లేదా వ్యక్తి కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## "ఈజ్ ఆఫ్ జస్టిస్"తోనే సత్వర న్యాయ

**(1వపేజీ తరువాయి**కేసులు దాఖలు చేసి కోర్టులకు వెళ్లటం అవమానంగా భావిస్తారని దీన్ని మీడియేషన్ ప్రక్రియ చక్కని పరిష్కారమని అన్నారు.దేశం అమలు చేస్తున్న సంస్కరణలు, కొత్త వ్యవస్థలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వివాదాలు తగ్గించుకోవటమే ఆర్థిక వ్యవస్థకు కీలకం అని ముఖ్యమంత్రి తెలిపారు. దానికి అనుగుణంగా వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపొందించుకోవాల్సి ఉందన్నారు.

ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్, మొబైల్ అప్‌డేట్స్ లాంటి సాంకేతికతను అమలు చేయాల్సి ఉందన్నారు.

## గణపతి మహా నిమజ్జనానికి వేళాయే

**(1వపేజీ తరువాయి)**హిత నిమజ్జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంకులు, 8 ఎక్స్కవేషన్ పాండ్లు సిద్ధం చేశారు. ఏదైనా సహాయం లేదా సమాచారం కోసం ప్రజలు 040-27852482, 8712660600, 9010203626 నంబర్లను సంప్రదించవచ్చు. ఇప్పటికే నిమజ్జన కార్యక్రమాలు జరుగుతూ ఉండగా.. ఈ క్రమంలోనే హైదరాబాద్ మహానగరంలో పోలీసులు సెప్టెంబరు 6, 7 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీసులు వెల్లడించారు. నగరవాసులు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని కోరుతున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా నగరంలోని అన్ని ప్రాంతాల నుంచి గణేశ విగ్రహాలను హుస్సేన్ సాగర్ మరియు ఎన్టీఆర్ మార్గ్ వైపు తరలించనున్నారు. బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర బాలాపూర్ నుంచి ప్రారంభమై చాంద్రాయణగుట్ట, చార్మినార్, అబిడ్స్, లిబర్టీ మీదుగా ట్యాంక్‌బండ్ చేరుతుంది. సికింద్రాబాద్ ప్రాంతం నుంచి వచ్చే విగ్రహాలు పాట్నీ, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ మీదుగా ట్యాంక్‌బండ్ వైపు సాగుతాయి. టోలిచౌకీ, మెహిదీపట్నం, లక్డీకాపూల్ ప్రాంతాల విగ్రహాలు ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుతాయి. టప్పాచబుత్ర, ఆసిఫ్‌నగర్ నుంచి వచ్చే విగ్రహాలను ఎంజే మార్కెట్ వరకే అనుమతిస్తారు. ఈ ప్రధాన మార్గాల్లో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నారు. ట్రాఫిక్ మళ్లింపులు, నియంత్రణలు.. సౌత్ ఈస్ట్ జోన్: కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్‌గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను ఇతర మార్గాలకు పంపిస్తారు. సెంట్రల్ ప్రాంతాలు: అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, శివాజీ బ్రిడ్జ్, పుత్లిబౌలి, హిమాయత్‌నగర్, వైఎంసిఏ వద్ద కఠిన నియంత్రణలు అమల్లోకి వస్తాయి. ముఖ్య జంక్షన్లు: లిబర్టీ, అబిడ్స్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, బుద్ధభవన్ జంక్షన్లను పూర్తిగా మూసివేస్తారు. నార్త్ జోన్: పాట్నీ, పారడైజ్, రాణిగంజ్ చౌరస్తాలలో ట్రాఫిక్‌ను వేరే మార్గాలకు మళ్లిస్తారు. పార్కింగ్ సదుపాయాలు నిమజ్జనం వీక్షించేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ స్టేడియం కట్టమైసమ్మ దేవాలయం పబ్లిక్ గార్డెన్స్ బుద్ధభవన్ వెనుక ఆదర్శనగర్ బీఆర్‌కే భవన్ ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్ ఈ ప్రదేశాల్లో వాహనాలు పార్క్ చేసుకునే అవకాశం ఉంటుంది. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే లేదా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మాత్రమే ఉపయోగించాలని పోలీసులు సూచించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లాలనుకునేవారు బేగంపేట, పారడైజ్ మార్గాన్ని ఎంచుకోవడం మంచిదని సూచించారు. భారీ వాహనాలు కేవలం ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మాత్రమే ప్రయాణించాలన్నారు.

నవభూమి
www.navabhoomidaily.com
www.epaper.navabhoomi.in



# భార్యతో అక్రమ సంబంధం.. సోదరుడిని చంపి 10 అడుగుల గుంత తీసి పాతిపెట్టాడు



**జైపూర్-నవభూమి:** తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న అనుమానంతో సోదరుడిని చంపేశాడు. మృతదేహాన్ని ఓ క్వారీలో 10 అడుగుల గుంత తీసి పూడ్చిపెట్టాడు. గత నెల 27న రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాగౌర్‌లోని భవండాకు చెందిన సోహన్‌రామ్ (29) తన భార్యపై అనుమానం పెంచుకున్నాడు. తనకు సోదరుడు వసురసయ్యే ముకేశ్ గల్వా అనే వ్యక్తితో ఆమె వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నదని అనుమానిస్తున్నాడు. ఈ క్రమంలో ఆగస్టు 27న ముకేశ్‌ను సమీపంలోని భట్‌నోక్హా గ్రామంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలు చూసొద్దామని తీసుకెళ్లాడు. రాత్రి పొద్దుపోయే వరకు ఇద్దరు



అక్కడే ఉన్నారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత అక్కడి నుంచి బయల్దేరారు. నిర్మానుశ్య ప్రదేశానికి అతడిని తీసుకెళ్లి.. ఇనుప రాడ్డుతో చచ్చేవరకు కొట్టాడు. అనంతరం తన క్వారీలో బుల్డోజర్‌తో 10 అడుగుల లోతు గుంత తీసి ముకేశ్‌ను పాతిపెట్టాడు. ఎవరూ గుర్తించకుండా బొందపై పెద్దపెద్ద బండరాళ్లు పెట్టేశాడు. అనంతరం ఏమీ తెలియనట్లుగా గ్రామానికి తిరిగి వచ్చాడు.అయితే ముకేశ్ ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో పలువురిని విచారించగా సోహన్‌రామ్ పేరు చెప్పడంతో.. అతడిని అదుపులోకి తీసుకున్నారు. తమదైన శైలిలో అడగడంతో అసలు విషయం చెప్పాడు. దీంతో సోహన్‌రామ్‌పై హత్య కేసు నమోదుచేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు చెప్పిన వివరాల ప్రకారం.. క్వారీలో నుంచి ముకేశ్ మృతదేహాన్ని బయటకు తీసి, పోస్టు మార్టం

## కేరళలో ఘనంగా ఓనం వేడుకలు.. ప్రత్యేకతలు ఇవే..



**కేరళ-నవభూమి:** కేరళ రాష్ట్రంలో అతిపెద్ద పండుగ ఓనం . ఈ పండుగ మలయాళీలకు అత్యంత ప్రీతిపాత్రమైనది. ఆగస్టు-సెప్టెంబర్ నెలలో వచ్చే ఈ పండుగను పది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకుంటుంటారు. ఈ ఏడాది కూడా కేరళ వాసులు ఓనం వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. గత నెల 26న ప్రారంభమైన ఈ ఓనం వేడుకలు నేటితో (సెప్టెంబర్ 5) ముగియనున్నాయి. చివరి రోజు మలయాళీలు ఈ వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకుంటున్నారు. మహిళలు కసావు స్టైల్ చీరకట్టులో మెరిసిపోయారు. బంధువులు, ఫ్రెండ్స్‌తో కలిసి ఓనసద్యా విందు ఆరగించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.తెలంగాణలో బతుకమ్మ, బోనాలు, ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి, తమిళనాట దీపావళి ఎంత ప్రసిద్ధో.. ఓనం కూడా కేరళ సంస్కృతికి ప్రతీక . కేరళ సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయనికి ముడిపడిన పండుగే ఓనం. ఒక్కమాటలో చెప్పాలంటే ఇది కేరళలోని వ్యవసాయ పండుగ. ఆగస్టు-సెప్టెంబర్ నెలలో వచ్చే ఈ పండుగను పది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకుంటుంటారు. ఇక ఈ పండుగను కేరళ ప్రజలే కాకుండా.. తమిళనాడు, కర్ణాటక సహా పలు రాష్ట్రాల ప్రజలు కుడా ఏటా ఎంతో ఘనంగా జరుపుకుంటుంటారు.

ప్రత్యేకతలు..ఈ పండుగ సందర్భంగా కేరళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా.. ఏనుగుల స్వారీలు, తెల్లటి దుస్తుల్లో మగువలు, రకరకాల పూలతో సుందరంగా చేసిన అలంకరణలు అందరినీ ఎంతగానో ఆకట్టుకుంటుంటాయి. ముఖ్యంగా ఆడపిల్లలు రకరకాల పువ్వులను సేకరించి వాటితో ఇంటి ముందు అందమైన ముగ్గు వేసి ఆ మధ్యలో దీపం వెలిగిస్తారు. దీన్ని మలయాళంలో పూక్కలం అంటారు. ఓనం సందర్భంగా కేరళలో రంగవల్లులపై పోటీలు కూడా నిర్వహిస్తుంటారు. ఓన సద్యం..ఇక ఈ పండుగ రోజున మలయాళీలు నిర్వహించే ఓనసద్యా అనే విందు చాలా ముఖ్యమైనది. ఈ విందులో సాధారణంగా అరటి ఆకులపై పలు రకాల ఆహార పదార్థాలు వడ్డిస్తారు. సంప్రదాయ ఊరగాయలు, అప్పడాలు, పాయసం, పప్పు, అన్నంతోపాటు రకరకాల పిండివంటలను చేసుకుని కుటుంబమంతా కలిసి ఆరగిస్తారు.

**కసావు స్టైల్ చీర కట్టు..**

ఈ పండుగలో పూజలు, ముగ్గులు, పిండి వంటలే కాదు.. సంప్రదాయబద్ధమైన కట్టూబొట్టుకూ ఎంతో ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా కసావు స్టైల్ చీరకట్టుకు ఈ పండుగలో ఎంతో ప్రత్యేకత ఉంది. బంగారు వర్ణంతో మెరిసిపోయే ఈ చీరకు రంగురంగుల డిజైనర్ బ్లౌజుల్ని జతచేసి బుట్టబొమ్మల్లా మెరిసిపోతుంటారు కేరళ కుట్టీలు. అంతా ఓచోట చేరి ఊయలలు ఊగుతూ, సంప్రదాయ పాటలకు నృత్యాలు చేస్తూ సందడిగా గడుపుతారు.

## నీకు ఎంత ధైర్యం..? ఐపీఎస్ అధికారిణికి అజిత్ పవార్ బెదిరింపులు



**ముంబై-నవభూమి:** మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి అజిత్ పవార్ వివాదంలో చిక్కుకున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టిన ఓ మహిళా ఐపీఎస్ అధికారిణి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'నీకు ఎంత ధైర్యం..?' అంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణ ప్రస్తుతం వైరల్‌గా మారింది.సోలాపూర్ లోని కుర్దూ గ్రామంలో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు ఐపీఎస్ అధికారిణి అంజనా కృష్ణ కు ఫిర్యాదులు అందాయి. దీంతో ఆమె రంగంలోకి దిగారు. రెండు రోజుల క్రితం ఆ గ్రామాన్ని సందర్శించారు. ఇసుక అక్రమంగా తరలిస్తున్న వారిని అడ్డుకున్నారు. ఇంతలో పలువురు ఎన్‌సీపీ నేతలు అక్కడికి చేరుకని అంజనా కృష్ణను అడ్డుకున్నారు. అందులో ఒకరు డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ క్రమంలో ఫోన్‌ను సదరు అధికారిణికి ఇవ్వాలని అజిత్ సూచించగా.. అంజనా కృష్ణ ఫోన్‌లో మాట్లాడారు.'నేను డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌ను మాట్లాడుతున్నాను. మీ చర్యలను వెంటనే ఆపి అక్కడి నుంచి వెళ్లిపోండి' అని అన్నారు. అయితే, అజిత్ పవార్ వాయిస్‌ను గుర్తుపట్టని అంజనా కృష్ణ.. ఫోన్‌లో నేను మాట్లాడుతోంది నిజంగా డిప్యూటీ సీఎంతోనేనా..? అంటూ ప్రశ్నించారు. ఈ విషయం తెలుసుకునేందుకు తన నంబర్‌కు వీడియో కాల్ చేయాలంటూ సూచించారు. ఆమె మాటలకు ఆగ్రహించిన డిప్యూటీ సీఎం 'నీకు ఎంత ధైర్యం..? నేను మీపై చర్యలు తీసుకుంటా. నన్నే వీడియో కాల్ చేయమంటారా..?' అంటూ మండిపడ్డారు. తనకు వాట్సాప్‌లో వీడియో కాల్ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. దీంతో ఆమె వాట్సాప్‌లో వీడియో కాల్ చేసి డిప్యూటీ సీఎంతో మాట్లాడారు. అక్కడే ఉన్న కొందరు వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయగా.. ప్రస్తుతం అదికాస్తా వైరల్‌గా మారి వివాదానికి కారణమైంది.

## లేదు లేదు.. ఆయన్ని నేనేం విమర్శించలేదు..

**చెన్నై-నవభూమి:** అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి తనకు సోదరుడితో సమానమని, ఆయన్ని వ్యక్తిగతంగా విమర్శించలేదని, అయితే మీడియాలో తాను విమర్శించినట్లు వస్తున్న కథనాలు అవాస్తవమని డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత పేర్కొన్నారు. ఇటీవల చెంగల్పట్టు జిల్లా మేల్‌మరువత్తూరులో జరిగిప ఓ వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రేమలత తమ పార్టీకి రాజ్యసభ సీటు కేటాయిస్తామని ఇచ్చిన హామీని ఈపీఎస్‌నిలబెట్టుకోకుండా వెన్నుపోటు పొడిచారని విమర్శించినట్లు సోషల్ మీడియాలో ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి.ఈ కథనాలు వాస్తవం కాదని తన ప్రసంగాన్ని సోషల్ మీడియా వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసిందని, ఇది ఖండించదగ్గదని గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికలు వాస్తవ కథనాలను మాత్రమే ప్రజల్లో తీసుకెళ్లాలని, రెండు రాజకీయ పార్టీల నేతల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రేమలత ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ కథనాలు వాస్తవం కాదని తన ప్రసంగాన్ని సోషల్ మీడియా వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసిందని, ఇది ఖండించదగ్గదని గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన పత్రికలు వాస్తవ కథనాలను మాత్రమే ప్రజల్లో తీసుకెళ్లాలని, రెండు రాజకీయ పార్టీల నేతల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ప్రేమలత ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఎన్నికల వేళ బిహార్‌కు మరో వరం.. ఈ నెలాఖరు లోపు దేశంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు



**న్యూఢిల్లీ-నవభూమి:**ఎన్నికల వేళ బిహార్‌కు మరో వరం.. ఈ నెలాఖరు లోపు దేశంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్ రాష్ట్రానికి కేంద్రం నుంచి వరాల జల్లు కురుస్తోంది. ఇప్పటికే ఈ ఏడాది బడ్జెట్‌లో బిహార్‌కు భారీగా కేటాయింపులు, ప్రాజెక్టు లు, అభివృద్ధి పనులకు పెద్ద పీట వేయగా.. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ.. నరేంద్ర మోదీ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పేందుకు సిద్ధమైంది. దేశంలో తొలిసారి అందుబాటులోకి రానున్న వందే భారత్ స్లీపర్ రైలును.. బిహార్‌లో పట్టాలు ఎక్కించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ సెప్టెంబర్ చివరి నాటికి.. మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలు.. బిహార్‌లో పరుగులు తీయనున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.దేశంలో మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలును.. దేశ రాజధాని ఢిల్లీ నుంచి.. బిహార్ రాజధాని పాట్నా మధ్య ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని సదరు వర్గాలు స్పష్టం చేశాయి. ఈ నేపథ్యంలోనే ఎంతో కాలంగా దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే ప్రయాణికులు.. ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు.. పరుగులు పెట్టేందుకు రంగం సిద్ధమైంది. 2019లో పట్టాలెక్కిన వందే భారత్ రైళ్లు.. దేశవ్యాప్తంగా రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నాయి. దీంతో ఈ రైళ్లకు భారీగా ఆదరణ వస్తుండటంతో.. దూర ప్రాంతాలకు వెళ్లేందుకు వందే భారత్ స్లీపర్ కోచ్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఇప్పటికే పలు మార్గాల్లో ఈ వందే భారత్ స్లీపర్ రైలుకు నిర్వహించిన ట్రయల్స్ సక్సెస్ అయ్యాయి.

ఇక ఈ వందే భారత్ స్లీపర్ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీయనుంది. దీంతో ప్రయాణికులు అతి తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేరుకోనున్నారు. ఇక వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉంటాయి. వీటిలో 11 థర్డ్ ఏసీ టైర్ కోచ్‌లను ఏర్పాటు చేయనున్నాయి. మరో 4 సెకండ్ ఏసీ టైర్ కోచ్‌లు, ఒక ఫస్ట్ ఏసీ కోచ్ ఉంటాయి. ఫస్ట్ ఏసీ కోచ్‌లో 24 బెర్తులను ఉంటాయి. సెకండ్ ఏసీ కోచ్‌లో 48 సీట్లు ఉండనున్నాయి. థర్డ్ ఏసీ కోచ్‌లో 5 కోచ్‌లలో 67 బెర్తులు.. మరో 4 కోచ్‌లలో 55 బెర్తుల చొప్పున ఏర్పాటు చేయనున్నారు. ఇక రైలు సహాయక సిబ్బంది కోసం కూడా 38 ప్రత్యేక బెర్తులను ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లలో ఏర్పాటు చేయనున్నారు. కళ్లు కనిపించని ప్రయాణికుల కోసం బ్రెయిలీ నావిగేషన్‌ను కూడా ఇందులో అందుబాటులో ఉంచారు. మరోవైపు.. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుందని రైల్వే శాఖ వర్గాలు వెల్లడించాయి.

# ఆఫ్గనిస్థాన్ భూకంప బాధితులకు భారత్ సాయం..
## కనీసం మానవత్వం లేకుండా అడ్డుకున్న పాక్..!



**న్యూఢిల్లీ-నవభూమి:**ఇటీవల ఆఫ్గనిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం భారీ ఆస్తి, ప్రాణ నష్టాన్ని మిగిల్చింది. ఈ భూకంపంలో 800 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 3 వేల మంది గాయపడ్డారు. భూకంప బాధిత దేశాన్ని ఆదుకోడానికి భారత్ పెద్ద మనసుతో ముందుకొచ్చింది. అత్యవసర సాయం కింద టెంట్లు, దుప్పట్లు, ఔషధాలు, బియ్యం, గోధుమలను వాహనాల్లో పంపింది. పాకిస్థాన్ మీదుగా అఫ్గన్‌కు ఈ వాహనాలు చేరుకోవాల్సి ఉంది. అయితే, కనీసం మానవత్వం లేకుండా భారత వాహనాలను తమ దేశం గుండా వెళ్లేందుకు దాయాది అనుమతి నిరాకరించింది. కాగా, అఫ్గనిస్థాన్, భారత్ మధ్య శతాబ్దాలుగా అనుబంధం కొనసాగుతోన్న విషయం తెలిసిందే.

భయానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన తురకపాలెం.. ఆ పొలిమేర రాయి కథేంటి?

పాకిస్థాన్ సాధారణ రోడ్డు మార్గాలను మూసివేయడంతో భారత్ వాయు మార్గంలో వీటిని అఫ్గనిస్థాన్‌కు చేరవేసింది. కామ్ ఎయిర్‌తో కలిసి సహాయాన్ని అందించింది. మొదటి విడతలో 1,000 టెంట్లు, 15 టన్నుల ఆహారాన్ని పంపింది. రెండో విడతలో 21 టన్నుల సహాయ సామగ్రి పంపడానికి సిద్ధమైంది. ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ, విపత్తులో సర్వం కోల్పోయిన అఫ్గన్ ప్రజలకు మరింత సహాయం అందజేస్తామని భారత్ ప్రకటించింది. భూకంపం తర్వాత అఫ్గనిస్థాన్‌కు భారత్ అందించే సహాయ కార్యక్రమాల కోసం రోడ్డు మార్గాన్ని పాకిస్థాన్ మూసివేయడంతో టన్నుల కొద్దీ సహాయాన్ని విమానంలో పంపించింది.కానీ, బాధితులకు మరింత వేగంగా సహాయం అందించాలనే ఉద్దేశంతో భారత్ ఎయిర్‌లిఫ్ట్ చేస్తోంది. పాక్ తీరుపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూకంపంతో సర్వం కోల్పోయి నిరాశ్రయులను ఆదుకోడానికి భారత్ ముందుకొస్తే.. మానవతా సాయం కూడా అందకుండా పాక్ అడ్డుకుంటోందని మండిపడుతున్నారు. ఇది ఆధునిక ప్రపంచానికి సిగ్గుచేటని, అయినా భారత్ సాయం మాత్రం ఆగదని పలువురు ఎక్స్‌లో ట్వీట్లు చేస్తున్నారు.ఇదిలా ఉండగా, అఫ్గన్‌కు సాయంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జయశంకర్ మాట్లాడుతూ... కాబుల్ నుంచి కునార్ వరకు ఆహారం, టెంట్లు అందజేసినట్లు తెలిపారు. తాలిబన్ విదేశాంగ మంత్రి మావ్‌లావీ అమీరా?న్ ముత్తఖీతో మాట్లాడిన ఆయ.. సహాయక చర్యలకు సంబంధించి సామాగ్రి పంపేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. న్యూఢిల్లీ నుంచి కాబూల్ విమానాశ్రయానికి విమానాల్లో భారత్ రిలీఫ్ మెటీరియల్ పంపింది.అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకారం.. ఆగస్టు 31 రాత్రి 11.47 గంటలకు ఆఫ్గనిస్థాన్‌లోని నంగర్హార్ ప్రావిన్సు జలాలాబాద్ సమీపంలో 20 నిమిషాల వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించాయి. తొలుత రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రతతో భారీ భూకంపం నమోదుకాగా... భూకంప కేంద్రం 8 కిలోమీటర్ల లోతులో ఉన్నట్టు తెలిపింది. 20 నిమిషాల తర్వాత 4.5 తీవ్రతతో భూకంపం వచ్చింది.. భూకంప కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉందని పేర్కొంది.

## ఆలయంలో చోరీ.. నెల రోజుల తర్వాత ఊహించని ఘటన..




**అనంతపురం-నవభూమి:** జిల్లాలో అత్యంత అరుదైన సంఘటన చోటుచేసుకుంది. ఓ ఆలయంలో హుండీ ఎత్తుకెళ్లిన దొంగలు దాన్ని తిరిగి తీసుకువచ్చారు. డబ్బులతో సహా ఆలయంలో వదిలేసి వెళ్లారు. బుక్కరాయసముద్రంలోని ముసలమ్మ దేవాలయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఆ దొంగలు హుండీని ఎందుకు తిరిగి తీసుకువచ్చారో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. జులై నెల చివర్లో ముసలమ్మ దేవాలయంలో దొంగలు పడ్డారు. డబ్బులు ఉన్న హుండీని ఎత్తుకెళ్లారు. ఆ సమయంలో హుండీలో సుమారు రూ.2లక్షల వరకూ ఉన్నట్లు తెలుస్తోంది.హుండీ చోరీపై పోలీసులకు ఆలయ కమిటీ ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం అన్వేషిస్తున్నారు. ఇలాంటి సమయంలో అనుకోని సంఘటన వారికి ఎదురైంది. దొంగతనం జరిగిన నెల రోజుల తర్వాత దొంగలు ఎవ్వరూ ఊహించని పని చేశారు. రాత్రి ఆలయ ఆవరణలో హుండీని వదిలేసి వెళ్లిపోయారు. మరుసటి రోజు ఉదయం హుండీని గుర్తించారు ఆలయ కమిటీ సభ్యులు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు హుటాహుటిన గుడికి చేరుకున్నారు. పోలీసులు, ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగింది. హుండీలో రూ.1.86 లక్షలు ఉన్నట్లు తేలింది.గుడిలో చోరీకి పాల్పడ్డ దొంగలు ఆ హుండీలో ఒక లెటర్ కూడా వేశారు. ఆ లేఖలో.. 'హుండీ చోరీ చేసిన తర్వాత మా పిల్లలు అనారోగ్యం పాలయ్యారు. అమ్మవారి ఆగ్రహం కారణంగానే ఇలా జరిగిందని భావిస్తున్నాం. ఆ భయంతోనే డబ్బులు తిరిగి వదిలేస్తున్నాం. మా పిల్లల ఆసుపత్రి ఖర్చులకు కొంత డబ్బు వాడుకున్నాం. క్షమించండి అమ్మా..' అని రాసి ఉంది.

## ఆ నగరంలో టీ రూ.20... కాఫీ రూ.26



**చెన్నై-నవభూమి:** పరిశ్రమల నగరం కోయంబత్తూర్)లో టీ, కాఫీ ధరలు పెరిగాయి. టీ, కాఫీ తయారీకి వినియోగించే ముడిసరుకుల ధరలు పెరిగాయని, అందువల్ల టీ, కాఫీ ధరలు పెంచుతున్నట్లు తమిళనాడు టీ దుకాణాల యజమానుల సంఘం ఇటీవల ప్రకటించింది. ఆ ప్రకారం, నగరంలో కొన్ని చోట్ల రూ.12గా ఉన్న టీ ధర రూ.15, రూ.15గా ఉన్న కాఫీ ధర రూ.20కి పెంచారు. తాజాగా, చెన్నై(తో పాటు కోయంబత్తూర్‌లో కూడా కాఫీ, టీ ధరలు పెరిగాయి. ఆ ప్రకారం టీ రూ.20, కాఫీ రూ. 26, బ్లాక్ టీ రూ.17కు పెంచారు.

## భార్యకు సంపాదన, స్థిరాస్తులు ఉంటే
# భరణం ఇవ్వక్కర్లేదు: మద్రాస్ హైకోర్టు



**చెన్నై-నవభూమి:** మద్రాసు హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఓ తీర్పు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సొంత ఆస్తులు, సరిపడా ఆదాయం ఉన్న మహిళకు భరణం చెల్లించాల్సిన అవసరం లేదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. అలాగే భరణం ఇవ్వాలంటూ ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా రద్దు చేసింది. దంపతులకు విడాకులు మంజూరు చేసేటప్పుడు అన్ని కేసుల్లోనూ భార్యాభర్తల ఆర్థిక స్థితిగతులను న్యాయస్థానాలు సమగ్రంగా పరిశీలించాలని మద్రాస్ హైకోర్ట్ సూచించింది.చెన్నైకి చెందిన వైద్య దంపతులకు ఓ కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరగడంతో వీరు విడాకులు తీసుకోవాలనుకున్నారు. అందుకోసం చెన్నై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. అయితే విచారణ జరిపిన న్యాయస్థానం.. భర్త నెలకు రూ.30 వేల చొప్పున భార్యకు భరణంగా ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో భర్త మద్రాస్ హైకోర్టును ఆశ్రయించాడు. ఇంత పెద్ద మొత్తంలో భరణం చెల్లించలేనంటూనే... తన భార్య కూడా బాగానే సంపాదిస్తోందని, ఆమెకు ఆస్తులు కూడా ఎక్కువగానే ఉన్నట్లు వివరించాడు. మద్రాస్ హైకోర్టు ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ జరిపింది.ఇరువైపులా వాదనలు విని, సాక్ష్యాధారాలను పరిశీలించిన తర్వాత భార్యకు సొంతంగా స్థిరాస్తులు ఉన్నాయని.. ఆమె ప్రస్తుతం స్కానింగ్ సెంటర్ నడుపుతూ గణనీయమైన ఆదాయం పొందుతోందని గుర్తించినట్లు న్యాయమూర్తి జస్టిస్ పి.బి. బాలాజీ తెలిపారు. కాబట్టి పిటిషనర్ తన భార్యకు భరణం ఇవ్వాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. నీట్ కోసం సిద్ధం అవుతున్న తమ కుమారుడి చదువు ఖర్చుల నిమిత్తం రూ.2.77 లక్షలు ఇవ్వడానికి పిటిషనర్ అంగీకరించారని న్యాయమూర్తి తెలిపారు. అలాగే కుమారుడి చదువుకు డబ్బులు ఇచ్చే విషయంలో న్యాయస్థానం జోక్యం చేసుకోదంటూ ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా రద్దు చేశారు.అంతేకాకుండా కుటుంబ న్యాయస్థానాలు భరణం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసేటప్పుడు.. కేవలం భర్త ఆదాయాన్ని మాత్రమే కాకుండా భార్యకు ఉన్న స్థిరాస్తులు, ఇతర ఆదాయ మార్గాలు, ఆమె ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని న్యాయమూర్తి సూచించారు. గతంలో కూడా భార్య ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించినా, ఆమె ఉన్నత స్థాయి చదువులు చదువుకున్నా భరణం చెల్లించాల్సిన అవసరం లేదని కోర్టు తేల్చి చెప్పింది. అదే తరహాలో ఇప్పుడు కూడా మద్రాస్ హైకోర్టు తీర్పు ఇవ్వడం గమనార్హం.

# గ్రామీణ ప్రాంతాల్లో తొలిసారి గణనీయంగా పడిపోయిన సంతానోత్పత్తి రేటు!



**చెన్నై-నవభూమి:**గ్రామీణ ప్రాంతాల్లో సంతానోత్పత్తి రేటు దారుణంగా పడిపోయిందన్న ప్రభుత్వ నివేదిక ఆందోళనకు గురిచేస్తోంది. గ్రామీణ ప్రాంత మహిళల సంతానోత్పత్తి రేటు 2.1 శాతంగా ఉందని, ఈ స్థాయికి తగ్గడం ఇదే మొదటిసారని బుధవారం (సెప్టెంబరు 3న) ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. జననాలు, మరణాలను సమతౌల్యం చేసే జనాభా పరిమితిపై ప్రభుత్వ తాజా డేటా ప్రకారం.. దేశవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు 2 కంటే తక్కువగా 1.9కి పడిపోయిందని కూడా పేర్కొంది. అలాగే, 2023 శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్) నివేదిక కూడా దేశంలో మరణాలు కరోనా మహమ్మారికి ముందు కంటే ఎక్కువగానే ఉన్నాయని తెలిపింది.

భారత్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న సంతానోత్పత్తి రేటు క్షీణత కీలక మలుపు దాటింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రపంచ జనాభా ధోరణులకు అనుగుణంగా వచ్చిన మార్పులను సూచిస్తుంది. పునరుత్పత్తి స్థాయి నిలకడగా ఉంటే గ్రామీణ జనాభా పెరగకుండా స్థిరంగా ఉండే అవకాశం ఉంది. 2020 నుంచి 2022 వరకు గ్రామీణ ప్రాంతాల్లో సంతానోత్పత్తి రేటు 2.2 శాతం ఉండగా.. 2023 నాటికి 2.1 శాతానికి తగ్గింది.పట్టణ ప్రాంతాల్లో అయితే రెండు దశాబ్దాల కిందటే సంతానోత్పత్తి రేటు 2.1 శాతం దిగువకు పడిపోయింది. 2020-2022 మధ్య 1.6 శాతం వద్ద నిలకడగా ఉన్న పట్టణ టీఎఫ్ఆర్.. 2023లో 1.5 శాతానికి పడిపోయింది. అయితే, ఈ మార్పు కరోనా మహమ్మారి తర్వాత కూడా తగ్గకపోయిన మరణాల రేటు నేపథ్యంలో జరుగుతోంది. భారత్‌లో స్థూల మరణాల రేటు (%జణ=%) 2023లో ప్రతి వెయ్యి మందికి 6.4గా ఉంది. ఇది 2022లోని 6.8తో పోలిస్తే తక్కువే అయినా, 2019, 2020లో నమోదైన 6.0 కంటే ఎక్కువే. కరోనాకు ముందు 2016లో అత్యధికంగా 6.4గా ఉంది.ఇక, 2021 కోవిడ్ సెకెండ్ వేవ్‌లో మరణాల రేటు అత్యధికంగా 7.5గా ఉంది. ఎస్ఆర్సీ అంచనాల ప్రకారం అదనంగా 20 లక్షల మరణాలు నమోదయ్యాయి. కానీ, గ్రామీణ ప్రాంతాల్లో మరణాలు రేటులో తగ్గుదల నమోదయ్యింది. 2020లో 6.4గా ఉంటే.. 2021లో ఇది 7.9కు చేరుకుని.. తర్వాత 2022లో 7.2కి, 2023లో 6.8కి తగ్గడం విశేషం. చివరిసారిగా ఈస్థాయిలో గ్రామాల్లో మరణాలు రేటు 2017 (6.9) మాత్రమే కనిపించింది.పట్టణ ప్రాంతాల్లో మరణాల రేటు తగ్గుదల నెమ్మదిగా ఉంది. 2021లో 6.6గా ఉన్న పట్టణ సీడీఆర్.. 2022లో 6.0కి, 2023లో 5.7కి తగ్గింది. అయినప్పటికీ, ఇది మహమ్మారి ముందున్న స్థాయి (2020లో 5.1) కంటే ఇంకా అధికమే. పట్టణాల్లో చివరిసారిగా అత్యల్ప మరణాల రేటు 2011లోనే (5.7) నమోదైంది. దీని కారణంగా దేశవ్యాప్తంగా మరణాల రేటు సాధారణ స్థాయికి చేరుకోవడం అడ్డుకుంటోంది.

## రాజకీయ లబ్ధి కోసం టార్గెట్ చేస్తారా.. వైసీపీపై ఉపాధ్యాయ సంఘాల ధ్వజం



**అమరావతి-నవభూమి:** వైసీపీ సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజుతమను కించపరిచేలా ఎక్కడో పోరుగు రాష్ట్రంలో జరిగిన సంఘటన వీడియోలను వైసీపీ నేతలు తప్పుగా పోస్ట్ చేయడంపై ధ్వజమెత్తారు. సమాజ నిర్మాతలైన ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం రోజు అవమానించేలా పోస్ట్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ ఏపీ అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

దుర్మార్గమైన వైసీపీ పోస్టును ఖండిస్తూ ఉపాధ్యాయుల పట్ల తనకున్న గౌరవాన్ని తెలియజేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఉపాధ్యాయ సంఘాల నేతలు అభినందనలు తెలిపారు. సమాజ నిర్మాతల పట్ల ఇంత అగౌరవంగా ప్రవర్తించిన వారు ఏ పార్టీ వారైనా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సోషల్ మీడియా అకౌంట్‌ల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టాన్ని తాము స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు. విద్య నేర్పే గురువుల పట్ల అత్యంత నీచంగా ప్రవర్తించిన వారికి మద్దతు ఇస్తున్న పార్టీలను తుద ముట్టించాలని మందలించారు. ఓటు అనే ఆయుధంతో అలాంటి వారికి మద్దతు ఇస్తున్న వారికి బుద్ధి చెబుతామని ఉపాధ్యాయ సంఘాల నాయకులు హెచ్చరించారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు బోధించాలి: పవన్ కల్యాణ్



**అమరావతి-నవభూమి:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు చేశారు. 'శిష్యుల ఉన్నతిలోనే తమ విజయాన్ని చూసుకొని ఉపాధ్యాయులు సంతోషిస్తారు. తల్లితండ్రులతోపాటు విద్యాబుద్ధులు నేర్పే గురువును దైవంతో సమానంగా పూజించే సంస్కృతి మనది. నేడు గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులకు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు అకడమిక్ సంబంధిత అంశాలతోపాటు నైతిక విలువలు కూడా నేర్పించాలని ఉపాధ్యాయులను కోరుతున్నాను. ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకం చేపట్టింది. డీఎస్సీ నియామకంతో విధుల్లోకి రాబోతున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలియచేస్తున్నాను' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ మండలంలో గల మదగడ గిరిజన గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన రద్దు అయింది. ప్రభుత్వం పరంగా కార్యక్రమాలు, సమావేశాలతో బిజీగా ఉండటంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. మదగడ గిరిజన గ్రామాన్ని ఇవాళ(శుక్రవారం) సందర్శిస్తానని ఇటీవల పవన్ కల్యాణ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆదివాసీ సంప్రదాయ ఉత్సవం 'బలి పొరోబ్'లో ఆయన పాల్గొనాల్సి ఉంది. బిజీ షెడ్యూల్ కారణంగా తన పర్యటనను రద్దు చేసుకున్నారు. మరోసారి తప్పకుండా ఆ గ్రామానికి వెళ్లి ప్రజలను పవన్ కల్యాణ్ కలుస్తారని జనసేన నేతలు తెలిపారు.

## ఉమేశ్ చంద్ర - ధైర్యం, నిబద్ధతకు ప్రతీక

పోలీస్ చరిత్రలో కొన్ని పేర్లు శాశ్వతంగా నిలుస్తాయి. వారిని మరిపించడం కాలానికే సాధ్యం కాదు. అటువంటి పేరు, అటువంటి జీవన గాథ లిఐపీఎస్ అధికారి ఉమేశ్ చంద్రలిలిది. ఆయన కథలో ధైర్యం ఉంది, నిజాయితీ ఉంది, ప్రజల పట్ల మమకారం ఉంది, నేరస్తుల పట్ల కఠినత ఉంది. ఆయన బుల్లెట్ల వర్షంలో పడిపోయినా, చూపిన సాహసం ప్రతి అధికారికి మార్గదర్శకంగా నిలిచింది. ఆయన జీవితం అంటే పోలీస్ వృత్తిలోకి ప్రవేశించే ప్రతి యువకుడికి ఒక పాఠం, ఒక ప్రేరణ. 1966 మార్చి 29న గుంటూరు జిల్లా పెదపూడి గ్రామంలో జన్మించిన ఉమేశ్ చంద్ర చిన్ననాటి నుంచే క్రమశిక్షణకు, సత్యనిష్ఠకు నిదర్శనంగా నిలిచారు. చదువులో ఎప్పుడూ అగ్రగామిగా ఉండేవారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో విద్యనభ్యసించి, నిజాం కాలేజీలో ఎకనమిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎకనమిక్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసి యూనివర్సిటీ టాపర్‌గా నిలిచారు. విద్యలో సాధించిన విజయాలు ఆయన తెలివితేటలకే కాక, కష్టపడే స్వభావానికి నిదర్శనం. అయితే, ఆయన లక్ష్యం కేవలం చదువులో రాణించడం కాదు. సమాజానికి సేవ చేయాలనే ఆకాంక్ష ఆయనను 1991లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి తీసుకువెళ్లింది. నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందే సమయంలోనే ఆయన క్రమశిక్షణ, ధైర్యస్వభావం అందరినీ ఆకట్టుకున్నాయి. ఉమేశ్ చంద్ర ఎక్కడ పనిచేసినా ఆయన పేరు ముందు "ధైర్యానికి పర్యాయపదం" అనే మాట వినిపించేది. వరంగల్‌లో ఏఎస్పీగా ఉన్నప్పుడు ఆయన నక్సలైట్లను ఎదుర్కొనే ధైర్యం చూపారు. ఆ కాలంలో నక్సలైట్ల భయంతో అధికారులు వెనుకంజ వేయడం సాధారణం. కానీ ఉమేశ్ చంద్ర మాత్రం సవాల్‌గా స్వీకరించి వారిని అణచివేశారు. తరువాత కడప ఎస్పీగా పనిచేసిన సమయంలో ఫ్యాక్షన్లతో అల్లాడిన ప్రాంతంలో శాంతి స్థాపించారు. అక్కడి ప్రజలు ఆయనను "కడప సింహం"గా పిలిచారు. నేరస్థులకు ఆయన భయంకరుడు, సాధారణ ప్రజలకు మాత్రం మిత్రుడు. కరీంనగర్‌లో కూడా నక్సలైట్ల కార్యకలాపాలను అణచివేసి శాంతి వాతావరణాన్ని నెలకొల్పారు. చివరిగా ఏఐజీ (క్రీడలు, సంక్షేమం)గా బాధ్యతలు నిర్వహించారు. ప్రజల సమస్యలను స్వయంగా వినడం, పోలీస్ స్టేషన్లను ప్రజలకు అండగా మార్చడం ఉమేశ్ చంద్ర ప్రత్యేకత. ఆయన నిజమైన "ప్రజల పోలీస్". కడపలో ఆయన బదిలీ వార్త తెలిసి ప్రజలు రోడ్డెక్కి కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు, అధికారులు మాత్రమే కాదు, సామాన్యులు కూడా ఆయనకు వీడ్కోలు చెప్పడానికి రోడ్డుపై బారులు తీరి నిలిచారు. ఒక అధికారి వెళ్తున్నప్పుడు ప్రజలు వాహనం వెంబడి పరుగులు పెట్టడం పోలీస్ చరిత్రలో అరుదైన ఘట్టం. 1999 సెప్టెంబర్ 4న ఉదయం ఉమేశ్ చంద్ర ఇంటి నుంచి హెడ్‌క్వార్టర్స్‌కు కారులో వెళ్తుండగా ఎస్.ఆర్.నగర్ సెంటర్ వద్ద నక్సలైట్లు దాడి చేశారు. ఇది రాష్ట్రాన్ని కుదిపేసిన సంఘటన. కాల్పులు మొదలైన క్షణం నుంచే ఆయన వెనుకంజ వేయలేదు. చేతిలో ఆయుధం లేకపోయినా ధైర్యంగా ఎదుర్కొన్నారు. వాహనం నుంచి దిగిన ఆయన నక్సలైట్ల వెంట పరిగెత్తారు. చివరి క్షణం వరకు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ ఆయన వద్ద రివాల్వర్ లేదని గమనించిన దుండగులు బుల్లెట్ల వర్షం కురిపించారు. అవి ఆయన శరీరాన్ని ఛిద్రము చేశాయి. రక్తపు మడుగులో కుప్పకూలినా, చివరి శ్వాసవరకూ ఆయన పోరాడుతూ నిలిచారు. ఆ క్షణం పోలీస్ చరిత్రలో అమరగాథగా నిలిచింది. ఆయన మరణం రాష్ట్రాన్ని శోకసాగరంలో ముంచెత్తింది. ప్రజలు స్వయంగా విగ్రహాలు ప్రతిష్ఠించారు. 2000లో ఎస్.ఆర్.నగర్ కూడలిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఆయన వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖ నివాళులు అర్పించడం సాంప్రదాయంగా మారింది. కడప, హైదరాబాద్, తెనాలి వంటి ప్రాంతాల్లో ఆయన పేరుతో రహదారులు, విగ్రహాలు ఏర్పాటయ్యాయి. పోలీస్ శిక్షణా శిబిరాల్లో ఆయన జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. ఉమేశ్ చంద్ర గాథ కేవలం ఒక అధికారికి సంబంధించినది కాదు. అది నిజాయితీ, ధైర్యం, నిబద్ధత కలయిక. ఆయన చూపిన మార్గం నేటి యువతకు, ముఖ్యంగా పోలీస్ సేవలోకి ప్రవేశించాలనుకునే వారికి ప్రేరణ. ప్రజాసేవను పరమ ధర్మంగా భావించిన ఆయన జీవితం చెబుతున్న ఒకే ఒక సందేశం లిలి"నిజాయితీగా నిలిచినవారు మరణించినా, వారి పేరు ఆచంద్రార్కం నిలుస్తుంది."

# డిగ్రీలు చాలవు - నైపుణ్యాలే కీలకం



విద్యను మన సమాజం ఎప్పటినుండో ఒక గౌరవప్రదమైన స్థాయిలో ఉంచింది. కుటుంబాలు తమ పిల్లలు ఉన్నత విద్యను పొందాలని, పెద్ద పెద్ద డిగ్రీలు సాధించాలని ఆకాంక్షిస్తాయి. పాఠశాలలోనుండి కళాశాల వరకు కష్టపడి చదివి, డిగ్రీలు సంపాదించడం ద్వారా జీవితానికి ఒక బలమైన స్థావరం ఏర్పడుతుందని ప్రతి తరం నమ్మింది. నిజానికి, డిగ్రీలు సంపాదించడం ఒక వ్యక్తి కృషికి, పట్టుదలకి సూచికగానే కాక, సామాజికంగా కూడా గౌరవాన్ని తెచ్చిపెట్టే సాధనం. కాని మారుతున్న కాలంలో కేవలం డిగ్రీతోనే జీవితంలో విజయాలను సాధించడం కష్టతరమైంది. నేటి యుగంలో ప్రపంచం ఎదుర్కొంటున్న వాస్తవం ఒకటే నైపుణ్యాలే భవిష్యత్తును నిర్ధారిస్తాయి. టెక్నాలజీ విప్లవం వలన సమాజం ప్రతి క్షణం కొత్త కొత్త మార్పులను అనుభవిస్తోంది. పరిశ్రమలు, కంపెనీలు, సేవారంగం అన్నింటిలోనూ మార్పు వేగం మరీ ఎక్కువైంది. ఒక ఉద్యోగి నిన్న నేర్చుకున్నది ఈ రోజు పనికిరావచ్చు. కొత్త సాఫ్ట్‌వేర్‌లు, కొత్త పద్ధతులు, కొత్త పరికరాలు నిరంతరం వచ్చిపడుతుంటే, వాటిని అర్థం చేసుకుని ఉపయోగించగలిగే సామర్థ్యం కలవారే నిలదొక్కుకుంటారు. ఒక వైద్యుడికి ఎంబీబీఎస్ డిగ్రీ ఉండటం అవసరం, కాని శస్త్రచికిత్సలో చేతివాటం లేకపోతే అది ప్రాణాంతకం కావచ్చు. ఒక ఇంజనీర్‌కి బీటెక్ సర్టిఫికేట్ ఉండటం గొప్ప విషయం, కాని ఒక ప్రాజెక్టులో సమస్యను పరిష్కరించే నైపుణ్యం లేకుంటే ఆ డిగ్రీ విలువ కోల్పోతుంది. ఉద్యోగ విపణిలో కూడా అదే ధోరణి కనిపిస్తోంది. నియామకదారులు ఇప్పుడు కేవలం సర్టిఫికేట్‌లు, మార్కులు చూసి అవకాశాలు ఇవ్వడం తగ్గించారు. వారు అభ్యర్థి సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కారాలు కనుగొనడం, టీమ్‌లో పనిచేయడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడటం, కస్టమర్లతో కమ్యూనికేట్ చేయడం వంటి నైపుణ్యాలను ముఖ్యంగా చూస్తున్నారు. పుస్తక జ్ఞానం ఒక స్థాయివరకు ఉపయోగపడుతుంది, కాని ప్రాక్టికల్ నైపుణ్యాలే అసలు పునాదిని కట్టిపెడతాయి. మన దేశంలో నిరుద్యోగం పెరగడానికి ప్రధాన కారణాల్లో ఒకటి ఇదే. ప్రతి సంవత్సరం లక్షలాది మంది గ్రాడ్యుయేట్లు మార్కెట్లోకి వస్తున్నారు. కాని అందరికీ తగిన ఉద్యోగం దొరకడం లేదు. కారణం వారు డిగ్రీలు కలిగి ఉన్నప్పటికీ పరిశ్రమలకు కావలసిన నైపుణ్యాలు లేకపోవడం. మెకానికల్ ఇంజనీర్‌గా పాస్ అయిన యువకుడు ఒక యంత్రాన్ని ప్రాక్టికల్‌గా ఎలా ఆపరేట్ చేయాలో తెలియకపోతే ఆ కంపెనీకి ఉపయోగం ఉండదు. కంప్యూటర్ సైన్స్ చదివిన అభ్యర్థి ఒక రియల్ టైమ్ కోడ్ రాయలేకపోతే ఐటీ కంపెనీకి పనికిరాడు. ఈ లోటు విద్యా వ్యవస్థలోనే ఉంది. మనం ఇప్పటికీ పాత పద్ధతిలోనే బోధన కొనసాగిస్తున్నాం. సిద్ధాంతపరమైన పరీక్షలు రాసి మార్కులు తెచ్చుకోవడమే లక్ష్యం. కాని వాస్తవ జీవితంలో ఆ జ్ఞానాన్ని ఉపయోగించగలిగే శిక్షణను ఇవ్వడం చాలా పరిమితంగా జరుగుతోంది. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలను చూస్తే నైపుణ్యాల ప్రాధాన్యం ఎంత ఉందో అర్థమవుతుంది. జర్మనీ, జపాన్ వంటి దేశాలు తమ విద్యా వ్యవస్థలో ప్రాక్టికల్ ట్రైనింగ్‌కి పెద్దపీట వేశాయి. విద్యార్థులు చదువుతున్నప్పుడే పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్‌లు చేస్తారు. వర్క్‌షాప్‌లు, ప్రాజెక్టులు తప్పనిసరి చేస్తారు. దీంతో వారు చదువు పూర్తయ్యే సమయానికి కేవలం సిద్ధాంతం తెలిసినవారిగా కాకుండా, ఆ సిద్ధాంతాన్ని అన్వయించగలిగిన నిపుణులుగా తయారవుతారు. అందువల్లనే ఆ దేశాలు పరిశ్రమలలో, టెక్నాలజీలో అగ్రస్థానంలో నిలుస్తున్నాయి. మన దేశంలో కూడా ఈ మార్పు అవసరం ఉంది. ప్రభుత్వం 'స్కిల్ ఇండియా', 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. ఇవి కొంతవరకు ఫలితాలు ఇస్తున్నాయి. కానీ విస్తృత స్థాయిలో ప్రతి విద్యార్థి వరకు చేరాలంటే విద్యా విధానం మొత్తాన్నే పునర్నిర్మించాలి. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ల్యాబ్‌లు, వర్క్‌షాప్‌లు, ప్రాజెక్ట్ ఆధారిత లెర్నింగ్, ఇంటర్న్‌షిప్‌లు తప్పనిసరి చేయాలి. గ్రామీణ ప్రాంతాల యువతకు కూడా ఈ అవకాశాలు అందేలా చూడాలి. లేని పక్షంలో పట్టభద్రులు సంఖ్యలో పెరిగినా, ఉద్యోగ అవకాశాలు పొందే శాతం తగ్గిపోతూనే ఉంటుంది. ఇంకా ఒక ముఖ్యమైన అంశం %-% నైపుణ్యాలు అన్నవి కేవలం సాంకేతిక పరిజ్ఞానం వరకే పరిమితం కావు. మానవ సంబంధ నైపుణ్యాలు కూడా అంతే ముఖ్యం. కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, సృజనాత్మకత, ఆవిష్కరణ తత్వం వంటి వాటి ప్రాముఖ్యత రోజురోజుకీ పెరుగుతోంది. ఒక ప్రాజెక్ట్‌లో సాంకేతిక జ్ఞానం ఉన్నప్పటికీ, టీమ్‌తో కలిసి పనిచేయలేని వ్యక్తి విజయాన్ని సాధించలేడు. ఒక వ్యాపారంలో కస్టమర్‌తో సరైన రీతిలో మెలగలేని వ్యక్తి పెద్దగా ఎదగలేడు. కాబట్టి విద్యార్థులు తమతో పాటు ఈ మృదువైన నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలి. ప్రపంచం ఇప్పుడు నాలుగో పారిశ్రామిక విప్లవాన్ని అనుభవిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, బిగ్ డేటా, బ్లాక్‌చెయిన్, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో అవకాశాలు విస్తారంగా ఉన్నాయి. ఈ రంగాల్లో పనిచేయాలంటే కొత్త పద్ధతులను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి. ఒకసారి డిగ్రీ పూర్తి చేసుకున్నాక చదువు ముగిసింది అనుకోవడం తప్పు. జీవితాంతం నేర్చుకోవడమే అసలు విజయ రహస్యం. లైఫ్ లాంగ్ లెర్నింగ్ అనేది నేటి యుగంలో తప్పనిసరి సూత్రం. ప్రతి ఉద్యోగి తనను తాను నిరంతరం అప్‌డేట్ చేసుకుంటూ పోవాలి. అలా కాకపోతే డిగ్రీ ఉన్నా ఉద్యోగం నిలదొక్కుకోలేడు. యువత కూడా ఈ విషయాన్ని గ్రహించాలి. డిగ్రీ ఒక గుమ్మం వరకు తీసుకువెళుతుంది. కానీ ఆ గుమ్మం లోపల అడుగు పెట్టి నిలబడాలంటే, ముందుకు సాగాలంటే నైపుణ్యాలే తోడ్పడతాయి. కాబట్టి చదువు సమయంలోనే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. వర్క్‌షాప్‌లు, ఆన్‌లైన్ కోర్సులు, ప్రాజెక్టులు, స్టార్టప్ ప్రయత్నాలు ఇవన్నీ అనుభవాన్ని ఇస్తాయి. పొరపాట్లు చేసినా పర్వాలేదు, కానీ నేర్చుకునే దృక్పథం ఉండాలి. అదే నిజమైన విద్య. చివరగా చెప్పుకోవలసినది ఏమిటంటే సమాజం కూడా తన దృక్పథాన్ని మార్చుకోవాలి. ఒకరి వద్ద ఎంత డిగ్రీలున్నాయన్నది కాకుండా, వారు ఏమి చేయగలరు, ఎలా సృజనాత్మకంగా సమస్యలను పరిష్కరించగలరు అన్నది ముఖ్యం. తల్లిదండ్రులు తమ పిల్లలను కేవలం డాక్టర్, ఇంజనీర్ అనే కలలకే పరిమితం చేయకుండా, వారి ఆసక్తులకు, నైపుణ్యాలకు తగిన దారిలో ప్రోత్సహించాలి. ప్రభుత్వం, విద్యా సంస్థలు, పరిశ్రమలు అందరూ కలసి ఈ దిశగా కృషి చేస్తేనే మన యువత నిజమైన అస్త్రశక్తిగా మారి దేశానికి మేలు చేస్తారు. డిగ్రీ ఒక పత్రం మాత్రమే. అది ఒక మెట్టు. కానీ ఆ మెట్టుపై నిలబడి ఆకాశాన్ని తాకించేది నైపుణ్యం మాత్రమే. కాబట్టి ఈ యుగంలో ఎవరి వద్ద డిగ్రీలున్నాయన్నది కాదు, ఎవరి వద్ద నైపుణ్యాలున్నాయన్నదే వారిని ముందుకు నడిపిస్తుంది. యువత ఈ నిజాన్ని ఆలస్యమయ్యేలోపు గ్రహిస్తే భవిష్యత్తు బలపడుతుంది. లేకపోతే డిగ్రీలతో నిరాశ మాత్రమే మిగులుతుంది.

# ఎవరూ వినని తల్లుల గళం



సమాజం ఎప్పుడూ మరిచిపోతున్న ఒక వాస్తవం ఉంది. అది తల్లుల హృదయాల్లో పూడ్చలేని ఆవేదన. నక్సలిజం అనే మార్గంలో అడుగుపెట్టి ప్రాణాలు కోల్పోయిన వేలాది యువకుల తల్లుల గుండెల్లోని వేదన. ఈ తల్లులు తమ బిడ్డలను కన్నప్పుడు వారు విప్లవ వీరులుగా మారాలని కలలు కనలేదు. వారు తమ పిల్లలు చదువుకుని మంచి ఉద్యోగం చేయాలని, కుటుంబాన్ని నిలబెట్టాలని, తల్లిదండ్రుల పక్కన ఉండాలని మాత్రమే కోరుకున్నారు. కాని ఆ కలలు తుపాకీ బుల్లెట్లలో, బాంబు శకలాల్లో, ఎన్‌కౌంటర్లలో ఛిద్రమైపోయాయి. తల్లుల కన్నీటి వెనుక ఒక సత్యం దాగి ఉంది. పేదరికం, అసమానత, అవకాశాల లోపం, కొన్నిసార్లు భయం, కొన్నిసార్లు బలవంతం ఇవన్నీ కలసి నక్సలిజం వైపు యువతను నెడతాయి. తల్లులు ఆ మార్గాన్ని అడ్డుకునే శక్తి లేక ఇబ్బందిపడతాయి. వారి హృదయం అనుమతించక పోయినా, వారి మాట వినిపించకపోవడం వల్ల చివరికి మౌనం వారిని వెంటాడుతుంది. ప్రతి తల్లీ తన బిడ్డను రక్షించుకోవాలని కోరుకుంటుంది. కానీ నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో ఆ తల్లులు రెండు ముళ్ల మధ్య చిక్కుకుంటారు. ఒకవైపు నక్సల్స్ భయం, మరోవైపు పోలీసుల అనుమానం. తల్లి తన కొడుకు ఎక్కడ ఉన్నాడో చెప్పినా ప్రాణపాయం, చెప్పకపోయినా ప్రాణపాయం. ఈ భయంతో వారి ఇళ్లు ఎప్పుడూ గాఢ చీకటిలా మారుతాయి. తల్లి ఆవేదనలో ఒక ప్రత్యేక కోణం ఉంది. ఒక నిరపరాధి పోలీసు బుల్లెట్‌కు బలైనా, ఒక రైతు నక్సల్స్ పేలుడులో చనిపోయినా సమాజం స్పందించదు. అదే సమయంలో ఒక నక్సల్ మృతిచెందితే గళమెత్తే గొంతులు ఎక్కువగా వినిపిస్తాయి. ఆ గొంతులు "విప్లవ యోధులు" అని కీర్తించినా, వారి తల్లుల హృదయంలో మాత్రం అది కన్నీటి జలపాతం మాత్రమే. ఎవరు వారిని వీరులుగా చూసినా, తల్లి దృష్టిలో ఆ బిడ్డ ఇంకా తన ఒడిలో ఆడుకున్న చిన్నబిడ్డగానే మిగిలిపోతాడు. చాలా తల్లులు తమ బిడ్డల మృతదేహాన్ని కూడా చూడలేకపోయారు. ఎక్కడో అరణ్యంలో ఎన్‌కౌంటర్‌లో పడిపోయిన శరీరం, ఎక్కడో పర్వతాల్లో పేలిన బాంబు తుక్కులో కరిగిపోయిన కాయ, ఎక్కడో లోయలో మిగిలిన రక్తపు మరక %-% ఇవే వారికున్న జ్ఞాపకాలు. ఒక తల్లి తన బిడ్డకు చివరి అంచున కూడా పూలదండ వేసే అదృష్టం లేకపోవడం కన్నా దారుణమేముంటుంది? ఈ ఆవేదన కేవలం ఒక కుటుంబానిదే కాదు. వందలాది గ్రామాల్లో, అనేక జిల్లాల్లో, అనేక రాష్ట్రాల్లో ఇదే కథ పదేపదే వినిపిస్తుంది. ప్రతి తల్లి హృదయం ఒకే రకమైన వేదనతో నిండి ఉంది. "నా బిడ్డ ఎందుకు ఈ దారిని ఎంచుకున్నాడు? నా ఒడిలో పెరిగిన పిల్లాడు తుపాకీ దారిలో ఎందుకు నడిచాడు?" అనే ప్రశ్నలు ఆమె మనసు ఎప్పటికీ వదలవు. ఇంకా సమాజం, మేధావి వర్గం, రాజకీయ పక్షాలు కూడా ఈ తల్లుల ఆవేదనను పెద్దగా ప్రస్తావించవు. మానవ హక్కుల పేరుతో గళమెత్తే వారు ఉన్నా, ఈ తల్లుల మౌనం ఎవరికి వినిపించదు. ఇది ఒక అసమానత. ఒకవైపు విప్లవం పేరుతో మరణించిన వారిని కీర్తిస్తూ, మరోవైపు నిరపరాధుల కుటుంబాలను, తల్లుల హృదయాలను విస్మరించడం ఒక చరిత్రాత్మక లోపం. ప్రభుత్వాలు కూడా ఈ బాధను సరిగా అర్థం చేసుకోలేదు. నక్సలిజాన్ని అరికట్టే ప్రయత్నాలు చేస్తూనే, ఆ తల్లుల కన్నీటి వెనుక ఉన్న పేదరికం, నిరుద్యోగం, అసమానతలను తుడిచిపెట్టలేకపోయాయి. విద్య, ఉపాధి, సదుపాయాలు అందితే ఆ బిడ్డలు తుపాకీ దారిలో నడిచే అవసరం ఉండదు. ఒక తల్లి తన బిడ్డను పుస్తకాలతో, కలలతో, నైపుణ్యాలతో చూడగలిగితే ఆమె కన్నీటి ప్రవాహం ఆగిపోతుంది. చాలా తల్లులు ఈ ఆవేదనను మౌనంగానే భరిస్తారు. తమ బిడ్డలను సమాజం గుర్తించకపోయినా, వాళ్లను శత్రువులుగా పరిగణించినా, తల్లికి మాత్రం ఆ బిడ్డ ఎప్పటికీ ఆడిపాడిన చిన్నబిడ్డగానే ఉంటుంది. ఆమె గుండెలో ఆ జ్ఞాపకాలు ఎప్పటికీ చావవు. నిజానికి, నక్సలిజం ఒక సమాజ సమస్య. దాని మూలాలను పేదరికం, దోపిడి, అవకాశాల లోపం, రాజకీయ నిర్లక్ష్యం వంటి అంశాల్లో వెతకాలి. ఒక తల్లి తన బిడ్డను నక్సలిజం వైపు కోల్పోకుండా ఉండాలంటే సమాజం మారాలి. ప్రతి బిడ్డకు విద్యా అవకాశాలు, ఉపాధి అవకాశాలు, సృజనాత్మక దారులు లభిస్తేనే ఈ మౌన ఆవేదన ఆగుతుంది.

చివరగా చెప్పుకోవలసింది ఏమిటంటే %-% నక్సలిజం వల్ల మరణించిన ప్రతి బిడ్డ వెనుక ఒక తల్లి హృదయం రక్తమోడుతోంది. ఆ తల్లుల ఆవేదనకు ఎవరూ ప్రాధాన్యం ఇవ్వకపోవడం మన సమాజానికి ఒక మచ్చ. నిజమైన మానవత్వం అనేది ఎవరి ప్రాణం అయినా సమానంగా విలువైనదిగా చూడడం. నక్సల్స్ తల్లుల ఆవేదనను వినిపించకపోతే, మనం మనుషులమని చెప్పుకోవడానికి హక్కు కోల్పోతాం.

## ఖైరతాబాద్ గణేశ్ 2025 -భక్తి, వైభవం

భక్తి




ప్రతీ సంవత్సరం హైదరాబాద్ లోని ఖైరతాబాద్ గణేశ్ విగ్రహం దేశవ్యాప్తంగా విశేష ఆకర్షణగా నిలుస్తుంది. 1954లో మొదలైన ఈ గణేశ్ ప్రతిష్ఠాపన, క్రమంగా చిన్న స్థాయి నుండి మహా వైభవంతో కూడిన దైవారాధనగా రూపాంతరం చెందింది. నేటి రోజుల్లో ఇది కేవలం ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాదు, ప్రజల సమూహ భావోద్వేగాలకు ప్రతిబింబం. 2025లో ఖైరతాబాద్ గణేశ్ 65 అడుగుల ఎత్తుతో, ఆధునిక శిల్పకళ, భక్తి భావనల సమ్మేళనంగా ఆవిష్కరించబడింది. ఈసారి విగ్రహం శిల్పకళలో ప్రత్యేకత ఉంది. గణేశుడిని విశ్వవిఖ్యాత హిందూ శిల్పరూపాలతో కలిపి తీర్చిదిద్దారు. విగ్రహం చుట్టూ శాస్త్రీయ కాంతి-శబ్ద ప్రదర్శనలు, పర్యావరణహితమైన రంగులు, సహజ పదార్థాల వినియోగం ప్రధానంగా నిలిచాయి. 2025 గణేశ్ థీమ్ లిలి"విశ్వ శాంతి - సమాజ ఐక్యం"లిలిగా ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కల్లోలాలు, యుద్ధాలు, విభజనల మధ్య గణేశుడు ఐక్యతకు ప్రతీకగా నిలవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

ఖైరతాబాద్ గణేశ్ కేవలం విగ్రహం కాదు. అది ప్రతి సంవత్సరం కోట్లాది భక్తులను ఒకే వేదికపైకి తేవడమే కాదు, సామాజిక చైతన్యానికి కేంద్రబిందువుగా కూడా మారుతుంది. నిర్వాహకులు ఈసారి పర్యావరణాన్ని కాపాడే సందేశంతో పూలమాలల రీసైక్లింగ్ ప్రాజెక్టులు, గణేశ్ నిమజ్జనం కోసం ప్రత్యేక బార్జ్‌లు ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగరులో నిమజ్జనం జరిగే సమయంలో ఎలాంటి కాలుష్యం కలగకుండా, పర్యావరణ సంస్థలతో కలసి చర్యలు చేపట్టారు.

2025లో భక్తుల రాకపోకలు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు మెట్రో, ఆర్టీసీ బస్సులు, ప్రత్యేక రూట్లు ఏర్పాటయ్యాయి. ట్రాఫిక్ పోలీస్ శాఖ, జీహెచ్ఎంసీ, వందలాది వాలంటీర్లు సేవలందించారు. భక్తుల సౌకర్యం కోసం ఉచిత వైద్యశిబిరాలు, నీటి సదుపాయాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ మహోత్సవం ఆర్థిక వ్యవస్థకు కూడా పెద్ద ఊతమిచ్చింది. వందలాది చిన్న వ్యాపారులు, పూల విక్రేతలు, భజన బృందాలు, శిల్పులు ఉపాధి పొందారు.

ఖైరతాబాద్ గణేశ్ విగ్రహం రూపకల్పనలో ఉన్న సౌందర్యం, దైవభక్తి, సామాజిక స్ఫూర్తి కలయిక అనన్యసామాన్యం. ప్రతిసారీ గణేశుడు కొత్త సందేశాన్ని ఇస్తాడని ప్రజలు నమ్ముతారు. ఈసారి ఆయన శిల్పరూపంలో లిలిసమాజంలో ఐక్యత, పర్యావరణ పరిరక్షణలిలి అనే ద్వంద్వ సందేశం స్పష్టంగా ప్రతిఫలించింది.

విగ్రహం ముందుకు వచ్చే ప్రతి భక్తుడు తన సమస్యలను, కోరికలను, ప్రార్థనలను గణేశుడి ముందు వుంచుతాడు. వేదమంత్రాలు, భజనల నడుమ ఆ భక్తి వాతావరణం మనసును మత్తెక్కిస్తుంది. గణేశ చతుర్థి పర్వదినం నుండి నిమజ్జన దినం వరకు నగరం మొత్తాన్ని ఆధ్యాత్మిక తరంగాలు కమ్మేస్తాయి.

ఖైరతాబాద్ గణేశ్ 2025 కేవలం ఒక ఉత్సవం కాదు. అది ప్రజల విశ్వాసం, శిల్పకళా వైభవం, సామాజిక అవగాహన, పర్యావరణ స్పృహల సమ్మిళితరూపం. ఎప్పటికీ గుర్తుండిపోయే ఆధ్యాత్మిక అనుభవం.



నవభూమి
www.navabhoomidaily.com
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
శనివారం
06 , సెప్టెంబర్ ,



## 'నా డబ్బు తినేస్తున్నది'.. భార్యను కాల్చి చంపిన భర్త



**లక్నో–నవభూమి:** విడాకుల వివాదం నేపథ్యంలో భార్యపై కాల్పులు జరిపి భర్త హత్య చేశాడు. ఆమె తన డబ్బును తినేస్తున్నదని ఆరోపించాడు. భార్యను చంపినందుకు ఎలాంటి బాధలేదని పోలీసులకు చెప్పాడు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 34 ఏళ్ల విశ్వకర్మ చౌహాన్, 32 ఏళ్ల మమతకు 14 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి 13 ఏళ్ల కుమార్తె ఉన్నది. అయితే భర్త వేధింపులు, వివాహేతర సంబంధం ఆరోపణలపై భార్య మమత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించింది. ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్న ఆమె తన కుమార్తెతో కలిసి విడిగా నివసిస్తున్నది. భరణంతో పాటు కుమార్తె సంరక్షణ కోసం డబ్బు, వ్యవసాయ భూమిని తన పేరు మీద బదిలీ చేయాలని ఆమె డిమాండ్ చేస్తున్నది.కాగా, బుధవారం రద్దీగా ఉన్న మార్కెట్ ప్రాంతంలోని ఒక షాపు వద్ద విడాకుల వివాదంపై భార్య మమతతో విశ్వకర్మ గొడవపడ్డాడు. ఈ సందర్భంగా ఆగ్రహంతో తన వెంట తెచ్చిన పిస్టల్‌తో ఆమెపై కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన మమతను హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే ఆమె మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.మరోవైపు ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. మమతను కాల్చి చంపిన విశ్వకర్మను అరెస్ట్ చేశారు. అతడ్ని ప్రశ్నించగా విడాకుల వివాదం నేపథ్యంలో తన డబ్బును భార్య తినేస్తున్నదని ఆరోపించాడు. భార్యను కాల్చి చంపడంపై ఎలాంటి పశ్చాత్తాపం లేదన్నాడు. దీంతో కుమార్తె ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## నకిలీ ఐఏఎస్ అధికారి గుట్టురట్టు.. పలు లగ్జరీ కార్లతో బిల్డప్



**లక్నో–నవభూమి:** నకిలీ ఐఏఎస్ అధికారి గుట్టురట్టయ్యింది. పలు లగ్జరీ కార్లతో అతడు బిల్డప్ ఇచ్చాడు. కార్లపై నీలి బీకాన్లు అమర్చాడు. నకిలీ పాసులతో సచివాలయంలోకి ప్రవేశించేవాడు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు సీనియర్ అధికారులతో సమావేశాలు కూడా నిర్వహించాడు. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. గౌతమ్ బుద్ధ నగర్‌కు చెందిన 36 ఏళ్ల సౌరభ్ త్రిపాఠి కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశాడు. ఒక ఎన్జీవో సంస్థను ఏర్పాటు చేశాడు. దీని కోసం చాలా మంది సీనియర్ అధికారులు, నాయకులను కలిశాడు. ఈ సందర్భంగా అధికారుల తీరు, వారి ప్రవర్తనను నిశితంగా గమనించాడు.

కాగా, ప్రభుత్వ యంత్రాంగం, వ్యవస్థలు ఎలా పనిచేస్తాయో అన్నది సౌరభ్ త్రిపాఠి తెలుసుకున్నాడు. దీంతో నకిలీ ఐఏఎస్ అధికారిగా నటించడం ప్రారంభించాడు. సీనియర్ అధికారిగా బిల్డప్ ఇచ్చేందుకు మూడు ఇన్నోవాలతోపాటు రేంజ్ రోవర్ డిఫెండర్, మెర్సిడెస్ బెంజ్, టయోటా ఫార్చ్యూనర్ వంటి సూపర్ లగ్జరీ కార్లను కాన్వాయ్‌లో వినియోగించాడు. కార్లపై నీలి బీకాన్లు అమర్చాడు. 'ఉత్తర ప్రదేశ్ విధాన సభ, విధాన పరిషత్, సెక్రటేరియట్, భారత ప్రభుత్వం' అని ఉన్న స్టిక్కర్లు వినియోగించేవాడు. 'సౌరభ్‌బిఐఏఏఎస్' పేరుతో సోషల్ మీడియా ఖాతాలు నిర్వహించాడు.మరోవైపు సౌరభ్ త్రిపాఠి ఈ నకిలీ పాసులతో సచివాలయంలోకి ప్రవేశించేవాడు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. అలాగే సీనియర్ అధికారులతో సమావేశాలు నిర్వహించేవాడు. వారికి సూచనలతోపాటు ఆదేశాలు కూడా ఇచ్చేవాడు. అయితే అతడు నకిలీ ఐఏఎస్ అధికారి అన్నది ఎవరూ గుర్తించలేదు.ఇటీవల లక్నోలోని కార్గిల్ షహీద్ పార్క్ సమీపంలో వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సౌరభ్ త్రిపాఠి నకిలీ ఐఏఎస్ ట్యాగ్‌ను పోలీస్ అధికారులకు చూపించాడు. తన వాహనం ఆపడంపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తానని బెదిరించాడు. సౌరభ్ తీరు, ప్రవర్తనపై పోలీసులకు అనుమానం కలిగింది. అతడు వినియోగించిన లగ్జరీ వాహనాలు పలువురి వ్యక్తుల పేర్లతో రిజిస్టరైనట్లు పోలీస్ అధికారులు గుర్తించారు. అతడి వద్ద ఉన్న పత్రాలు, కార్లపై ఉన్న పాసులను పరిశీలించగా అవి నకిలీ అని తేలింది.కాగా, నకిలీ ఐఏఎస్ అధికారి సౌరభ్ త్రిపాఠిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి ప్రశ్నించగా అసలు విషయం చెప్పాడు. దీంతో ఖరీదైన కార్లు, నకిలీ పత్రాలు, పాసులు, నీలి బీకాన్లు, ల్యాప్‌టాప్‌లు. మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ గుర్తింపు పత్రాలతో పలు రాష్ట్రాలు, జిల్లాల్లో ప్రజలను అతడు మోసం చేసినట్లు పోలీసులు అనుమానించారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు కోసం అతడి బ్యాంకు ఖాతాలు, లావాదేవీలను పరిశీలిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## మోసం కేసు.. శిల్పా శెట్టి దంపతులపై లుకౌట్ నోటీసులు జారీ



**న్యూఢిల్లీ–నవభూమి:** బాలీవుడ్ నటి శిల్పా శెట్టి ఆమె భర్త, వ్యాపారవేత్త రాజ్ కుంద్రా దంపతులకు మరోషాక్ తగిలింది. రూ.60 కోట్ల మోసం కేసులో ఈ స్టార్ కపుల్స్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. పెట్టుబడి పేరుతో భారీ మొత్తంలో మోసం చేశారని శిల్పా శెట్టి దంపతులపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ముంబైకి చెందిన వ్యాపారి, లోటస్ క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డైరెక్టర్ దీపక్ కొఠారీ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.2015 నుంచి 2023 మధ్య కాలంలో వ్యాపార విస్తరణ పేరుతో శిల్పా దంపతులు తమ వద్ద రూ. 60.4 కోట్లు తీసుకున్నారని, కానీ ఆ డబ్బును తమ వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించారని దీపక్ కొఠారీ ఈ ఏడాది ఆగస్టులో పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రాజేశ్ ఆర్య అనే వ్యక్తి ద్వారా తాను శిల్పా–రాజ్ దంపతులను కలిసినట్లు పిర్యాదులో పేర్కొన్నారు. ఆ సమయంలో వారు 'బెస్ట్ డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్' అనే హోమ్ షాపింగ్ కంపెనీలో డైరెక్టర్లుగా ఉన్నట్లు తెలిపారు.దాదాపు 87.6% వాటా వారిదేనని చెప్పారు. మొదట వీరు 12% వడ్డీతో రూ. 75 కోట్ల రుణం కావాలని అడిగారు. కానీ ఆ మొత్తం పన్నుల భారం లేకుండా పెట్టుబడిగా మారుస్తే మంచిదని ఒప్పించారని ఆయన వివరించారు. ఈ క్రమంలో కొఠారీ, 2015లో రెండు విడతల్లో రూ. 31.9 కోట్లు, రూ. 28.53 కోట్లు బదిలీ చేశారు. 2016లో శిల్పా శెట్టి వ్యక్తిగత గ్యారెంటీ ఇచ్చినా, అదే ఏడాది ఆమె డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు. అనంతరం, 2017లో మరో ఒప్పందం విఫలమవడంతో కంపెనీ దివాళా ప్రక్రియలోకి వెళ్లినట్లు తెలిసిందని ఆయన పేర్కొన్నారు.దీపక్ కొఠారీ ఫిర్యాదు ఆధారంగా ముంబై పోలీసులు ప్రాథమిక విచారణ నిర్వహించి, మోసం, నమ్మకద్రోహం తదితర సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మోసం మొత్తం రూ. 10 కోట్లకు పైగా ఉండటంతో, కేసును జుహు పోలీస్ స్టేషన్ నుంచి ఆర్థిక నేరాల విభాగానికి బదిలీ చేశారు. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉంది. కేసు విచారణ సమయంలో దేశం విడిచిపోకుండా ఉండేందుకు శిల్పా దంపతులపై లుకౌట్ సర్క్యులర్ జారీ చేసినట్లు ఆర్థిక నేరాల విభాగ వర్గాలు తెలిపాయి. ఈ జంట ట్రావెల్ లాగ్‌లను కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

## బీడీ, బిహార్ బితోనే మొదలవుతాయి.. కాంగ్రెస్ పోస్ట్‌పై వివాదం

**న్యూఢిల్లీ–నవభూమి:** అసెంబ్లీ ఎన్నికలకు బిహార్ సిద్ధమవుతున్న వేళ సిగరెట్, పొగాకు, బీడీలపై కేంద్రం నిర్ణయించిన జీఎస్టీ లను విమర్శిస్తూ కాంగ్రెస్‌పార్టీ పెట్టిన ఒక పోస్టు వివాదమైంది. బీడీ, బిహార్ 'బి'తోనే మొదలవుతాయని, వాటిని ఇకపై పాపంగా పరిగణించాల్సిన అవసరం లేదని కేరళ కాంగ్రెస్ యూనిట్ శుక్రవారంనాడు పెట్టిన పోస్టు ఈ వివాదానికి కారణమైంది.కేంద్రం ఇటీవల తీసుకువచ్చిన జీఎస్టీ శ్లాబుల్లో భాగంగా సిగరెట్, పొగాకుపై ఉన్న 28 శాతం పన్ను 40 శాతానికి పెంచింది. బీడీలపై పన్నును 28 నుంచి 18 శాతానికి తగ్గించింది. దీన్ని విమర్శిస్తూనే కేరళ కాంగ్రెస్ యూనిట్ పోస్ట్ పెట్టింది. దీనిపై జేడీయూ, బీజేపీ విమర్శలు గుప్పించింది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి ఈ పోస్ట్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. ఇది మొత్తం బిహార్ రాష్ట్రానికే అవమానమని, కాంగ్రెస్ నిజస్వరూపం ఏమిటో మరోసారి దేశప్రజానీకానికి తేటతెల్లమైందని అన్నారు. జేడీయూ నేత సంజయ్ కుమార్ ఝా సైతం 'కాంగ్రెస్ సిగ్గుమాలిన చర్య'గా దీనిని పేర్కొన్నారు. 'బీ అంటే కేవలం బీడీనే కాదు, బుద్ధి కూడా. అది మీకు లేదు' అని ఝా వ్యాఖ్యానించారు.

## అత్యాచార బాధిత బాలికను నిందితుడి ఇంటికి పంపిన అధికారులు... మళ్లీ లైంగిక దాడి!



**న్యూఢిల్లీ–నవభూమి:**అత్యాచారానికి గురైన 15 ఏళ్ల బాలికను నిందితుడి ఇంటికే స్వయంగా అధికారులు పంపడంతో అక్కడ ఆమెపై మళ్లీ లైంగిక దాడి జరిగింది. విస్మయానికి గురిచేసే ఘటన మధ్యప్రదేశ్‌లోని పన్నా జిల్లాల్లో చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు సహా పది మందిపై కేసు నమోదయ్యింది. వివరాల్లోకి వెళ్తే.. పన్నా జిల్లా ఛత్రపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలిక (15) ఈ ఏడాది జనవరి 16న స్కూల్ నుంచి వచ్చిన తర్వాత కనిపించకుండా పోయింది. దీంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కలా గాలించి, చివరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదుచేసి.. బాలిక కోసం గాలించారు. నెల రోజుల తర్వాత బాలిక గురుగ్రామ్‌లో ఓ వ్యక్తితో ఉన్నట్టు తేలిసి.. ఫిబ్రవరి 17న అక్కడ నుంచి తీసుకొచ్చారు. పొరుగున ఉండే గ్రామానికి చెందిన ఆ యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదయ్యింది. అతడ్ని అరెస్ట్ చేసి, జైలుకు పంపారు.పన్నా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును.. జుఝార్‌కు బదిలీ చేశారు. బాధితురాలిని పునరావాసం కోసం పన్నా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి.. పన్నాలోని వన్ స్టాప్ సెంటర్ లో ఉంచారు. అయితే, కమిటీ నిబంధనలకు ఉల్లంఘించి నిందితుడి వదిన ఇంటికి పంపారు. ఆమె కూడా బాధిత బాలికకు బంధువే కావడం గమనార్హం. నిందితుడు బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన తర్వాత ఆ ఇంటికి వెళ్లి మైనర్‌పై మళ్లీ అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో అతడ్ని మళ్లీ అరెస్ట్ చేశారు.మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు బాలిక సంరక్షణకు చర్యలు తీసుకోవాల్సింది పోయి నిందితుడికి అనుకూలంగా వ్యవహరించినట్టు దర్యాప్తులో తేలింది. వారి నిర్వాకంతో బాలికపై పలుసార్లు అత్యాచారానికి ఒడిగట్టాడు. ఇక, తమ కుమార్తెను అప్పగించాలని బాధిత కుటుంబం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. ఆయన జోక్యం చేసుకుని, ఆదేశాలను సమీక్షించాలని సీడబ్ల్యూసీని ఆదేశించారు. అయితే, తమ తప్పును కప్పిపుచ్చుడానికి, అధికారులు ఏప్రిల్ 29, 2025న బాలికను తిరిగి తరలించినట్లు సమాచారం. అక్కడ కౌన్సెలింగ్ సమయంలోనే దారుణం వెలుగులోకి వచ్చింది.

అయినప్పటికీ అధికారులు చట్టం ప్రకారం నేరాన్ని బయటకు రాకుండా అణిచివేశారు. కానీ, మీడియా ద్వారా ఈ ఘోరం వెలుగులోకి రావడంతో ఛత్రపూర్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఏఎస్పీ పర్యవేక్షణలో దర్యాప్తు సాగిందని, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది కేసును కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. వారిపై పోక్సో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదుచేసినట్టు పేర్కొన్నారు. బాలల సంరక్షణ కమిటీ ఛైర్మన్, సభ్యులు, అధికారులు సహా పది మందిని నిందితులుగా చేర్చారు.

## అందుకేనేమో ఈ పరిస్థితి.. ఆకస్మిక వరదలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ–నవభూమి:**గత కొద్ది రోజులుగా దేశాన్ని వణికిస్తోన్న ప్రకృతి వైపరీత్యాలు ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో క్లౌడ్ బరస్ట్‌లు, మెరుపు వరదలపై సర్వోన్నత న్యాయస్థానంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ పిల్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. కీలక వ్యాఖ్యలు చేసింది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని వ్యాఖ్యానించింది. ఈ విపత్తులకు కొండ ప్రాంతాల్లో చెట్లను అక్రమంగా నరికివేయడమే కారణమని పేర్కొంది. ఈ నేపథ్యంలో పూర్తి వివరాలతో కూడిన సమాధానం ఇవ్వాలని సంబంధిత మంత్రిత్వ శాఖలు, వివిధ రాష్ట్రాలకు నోటీసులు జారీచేసింది. అనంతరం విచారణను రెండు వారాలు వాయిదా వేసింది.

చైనా కుట్రతోనే భారత్, రష్యాలు దూరమయ్యాయి.. ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
ఉపాధ్యాయ దినోత్సవ వేళ.. పాఠశాల టీచర్లకు కీలక ఆదేశాలు జారీ చేసిన సీఎం రేవంత్ ..

"ఉత్తరాది రాష్ట్రాల్లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలకు కొండ ప్రాంతాల్లో చెట్లను అక్రమంగా నరికివేయడమే అనడానికి మీడియాలో వస్తున్న నివేదికలు ప్రాథమికంగా స్పష్టమైన ఆధారాలు.. వరదల్లో భారీ ఎత్తున కలప, దుంగలు కొట్టుకురావడం నివేదికల్లో గమనించాం" అని ధర్మాసనం పేర్కొంది. హిమాచల్ రాష్ట్రంలోని హిమ్రీ ప్రాంతంలో అక్రమంగా చెట్లు నరికివేత , అనధికార రహదారి నిర్మాణం, అక్రమ మైనింగ్, కలప వంటి పర్యావరణ ఉల్లంఘనలు జరుగుతున్నాయని సామాజిక కార్యకర్త విజయేంద్ర పాల్ సింగ్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిల్‌లో ఆరోపించారు. ఈ పిల్‌పై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఆకస్మిక వరదలకు చెట్లు నరికివేత కూడా కారణం కావచ్చని అభిప్రాయపడింది. ఇదిలా ఉండగా.. ఇటీవల హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలకు పుష్ప సినిమాలోని సీన్‌ను తలపించేలా ఓ నదిలో దుంగలు తెలియాడుతున్న వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. దీంతో హిమాచల్‌లో టింబర్ మాఫియాలు రెచ్చిపోతున్నాయని, ఇది 'రియల్ పుష్ప సీన్' అంటూ నెటిజన్లు కామెంట్లు చేశారు. పిల్ విచారణ సమయంలో సీజేఐ ధర్మాసనం ఈ వీడియోనే ప్రస్తావించినట్టు అర్థమవుతోంది. ఇదిలా ఉండగా, గత నెల ఉత్తరాఖండ్‌లోని ఉత్తర కాశీలో ఖీర్ గంగా నదికి మెరుపు వరద పోటెత్తి.. గ్రామానికి గ్రామమే భూస్థాపితమైంది. ఉత్తరాదిలోని పలు రాష్ట్రాలు ఆకస్మిక వరదలతో అల్లాడుతున్నాయి. పంజాబ్‌లోని మొత్తం 23 జిల్లాలు వరద ముంపునకు గురయ్యాయి. ఆ రాష్ట్రంలో 37 ఏళ్ల తర్వాత ఇటువంటి పరిస్థితి నెలకుంది. ఏకంగా 1,200 గ్రామాలను వరద ముంచెత్తింది. ఇప్పటి వరకూ 37 మంది ప్రాణాలు కోల్పోగా.. వందల మంది గాయపడ్డారు. అనేక జిల్లాల్లోని ప్రజలకు బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఏకంగా, 1.70 లక్షల హెక్టార్లలో పంట నీటి మునిగింది. పంజాబ్ రైతాంగాన్ని ఆకస్మిక వరదలు కోలుకోలేని దెబ్బతీశాయి.

## ఫార్మా రంగంలో కింగ్ ఇండియా.. ప్రపంచం మొత్తానికి భారత ఔషధాలే.. కానీ ఇదొక్కటే బలహీనత..!

**న్యూఢిల్లీ–నవభూమి:**భారత్‌ను వరల్డ్ ఫార్మసీ అంటారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు ఔషధాల అవసరాన్ని తీరుస్తోంది భారత్. అందుబాటులో ధరల్లో అత్యంత నాణ్యతతో అందిస్తుండటంతో భారత ఫార్మా ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఏర్పడుతోంది. ఇలా ప్రపంచ ఫార్మా రంగంలో రారాజుగా వెలుగొందుతున్న భారత్‌ను ఓ విషయం కలవర పరుస్తోంది. ఈ విషయంలో భారత్ కింగ్ అయితే.. చైనా కింగ్ మేకర్ అవుతోంది. భారత్ పెద్ద మొత్తంలో ఔషధ ఉత్పత్తులు తయారు చేస్తున్నా.. ముడి పదార్థాల కోసం చైనా వైపే చూడాల్సి వస్తోంది. మన దేశంలో ఉండే అనేక ఫార్మా కంపెనీలు చైనా నుంచి వచ్చే యాక్టివ్ ఫార్మా ఇంగ్రేడియెంట్స్‌పై అధికంగా ఆధారపడ్డాయి. ఈ నేపథ్యంలో ఫార్మా పరంగా ప్రపంచానికి భారత్ ఎందుకంత ముఖ్యం? చైనాపై భారత్ ఎంతలా ఆధారపడింది? ఈ విషయంలో స్వయం సమృద్ధి సాధించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది? ప్రస్తుత పరిస్థితి ఏంటి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**ప్రపంచానికి భారత్ ఎందుకంత ముఖ్యం?**

ఇండియా బ్రాండ్ ఈక్విటీ ఫౌండేషన్.. మేలో ప్రచురించిన నివేదిక ప్రకారం.. ప్రపంచానికి దాదాపు 20 శాతం జనరిక్ ఔషధాలను భారత్ సరఫరా చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే వ్యాక్సిన్లలో భారత్‌దే 60 శాతం వాటా. అమెరికాలో 40 శాతం, యూకేలో 25 శాతం జనరిక్ మందుల అవసరాలను భారత్ తీరుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్‌పై పోరాడటానికి ఉపయోగించే యాంటీవైరల్ డ్రగ్స్‌లో దాదాపు 80 శాతం భారత్ అందిస్తుందంటేనే.. భారత్ ఎంత ముఖ్యమో అర్థమవుతోంది. భారత ఫార్మా ఉత్పత్తులు 200లకు పైగా దేశాలకు సరఫరా అవుతున్నాయి.చైనా కుట్రతోనే భారత్, రష్యాలు దూరమయ్యాయి.. ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
ఏపీ మంత్రిపై రోజా ఘాటు వ్యాఖ్యలు
అందుబాటులో ధరలో నాణ్యంగా ఉండటం వల్ల భారత ఫార్మా ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. అమెరికా తర్వాత ఎక్కువ యూఎస్–ఎఫ్‌డీఏ అనుమతి ఉన్న తయారీ కేంద్రాలు భారత్‌లోనే ఉండటం.. కఠిన నిబంధనలు ఉండే యూఎస్, యూకే, ఈయూ, జపాన్, ఆస్ట్రేలియా మార్కెట్లకు ఎగుమతులే ఇందుకు నిదర్శనం. ఈ డిమాండ్ తగ్గట్లు.. జనరిక్ డ్రగ్స్, ఓవర్ ది కౌంటర్ మెడికేషన్స్ (ప్రిస్క్రిప్షన్ లేకుండా నొప్పులు, జలుబు, అలర్జీలు, జీర్ణ సమస్యలకు ఉపయోగపడే మందులు), బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, బయోసిమిలర్స్, బయోలాజిక్స్.. వంటి వస్తువులు ఉత్పత్తి చేయడం కోసం.. భారత్‌లో 2000లకు పైగా అనుమతి ఇచ్చిన ఫెసిలిటీలు ఉన్నాయి. మొత్తంగా 3000లకు పైగా ఫార్మా కంపెనీలు.. 10,500లకు పైగా ఫెసిలిటీలను నిర్వహిస్తున్నాయి.చైనాపై భారత్ ఎంతలా ఆధారపడింది?:భారత్‌లో దేశవ్యాప్తంగా ఔషధ తయారీ పరిశ్రమ విస్తరించింది. ఫార్మా కంపెనీలు కేవలం దేశానికే కాకుండా ప్రపంచ అవసరాలను తీర్చేందుకు ఔషధాలు ఉత్పత్తి చేస్తున్నాయి. అయితే వాటికి కావాల్సిన ముడి ఔషధాలు (ఏపీఐ) చైనా నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటున్నాం. ఈ ఔషధాల ధరలు, దిగుమతి వ్యయాలు.. భారత్‌లో ఫార్మా కంపెనీలు ఉత్పత్తి చేసే తుది మందుల (ట్యాబ్లెట్/ క్యాప్సూల్) ధరలను, ఫార్మా కంపెనీల ఆదాయాలు, లాభాలపై ప్రభావం చూపిస్తున్నాయి.ది ఎకనామిక్ టైమ్స్, కేర్ రేటింగ్స్ ప్రకారం.. 2014 నుంచి 2023 వరకు చైనా నుంచి భారత్‌కు ఏపీఐ దిగుమతులు పెరిగాయి. 2014 ఆర్థిక సంవత్సరంలో 64 శాతంగా (విలువ పరంగా) ఉన్న దిగుమతులు 2023నాటికి 71 శాతం పెరిగాయి. వాల్యూమ్ పరంగా 62 శాతం నుంచి 75 శాతానికి పెరిగింది.2023–24 ఆర్థికసంవత్సరం ప్రకారం భారత్.. రూ. 37,721 కోట్ల విలువైన బల్క్ డ్రగ్స్, ఇంటర్మీడియేట్స్ దిగుమతి చేసుకుంటే.. అందులో 78 శాతం చైనా నుంచే వచ్చాయని ఫార్మాబిజ్ గణాంకాలు చెబుతున్నారు. సెఫాలోస్పోరిన్స్ వంటి క్రిటికల్ పదార్థాల విషయంలోనూ.. చైనాపైనే 90 శాతం ఆధారపడుతోంది భారత్. 2018–2023 మధ్య ఐదేళ్లలో ఏపీఐల కోసం భారత్ రూ.1.49 లక్షల కోట్లు ఖర్చు చేసింది. అందులో రూ.1.01 లక్షల కోట్లు చైనా ఖజానాకే చేరాయి. అదే భారత్‌లో ఇవి తయారు చేసి ఉంటే.. మన కంపెనీలు లాభపడేవి.

**భారత ఫార్మా కంపెనీల ఇబ్బందులు..**

ఇలా చైనాపై అధికంగా ఆధారపడటం వల్ల భారత ఫార్మా కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఒక్కోసారి సప్లై చైన్‌లో ఆటంకం వల్ల ఏపీఐ ధరలు పెరుగుతున్నాయి. అది ఫార్మా లాభాలకు గండి కొడుతోంది. ఇలాంటి అడ్డంకుల వల్ల ఉత్పత్తి, ధరల నిర్ణయ వ్యూహాల్లో ఆటంకం ఏర్పడుతోంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల ఏర్పడితే.. పరిస్థితి మరింత దిగజారుతుంది. ఉత్పత్తి తక్కువై డిమాండ్ మేరకు ఔషధాలు తయారీ చేయలేదు భారత్. కోవిడ్ సమయంలో ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొంది ఇండియా. లాక్‌డౌన్లు, ఆంక్షల వల్ల చైనా నుంచి సరఫరా ఆగిపోగా.. మన ఫార్మా కంపెనీలు చాలా ఇబ్బందులు పడ్డాయి.

**భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు?**

ఏపీఐ ఔషధాలను సొంతంగా తయారు చేసుకుని.. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు కొన్నేళ్లుగా సాగుతున్నాయి. 2020 మార్చిలో రూ.6,940 కోట్లతో కేంద్ర ప్రభుత్వం బల్క్ డ్రగ్స్ పీఎల్ పథకం ప్రారంభించింది. దిగుమతులను తగ్గించుకుని.. కీ స్టార్టింగ్ మెటీరియల్స్ డ్రగ్ ఇంటర్మీడియేట్స్ , యాక్టివ్ ఫార్మా ఇంగ్రేడియెంట్స్ ను దేశీయంగా తయారు చేసుకునేందుకు ఈ పథకం తీసుకువచ్చారు. ఇందులో జూన్ 2025 వరకు రూ. 4,709 కోట్లు పెట్టుబడులు పెట్టి.. 26 %ఖూవీం, ాూ×ం%, ఇంటర్మీడియేట్స్ ఉత్పత్తి చేసేందుకు అవసరమైన సామర్థ్యాన్ని క్రియేట్ చేశారు. దీని ద్వారా 2023 ఆర్థిక సంవత్సరం నుంచి 1,962 కోట్ల ముడి ఔషధాల అమ్మకాలు జరగ్గా.. రూ. 479 కోట్ల విలువైన ఏపీఐ ఎగుమతి చేశారు. ఫలితంగా రూ.1,483 కోట్ల దిగుమతులు తగ్గాయి. అయితే ప్రస్తుతం భారత్ ఏపీఐ అవసరాలకు ఈ కెపాసిటీ సరిపోదు.

డాక్టర్ రెడ్డీస్, సిప్లా, జైడస్.. వంటి 55 మేజర్ ఫార్మా కంపెనీలకు రూ.15,000 కోట్లతో పథకం (2021%–%29) తీసుకొచ్చారు. ఈ పథకం ద్వారా కంపెనీల నుంచి ఏపీఐ ఉత్పత్తి పెంచడానికి రూ.17,275 కోట్లు పెట్టుబడి ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే జూన్ 2025 నాటికే రూ. 38,543 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా ఫార్మా ఉత్పత్తులకు డిమాండ్ పెరగడం, ఆత్మనిర్భరత కోసం భారత్ ప్రయత్నిస్తుండటం.. వంటి కారణాల వల్ల ఈ పెట్టుబడులు పెరిగాయి.ముడి ఔషధాల విషయంలో స్వయం సమృద్ధి సాధించాలనే ప్రభుత్వ ప్రయత్నాలు ఫలితాలు ఇస్తున్నా.. మొత్తంగా చూస్తే ఇప్పటికీ చైనాపైనే ఆధారపడాల్సి వస్తోంది. దీన్ని అధిగమించడానికి పటిష్ఠమైన ప్రణాళిక ఉండాలి. ముడి ఔషధాలు ఉత్పత్తి చేయడానికి ఇప్పటికే ప్రభుత్వం ఇస్తున్న పీఎల్ఐ వంటి పథకాలు కొనసాగించాల్సిన అవసరం ఉంది. దేశీయంగానే పూర్తిగా సప్లై చైన్‌ను క్రియేట్ చేయాలి. విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య సహకారం ఉండేలా చర్యలు తీసుకోవాలి.

## బెడిసికొట్టిన మంటలు ఊదే స్టంట్.. ఏం జరిగిందంటే?




**భోపాల్–నవభూమి:** నోటితో మంటలు ఊదే స్టంట్ బెడిసికొట్టింది. ఇద్దరు వ్యక్తులకు మంటలు అంటుకున్నాయి. దీంతో వారిద్దరికి కాలిన గాయాలయ్యాయి. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీలో ఈ సంఘటన జరిగింది. బుధవారం రాత్రి గణేష్ విగ్రహం నిమజ్జనం సందర్భంగా ఇద్దరు యువకులు వాహనంపై స్టంట్లు చేశారు. నోటితో మంటలు ఊదే కళాకారుడైన యువరాజ్ మర్మత్ తన నోటిలో పెట్రోల్ పోసుకున్నాడు. మండుతున్న కర్రపై పెట్రోల్ ఉమ్మి అగ్నిగోళాన్ని సృష్టించాడు.కాగా, ఈ స్టంట్ బెడిసికొట్టింది. అకస్మాత్తుగా చెలరేగిన మంటలు యువరాజ్ దుస్తులకు అంటుకున్నాయి. దీంతో అతడి చేతులు, ఛాతీ, ముఖానికి కాలిన గాయాలయ్యాయి. యువరాజ్ పక్కన ఉన్న మరో వ్యక్తికి కూడా మంటలు అంటుకున్నాయి. వారిద్దరూ వెంటనే వాహనం నుంచి కిందకు దూకారు.మరోవైపు మంటలు చూసిన జనం తొలుత ఏం జరుగుతున్నదో తెలియక గొందరగోళానికి గురయ్యారు. మంటల వల్ల కాలిన గాయాలైన ఇద్దరిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఒక వ్యక్తికి 36 శాతం మేర కాలిన గాయాలయ్యాయని డాక్టర్ తెలిపారు. కుటుంబ సభ్యులు అతడ్ని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. అయితే వారిద్దరికి ప్రాణాపాయం లేదన్నారు. కాగా, ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## రహస్యంగా మహిళల వీడియోల రికార్డు.. పైలట్ అరెస్ట్..!



**న్యూఢిల్లీ–నవభూమి:** మహిళల ను రహస్యంగా వీడియో తీస్తున్న పైలట్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. బహిరంగ ప్రదేశాలలో మహిళల వీడియోలను పైలట్ అభ్యంతరకరంగా రికార్డు చేస్తుండగా ఓ మహిళ గుర్తించింది. ఆమె వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకునే సరికి నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. దాంతో అక్కడున్న సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని కిషన్‌గఢ్ ఏరియాలోగల శని బజార్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది.లైటర్ ఆకారంలో ఉన్న స్పై కెమెరాతో సదరు పైలట్ మహిళలను అభ్యంతరకరంగా చిత్రీకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మోహిత్ ప్రియదర్శిగా గుర్తించారు. అతడు ఓ ప్రైవేట్ ఎయిర్‌లైన్స్‌లో పైలట్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అతడి నుంచి మహిళల అభ్యంతరకర వీడియోలు ఉన్న స్పై కెమెరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పలు బహిరంగ ప్రదేశాలలో మహిళలను అసభ్యకరంగా చిత్రీకరిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నిందితుడు వీడియోలను ఎవరికైనా షేర్ చేశాడా..? అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు.

## యుద్ధ భూమిలో సమస్యలకు పరిష్కారాలుండవు.. ఉక్రెయిన్ పరిస్థితిపై ఐరాసలో భారత్



**న్యూఢిల్లీ–నవభూమి:**రష్యా ఉక్రెయిన్ దేశాల మధ్య సుదీర్ఘకాలంగా యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధంలో రెండు వైపులా ఎంతో మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. సామాన్య పౌరులు కూడా అసువులుబాసారు. ఈ యుద్ధానికి ముగింపు పలికేందుకు ప్రపంచంలోని చాలా దేశాలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పే ఏ చర్యకైనా తమ మద్దతు ఉంటుందని ఐక్యరాజ్యసమితి లో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ చెప్పారు.ఉక్రెయిన్ పరిస్థితిపై భారత్ ఆందోళన చెందుతోందని హరీశ్ తెలిపారు. యుద్ధం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం సరి కాదన్నారు. యుద్ధ భూమిలో సమస్యలకు పరిష్కారాలు లభించవని ఆయన ఉద్ఘాటించారు. సంఘర్షణను ఆపేందుకు జరిగే అన్ని ప్రయత్నాలకు భారత్ పూర్తిగా మద్దతిస్తుందని పేర్కొన్నారు. దౌత్యపరమైన మార్గాల్లోనే యుద్ధం ముగుస్తుందని తాము భావిస్తున్నామని చెప్పారు. ఇటీవల ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.యుద్ధం విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య ఇటీవల అలాస్కా వేదికగా జరిగిన సమావేశాన్ని కూడా హరీశ్ ప్రస్తావించారు. వాషింగ్టన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో, యూరోపియన్ నేతలతో ట్రంప్ మాట్లాడిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఈ అంశంపై పుతిన్, జెలెన్‌స్కీలతోపాటు యూరోపియన్ నేతలతో మాట్లాడినట్లు వెల్లడించారు. ఈ ప్రయత్నాలన్నీ ఫలించి కీవ్‌లో తిరిగి శాశ్వత శాంతి నెలకొంటుందని విశ్వసిస్తున్నామని చెప్పారు.




# పిల్లల జ్ఞాపకశక్తి కోసం

కొంతమంది పిల్లలు ఎంత బాగా చదివినప్పటికీ మరుసటిరోజే అన్నీ మర్చిపోతుంటారు. అలాకాకుండా పిల్లల జ్ఞాపకశక్తిని పెంచడానికి తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం...మెదడు సమర్థవంతంగా పనిచేయాలంటే శరీరానికి విశ్రాంతి, నిద్ర అత్యవసరం. పిల్లలు రోజుకు కనీసం ఎనిమిది నుంచి పది గంటల వరకు హాయిగా నిద్రపోవాలి. అప్పుడే వారిలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. టీవీ, మొబైల్, ల్యాప్‌టాపల వాడకంపై పరిమితులు విధించి పిల్లలు సమయానుసారం నిద్రించేలా చూసుకోవాలి.కొంతమంది పిల్లలు ఉదయం పూట అల్పాహారం తీసుకోకుండా పాలు తాగకుండా బడికి బయలుదేరుతుంటారు. ఇది అంత మంచి పద్ధతి కాదు. తృణధాన్యాలతో తయారుచేసిన ఆహారపదార్థాలు, తేలికగా జీర్ణమయ్యే వంటకాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ లాంటివాటిని పిల్లలకు అల్పాహారంగా తినిపించాలి. దీనివల్ల మెదడుకు పోషకాలు, శక్తి చేకూరుతాయి. బడిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను పిల్లలు చక్కగా అర్థం చేసుకుని తేలికగా గుర్తుపెట్టుకోగల్గుతారు. పిల్లలతో చదరంగం, క్యారమ్స్, మెమరీ కార్డ్ లాంటి ఆటలు ఆడించాలి. పజిల్స్ సాల్వ్ చేయడం, సుడోకు లాంటి పదబంధాలను పూరించడం అలవాటు చేయాలి. వీటివల్ల మెదడుకు తగినంత వ్యాయామం లభిస్తుంది. దీంతో పిల్లలకు ఆలోచన సామర్థ్యం, జ్ఞాపకశక్తి చక్కగా పెరుగుతాయి.



# అది నాకు దక్కిన అదృష్టం



శాస్త్రీయ నృత్యానికి సామాజిక గాథలను మేళవించి జన రంజకమైన రూపకాలను రూపొందించడంలో నిష్ణాతురాలు ప్రఖ్యాత నాట్యాచారిణి అలేఖ్య పుంజాల. ఆమె ప్రదర్శించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు 'చాకలి ఐలమ్మ నృత్యరూపకం' ఎంతోమంది కళాభిమానుల నీరాజనాలు అందుకుంది. ఒకవైపు నృత్య ప్రదర్శనలు, మరోవైపు తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా బాధ్యతలు,

అది నాకు దక్కిన అదృష్టం

శాస్త్రీయ నృత్యానికి సామాజిక గాథలను మేళవించి జన రంజకమైన రూపకాలను రూపొందించడంలో నిష్ణాతురాలు ప్రఖ్యాత నాట్యాచారిణి అలేఖ్య పుంజాల. ఆమె ప్రదర్శించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు 'చాకలి ఐలమ్మ నృత్యరూపకం' ఎంతోమంది కళాభిమానుల నీరాజనాలు అందుకుంది. ఒకవైపు నృత్య ప్రదర్శనలు, మరోవైపు తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలిగా బాధ్యతలు, ఇంకోవైపు నృత్య శిక్షణతో భిన్న పాత్రలు పోషిస్తున్న అలేఖ్య నృత్య రూపకల్పన అనుభవాలను 'నవ్య'తో చెబుతున్నారిలా..!

"తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు... ఇది నాకు దక్కిన హోదా లేదా పదవి కాదు, కేవలం బాధ్యత మాత్రమే. ఈ కుర్చీలో కూర్చున్నప్పుడు పదిమందికి మంచి చేయాలి. మనం చేసే పని మిగతా వారిలా కాకుండా, ఒక కళాకారిణిగా భిన్నంగా నిర్వర్తించాలి. కళలకు, కళాకారులకు చేయూత అందించాలి. తద్వారా నేను స్వీకరించిన ఈ బాధ్యతకు సార్థకత చేకూర్చడమే నా కర్తవ్యం. ఈ మధ్య కాలంలో నాకు వృత్తిరీత్యా అత్యంత సంతృప్తి కలిగించింది 'చాకలి ఐలమ్మ' నృత్య రూపకాన్ని రూపొందించడం. ఇప్పటివరకు పురాణ ఇతిహాసాలలోని మండోదరి, దుస్సల, నాయకి, ద్రౌపది, సత్యభామ లాంటి ఎన్నో స్వాభిమానానికి ప్రతీకలైన పాత్రల్లో అభినయించాను. లకుమ, రుద్రమ తదితర చారిత్రక పాత్రలు ఇతివృత్తంగా సాగిన రూపకాలు ప్రదర్శించాను. అలాంటిది వాటన్నింటికన్నా భిన్నంగా మొట్టమొదటిసారిగా సాంఘిక నేపథ్యం కలిగిన ఓ వీరోచిత మహిళ పాత్రను ఎంచుకొన్నాను. అది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు 'చాకలి ఐలమ్మ' గాథ. ఆ ధీర జీవితాన్ని నృత్య రూపకంగా ప్రదర్శించడం నాకు దక్కిన అదృష్టం. రవీంద్రభారతి వేదికగా 45నిమిషాలకుపైగా ప్రదర్శితమైన ఈ రూపకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో పాటు ఇతర మంత్రులు కూడా ఆద్యంతం తిలకించడం నాకు గొప్ప విషయం. 'ఎంతో నిబద్ధత, కృషి ఉంటేకానీ ఇలాంటి ఒక నృత్య రూపకాన్ని ప్రదర్శించడం సాధ్యం కాదు" అని ఎంతోమంది ప్రశంసించారు.

తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా...నాకు ఈ నృత్య రూపకం చేయాలన్న ఆలోచన రావడానికి ప్రధాన కారణం తెలంగాణ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క గారు. "తెలంగాణలో భూపోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ గారి జీవితం మీద నృత్యరూపకం చేయచ్చు కదా" అని ఒక సందర్భంలో ఆయన నాకు సూచించారు. యాభై ఏళ్ళ నా నృత్య జీవితంలో ఇప్పటి వరకు నేను ఆత్మస్థైర్యం, స్వాభిమానం కలిగిన ఎన్నో మహిళల పాత్రలు పోషించాను. కానీ సాంఘిక పాత్ర ఒక్కటి కూడా చేయలేదు. మలిదశ తెలంగాణ ఉద్యమం సమయంలో ఐలమ్మ ధైర్యసాహసాల గురించి విన్నాను. కనుక ఆ మహనీయురాలి జీవితగాథ మీద ఒక వైబ్రెంట్ ప్రొడక్షన్ చేయాలి అని నిర్ణయించుకున్నాను. ఐలమ్మ జీవితంమీద అధ్యయనం ప్రారంభించాను. మొదటగా ఆ వీరనారి జీవితంమీద వచ్చిన పుస్తకాలు చదివాను. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంపై పరిశోధన చేసిన కొంతమంది విద్యార్థులతో సంభాషించాను. ప్రముఖ రచయిత వడ్డేపల్లి కృష్ణ గారిని సంప్రదించి, రూపకాన్ని రాసివ్వాల్సిందిగా కోరగానే అందుకు ఆయన అంగీకరించారు. ముఖ్యంగా గ్రాంథిక భాష వాడకుండా, అలా అని మరీ పలుచన కాకుండా సమకాలీన తెలంగాణ భాష, సంస్కృతులను ఎత్తిపట్టేలా రూపకాన్ని ప్రేక్షకులకు అందించాలన్నది నా అభిమతం. అనుకున్నట్టుగానే నా ఆలోచనలకు తగ్గట్టుగా స్క్రిప్ట్ వచ్చింది. వాస్తవానికి కాస్త భిన్నంగా కథకు మరింత బలాన్ని చేకూర్చడానికి బతుకమ్మ, బోనాలు ఉత్సవాలను జోడించాం. తెలంగాణ పల్లె వాతావరణాన్ని, ఆనాటి సామాజిక పరిస్థితులను ప్రతిబింబించేలా రూపకాన్ని తీర్చిదిద్దాం.

**మరెన్నో ప్రయోగాలు చేయాలనుంది...**

నాట్య శాస్త్రంలో లోకధర్మి, నాట్యధర్మి అని ఉంటాయి. మరీ ముఖ్యంగా ఈ రూపకాన్ని లోకధర్మిని అనుసరిస్తూ ప్రదర్శించాను. మా మామయ్య శివశంకర్ అమ్మ సత్తెమ్మ నోట రజాకార్ల ఆగడాల గురించి గతంలో ఎన్నోసార్లు విన్నాను. పాటల రూపంలో గాథల రూపంలో నిజాం కాలం నాటి పరిస్థితులను ఆమె మాకు చెబుతుండేవారు. సత్తెమ్మ అమ్మమ్మ చనిపోయి చాలాకాలం అవుతున్నా, ఆమె మాటలు, రూపం నా మనోఫలకంమీద అలాగే ఉండిపోయాయి. కనుక ఈ రూపకానికి ఆహార్యం, వస్త్రధారణ ఎలా ఉండాలి అన్నవిషయంపై నాకంటూ ఒక అవగాహన మొదటి నుంచి ఉంది. ఇదివరకటి నా పాత్రలకు భిన్నంగా పాత్రకు తగినట్టుగా నేత చీర కట్టు, బొట్టు, దండ కడియాలు లాంటి వాటితో చాలా సాధారణమైన ఆహార్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నాను. ఆ సహజత్వమే నాకు చాలామంచి పేరు తెచ్చింది. దీన్ని ఒక శాస్త్రీయ నృత్యరూపకంగా నేను ఎక్కడా చెప్పలేదు. నా నాట్యానుభవాన్ని జోడించి మొత్తంగా జానపద శైలిలో ప్రదర్శించాను. ఐలమ్మ లాంటి మరెంతో మంది పోరాట యోధురాళ్ల జీవితాలు ఆధారంగా ఇలాంటి ప్రయోగాత్మక నృత్యరూపకాలు మరెన్నో చేయాలి అనుకుంటున్నాను.

# మసాలా మేమ్‌సాబ్!



'ఆధునిక సమాజంలో పనుల ఒత్తిళ్లతో మనం ఆహారం తినే తీరుతెన్నుల్లో అనేక మార్పులు వచ్చాయి. ఈ మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందరికీ ఆరోగ్యకరమైన, రుచికరమైన వంటలను అందించటానికి ప్రయత్నిస్తున్నా' అంటారు వంటల పుస్తకాల రచయిత కరేన్ ఆనంద్. దేశంలోని వంటలపై సుమారు ఇరవై పుస్తకాలు రాసిన ఆమె... తాజాగా 'మసాలా మేమ్‌సాబ్' పుస్తకాన్ని విడుదల చేశారు. జైపూర్‌లో జరిగిన 'జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్' (జేఎల్ఎఫ్)కు ప్రత్యేక అతిథిగా వచ్చిన ఆమెను పలుకరించింది.

**మన దేశంలో వంటలను మనం ఎలా చూడవచ్చు?**

మన దగ్గర ఉన్నన్ని వంటలు మరే ఇతర ప్రాంతంలోనూ దొరకవు. ప్రతి ప్రాంతానికీ ఒక ప్రత్యేకత ఉంటుంది. అత్యంత సులభమైన వంటల నుంచి అత్యంత క్లిష్టమైన వంటల దాకా రకరకాల వంటలు మన వాళ్లు చేస్తూ ఉంటారు. అయితే ఇక్కడ మనకొక వైరుధ్యం కూడా కనిపిస్తుంది. కొంకణి, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో కేవలం రెండు, మూడు పదార్థాలతో వంటలు చేసేస్తారు. అల్లం, వెల్లుల్లి, జీలకర్ర, బంగాళదుంపలతో రుచికరమైన కూర వండుతారు. కొన్ని ప్రాంతాల్లో కూర చేయాలంటే కనీసం 12 నుంచి 15 రకాల దినుసులు వాడతారు. అందుకే మన భారతీయ వంటలు సంక్లిష్టంగానూ ఉంటాయి.

**యూరప్ వంటలతో మనవాటిని పోల్చవచ్చా?**

లేదు. ఎందుకంటే వారి వంటలు వన్ డైమన్షన్‌లో ఉంటాయి. అంటే ఒక ప్రధానమైన విషయంపైనే మొత్తం ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు చేపతో చేసే వంట అనుకుందాం. అది చేప రుచే ఉంటుంది. మసాలా దినుసులు, గ్రేవీ ఉండవు. ఎందుకంటే వారు పోషకాల కోసం కొన్ని పదార్థాలపై ఆధారపడతారు. ఉదాహరణకు వైన్‌తో పాటు చీజ్ తింటారు. ఒకవేళ చేప సరైంది కాకపోతే మొత్తం వంట చెడిపోతుంది. మన దగ్గర అలా కాదు. ఒక కూరలో రకరకాల రుచులు ఉండాలి. అప్పుడే మనకు నచ్చుతుంది. అందుకే మనం మసాలాలు ఎక్కువ వాడతాం. దీనివల్ల ఎక్కువ సందర్భాలలో కాయగూరల రుచి కన్నా మసాలా రుచే ఎక్కువగా తెలుస్తుంటుంది.

**మీ ఉద్దేశంలో మంచి వంటకు కావల్సిన పదార్థాలేంటి?**

అన్నింటి కన్నా ముఖ్యం సమయం. ఎక్కువ సమయాన్ని వెచ్చించగలిగితే మంచి రుచి వస్తుంది. కానీ ప్రస్తుతం ఎవ్వరికీ అంత సమయం ఉండటంలేదు. ముఖ్యంగా ఒక కుటుంబంలో భార్య, భర్త... ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే, వారిద్దరికీ వంట చేయటానికి అతి తక్కువ సమయం ఉంటోంది. అందువల్ల వంటకన్నా వారు ఇతర అంశాలపై దృష్టి పెడతారు. అవసరమైతే బయట నుంచి ఆర్డర్ చేసుకొని తింటారు. అంతేకాకుండా వంటలు రుచిగా ఉండాలంటే... ఆహార పదార్థాల నాణ్యత బాగుండాలి. లేదంటే వంట బాగుండదు. గతంలో అందరూ సేంద్రియ పంటలే పండించేవారు. అందువల్ల కూరగాయలు, ఆకుకూరలు, రకరకాల ధాన్యాలు రుచిగా ఉండేవి. ఇప్పుడు ఎక్కువ ఎరువులు వేయటంవల్ల రుచి తగ్గిపోయింది.

**ఈ మధ్యకాలంలో వంటను కెరీర్‌గా తీసుకొనేవారి సంఖ్య పెరిగింది కదా..!**

కెరీర్‌గా మాత్రమే తీసుకొంటున్నారు. కానీ ఇంట్లో ఎంతమంది వంట చేస్తున్నారు? ఇంకో విషయం కూడా చెబుతాను. వంట చేయటం కెరీర్‌గా తీసుకొనేవారు మహిళల కన్నా పురుషులే ఎక్కువ. ఎందుకంటే... చెఫ్‌లుగా పనిచేయాలంటే అనేక రకాల సమస్యలు ఎదురవుతాయి. ఉదాహరణకు అర్ధరాత్రి పెళ్లి ఉందనుకుందాం... ఆ పెళ్లి విందుకు వంట చేయాలంటే మహిళలు అర్ధరాత్రి దాకా ఉండలేరు కదా. పురుషులకు ఇలాంటి సమస్యలు ఉండవు కాబట్టి ఎక్కువమంది చెఫ్‌లు వారే కనిపిస్తారు.

భారతీయ ఆహారం చాలా సంక్లిష్టమైందని అన్నారు కదా. ఒక కిచెన్‌ను ఏర్పాటు చేసుకోవటం ఎంత కష్టమైన పని అని మీరు అనుకుంటున్నారు? ఒక మసాలా డబ్బా.. కొన్ని గిన్నెలు ఉంటే కిచెన్ అవుతుంది. అయితే వంట ఎలా చేయాలో కూడా తెలియాలి కదా. ఈ మధ్యకాలంలో ఎక్కువమంది వంట పుస్తకాలు చదువుతున్నారు. యూట్యూబ్‌లో వీడియోలు చూస్తున్నారు. కానీ వంట చేయటానికి ఇష్టపడరు. అంతేకాకుండా చాలా వంటలు ఒక తరం నుంచి మరొక తరానికి వారసత్వంగా వస్తాయి. వాటిని ఎక్కడైనా రికార్డు చేసి పెడితే ఎంతో ప్రయోజనం ఉంటుంది. మీకో ఉదాహరణ చెబుతాను. మా అమ్మమ్మ కొన్ని వంటలు అద్భుతంగా చేసేది. కానీ అవి ఎలా చేయాలో ఎవరికీ చెప్పేది కాదు. మా అమ్మకు కూడా అవి ఎలా చేయాలో తెలియదు. నేను పెద్దయిన తర్వాత ఆ వంటలు సేకరిం చటానికి ప్రయత్నించా. మా అమ్మమ్మ దగ్గర పనిచేసే ఒకామెను పట్టుకొని, ఆవిడ దగ్గర నుంచి వివరాలు తెలుసుకున్నా. కానీ మా అమ్మమ్మ వంట రుచి రావాలం టే ఎలా? ఒక్కో వంటను పదేసిసార్లు చేశా. అలా చేయగా చేయగా కొన్ని ప్రత్యేకమైన వంటల గురించి తెలిసింది. కానీ ఇంత సమయం ఎవరికి ఉంటుంది? అందువల్ల వంట చేసే ప్రతివారూ తమకు నచ్చిన వంట లను ఎలా చేయాలో ఒక పుస్తకంలో రాసి పెట్టుకుంటే భవిష్యత్ తరాల వారికి ఎంతో ఉపకరిస్తుంది.

చాలా వంటలు ఒక తరం నుంచి మరొక తరానికి వారసత్వంగా వస్తాయి. వాటిని ఎక్కడైనా రికార్డు చేసి పెడితే ఎంతో ప్రయోజనం ఉంటుంది. మీకో ఉదాహరణ చెబుతాను. మా అమ్మమ్మ కొన్ని వంటలు అద్భుతంగా చేసేది. కానీ అవి ఎలా చేయాలో ఎవరికీ చెప్పేది కాదు. మా అమ్మకు కూడా అవి ఎలా చేయాలో తెలియదు. నేను పెద్దయిన తర్వాత ఆ వంటలు సేకరించటానికి ప్రయత్నించా.

# స్ట్రాబెర్రీ గర్ల్‌గా మారుమోగుతున్న గుర్లీన్ చావ్లా



2021 సంవత్సరపు మొదటి 'మన్ కీ బాత్'లో నరేంద్ర మోడీ గుర్లీన్ చావ్లాను ప్రస్తావించారు. 'ఆమె బుందేల్‌ఖండ్ ఆశాజ్యోతి' అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్‌లో వ్యవసాయం దుర్భరంగా ఉంది. ఉష్ణోగ్రత ఎక్కువ. వానలు, నీటివసతి తక్కువ. అలాంటి చోట సంప్రదాయ పంటలే కష్టం. కాని లా చదువుతున్న 23 ఏళ్ల గుర్లిన్ లాక్‌డౌన్‌లో తన ఊరు ఝాన్సీ వచ్చి ఊరికే ఉండకుండా తండ్రి పొలంలో స్ట్రాబెర్రీ వేసింది. విజయవంతంగా పండించింది. 'స్ట్రాబెర్రీ గర్ల్'గా ఇవాళ ఆమె పేరు ఉత్తరప్రదేశ్‌లో మారుమోగుతోంది.

లాక్‌డౌన్ ఎవరికి ఏం హాని చేసినా బుందేల్‌ఖండ్‌కి ఒక మేలు చేసింది. ఒక లా చదివే అమ్మాయి%--% గుర్లిన్ చావ్లా అక్కడ స్ట్రాబెర్రీ పంటను పండించి ఆదాయం గడించవచ్చని రైతులకు అర్థమయ్యేలా చేసింది. నిజంగా ఇది అనూహ్యమైన విషయమే. ఎందుకంటే స్ట్రాబెర్రీ 35 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ ఎండలు కాసే చోట పండదు. నీటి వసతి కూడా ఉండాలి. బుందేల్‌ఖండ్‌లో ఉష్ణోగ్రత ఎక్కువే అయినా నీరు తక్కువే అయినా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని గుర్లిన్ ఈ ఘనత సాధించింది. అందుకే ఇప్పుడు ఆమె అక్కడ 'స్ట్రాబెర్రీ గర్ల్'గా ఖ్యాతి పొందింది.

**ఇంటి పంటతో మొదలు**

గుర్లిన్ చావ్లాది బుందేల్‌ఖండ్ (ఉత్తరప్రదేశ్ దక్షిణాది ప్రాంతం)లో ఝాన్సీ. పూనెలో లా చదువుతోంది. లాక్‌డౌన్‌లో కాలేజీ మూతపడటంతో ఇంటికి చేరుకుంది. ఇంట్లో తండ్రి టెర్రస్ మీద ఆర్గానిక్ పద్ధతిలో కూరగాయలు పండించడం గమనించి ఎలాగూ ఖాళీగా ఉంది కనుక తోటపనిలో పడింది. రసాయనాలు లేని తాజా కూరగాయలు ఇంట్లోనే దొరుకుతున్నాయి అని అర్థం చేసుకుంది. 'ఇలాంటి ఆరోగ్యకరమైన కూరగాయలు ఝాన్సీలో ప్రతి ఒక్కరూ తినే వీలు కల్పించాలి కదా' అని తండ్రితో అంది. తండ్రి 'అదంత సులభం కాదు తల్లీ' అని గుర్లిన్‌తో అనేవాడు.

స్ట్రాబెర్రీలను కోస్తున్న గుర్లిన్ చావ్లా

**మార్చిన స్ట్రాబెర్రీ**

ఒకరోజు గుర్లిన్ 20 స్ట్రాబెర్రీ మొలకలను తెచ్చి తన ఇంటి డాబా మీద ఉన్న తోటలో నాటింది. కోకోపీట్ ఉన్న మట్టికుండీలలో వాటిని వేసింది. 'ఇవి బతకవు' అని అందరూ అన్నారు. 'కాని ఆ మొక్కలు బతికాయి. ఇంకా ఆశ్చర్యంగా కాయలు కూడా కాశాయి. అవి సైజులు చిన్నగా, జ్యూస్ తక్కువగా ఉన్నా రుచిగా ఉన్నాయి. అరె... వీటిని పొలంలో ఎందుకు పండించకూడదు అనుకుంది గుర్లిన్. తండ్రితో పోరు పెట్టడం మొదలెట్టింది. తండ్రికి ఝాన్సీ దాపునే నాలుగున్నర ఎకరాల పొలం ఉంది. అందులో సేద్యం ఏమీ చేయడం లేదు. ఝాన్సీ ఉత్సాహం చూసి 'కావాలంటే అందులో ట్రై చెయ్' అన్నాడు తండ్రి. లాక్‌డౌన్ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంది గుర్లిన్. 2020 అక్టోబర్‌లో సేంద్రియ పద్ధతి ద్వారా ఒకటిన్నర ఎకరాలో స్ట్రాబెర్రీ పంట వేసింది. ఈ విషయం రైతులకు వింత వార్త అయ్యింది. కాని గుర్లిన్‌కు తెలుసు.. తాను ఎలాగైనా విజయం సాధిస్తానని.

**పది వేల కిలోల దిగుబడి...**

జనవరి నెల వచ్చేనాటికి స్ట్రాబెర్రీని పండించడంలో మెళకువలన్నీ తెలుసుకుంది గుర్లిన్. 'ఈ సీజన్‌లో పది వేల కిలోల దిగుబడిని ఆశిస్తున్నాను. ఇప్పుడు రోజూ కాయను కోసి మార్కెట్‌లో కిలో 250 రూపాయలకు అమ్ముతున్నాను' అని చెప్పిందామె. ఆమె పొలంలో స్ట్రాబెర్రీ కాయ పెద్దదిగా కాయడమే కాదు రంగులో, జ్యూస్‌లో మరింత ఫలవంతంగా ఉంది. 'రైతులు ఒక పంట ఒకే పద్ధతిలో పోకుండా భిన్నంగా ఆలోచిస్తే ఇలాంటి విజయాలు సాధించవచ్చు' అని కూడా గుర్లిన్ అంది. అంతే కాదు ఒకవైపు స్ట్రాబెర్రీ వేసి మరోవైపు మిగిలిన మూడు ఎకరాల్లో ఆమె సేంద్రియ పద్ధతిలో బెంగళూరు మిర్చి, టొమాటో, కాలిఫ్లవర్ పండిస్తోంది. 'చదువుకున్న యువత కూడా సేద్యం చేయడానికి ఆసక్తిగా ఉంది. కాకపోతే ప్రభుత్వం నుంచి వారికి సపోర్ట్ కావాలి' అని గుర్లిన్ అంది.

**స్ట్రాబెర్రీ అంబాసిడర్**

జనవరి 16 నుంచి ఝాన్సీలో 'స్ట్రాబెర్రీ ఫెస్టివల్' జరుగుతోంది. ప్రభుత్వమే దానిని నిర్వహిస్తోంది. బుందేల్‌ఖండ్ ప్రాంతంలో స్ట్రాబెర్రీని ప్రోత్సహించడానికి చేస్తున్న ఈ ఉత్సవానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ గుర్లిన్‌ను 'స్ట్రాబెర్రీ అంబాసిడర్'గా ప్రకటించారు. అంతే కాదు ప్రధాని మోడి తన మన్ కీ బాత్‌లో గుర్లిన్‌ను ప్రస్తావించారు. దాంతో గుర్లిన్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. భవిష్యత్తులో ఈమె కథా ఒక బయోపిక్ అయినా ఆశ్చర్యపోవాల్సింది లేదు.

# ఇంట్లో ప్రమాదాలు

అన్నిటికంటే ఇల్లే పదిలం అనుకుంటాం. కానీ ఇంట్లో కూడా విషాలు, హాని కారకాలు పలు రూపాల్లో దాగి ఉంటాయి. ఆరోగ్యాన్ని కుదేలు చేసే ఆ హాని కారకాలను కనిపెట్టి, వాటిని తొలగించుకుందాం!

**పాడైన వంటపాత్రలు**


నూనె వాడకం తగ్గుతుందనే నమ్మకంతో నాన్ స్టిక్ వంటపాత్రలను వాడుకుంటూ ఉంటాం. అయితే దెబ్బతిన్న, పైపొర తొలగిపోయిన నాన్‌స్టిక్ వంటపాత్రల వాడకం ప్రమాదకరం. ఇలా పైపొర తొలగిపోయిన ప్రదేశాల నుంచి పాలీఫ్లోరోఆల్కైల్ పదార్థాలు విడుదలై పునరుత్పత్తి సమస్యలతో పాటు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను తెచ్చిపెడతాయి. కాబట్టి నాన్ స్టిక్ కుక్‌వేర్‌ను స్టీలు లేదా చేత ఇనుము పాత్రలతో భర్తీ చేయాలి. సింథటిక్ పైపొర ఉండదు కాబట్టి ఆ పాత్రలు వంటకు సురక్షితమైనవి.

**సింథటిక్ చక్కెరలు**

డైట్ సోడాలు, షుగర్ ఫ్రీ పదార్థాలు, ఇతరత్రా తక్కువ క్యాలరీలున్న పదార్థాలన్నిట్లో సింథటిక్ చక్కెరలుంటాయి. వీటితో పదార్థాల్లోని క్యాలరీలు తగ్గే మాట వాస్తవమే అయినా, వీటి దుష్ప్రభావాలు ఎంతో తీవ్రంగా ఉంటాయి. దీర్ఘకాలం పాటు వీటిని తీసుకోవడం వల్ల మెటబాలిక్ సమస్యలతో పాటు, మ?ధుమేహం, గుండెజబ్బుల ముప్పు పెరిగే ప్రమాదం ఉంటుంది. అలాగే సింథటిక్ చక్కెరలతో పేగుల్లోని మంచి బ్యాక్టీరియా దెబ్బతింటుంది. ఈ చక్కెరలు శరీరంలో వాపు, నొప్పులకు కారణమవుతాయి. శరీరం శక్తిని ఖర్చు చేసే వేగాన్ని కుంటుపరుస్తాయి. కాబట్టి సింథటిక్ చక్కెరలతో తయారైన పదార్థాలకు బదులుగా సహజసిద్ధ చక్కెరలతో కూడిన పండ్లను తింటూ ఉండాలి.

**ప్లాస్టిక్ సీసాలు**

మినరల్ వాటర్ బాటిల్ ఖాళీ అయ్యాక, దాన్లోనే నీళ్లు నింపి వాడుకునే వాళ్లున్నారు. కానీ ఈ అలవాటు అత్యంత ప్రమాదకరం. మరీ ముఖ్యంగా వాటిని వేడి జనించే పరిసరాల్లో ఉంచడం వల్ల ముప్పు మరింత పెరుగుతుంది. విషాలు ప్లాస్టిక్ సీసాలోని నీళ్లలో కలిసిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ సీసాల్లోని రసాయనాలు హార్మోన్ వ్యవస్థను అస్తవ్యస్థం చేస్తాయి. కాబట్టి వీటికి బదులుగా స్టీలు లేదా గాజు సీసాల్లో నీళ్లు నిల్వ చేసుకోవడం సురక్షితం.



**ప్రాసెస్డ్ ఫుడ్స్**

ఆకట్టుకునే రంగులతో కూడిన ప్యాకెట్లలో కృత్రిమ రంగులు, నిల్వ పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని అదే పనిగా తినడం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండెజబ్బులు పెరుగుతాయి. పోషకవిలువలు అత్యల్పంగా ఉండే వీటిలో చక్కెరలు, సోడియం ఎక్కువగా ఉంటాయి. కాబట్టి వీటికి ఇంట్లో స్థానం కల్పించకూడదు

**సెంటెడ్ క్యాండిల్స్**

పరిసరాలను పరిమళభరితం చేసే సువాసన వెదజల్లే క్యాండిల్స్ వాయు కాలుష్యాన్ని పెంచుతాయి. వీటిలోని థాలేట్స్, శ్వాస సమస్యలను పెంచుతాయి. కొవ్వొత్తులతో ఇంటి ఆకర్షణను పెంచాలనుకుంటే, సెంటెడ్ క్యాండిల్స్‌కు బదులుగా తేనెటీగల మైనం, లేదా సోయాతో తయారైన కొవ్వొత్తులనే వాడుకోవాలి.

**స్నానం సబ్బులు**

యాంటీబ్యాక్టీరియల్ సబ్బుల్లో, ఇల్లు శుభ్రం చేసే ఉత్పత్తుల్లో ట్రైక్లోసాన్ అనే ప్రమాదకరమైన పదార్థం ఉంటుంది. ఇది హార్మోన్ వ్యవస్థను కుదిపేయడంతో పాటు, శరీరంలో యాంటీబయాటిక్ రెసిస్టెన్స్‌ను పెంచుతుంది. కాబట్టి స్నానానికి సాధారణ సబ్బులనే ఎంచుకోవాలి. ఘాటు వాసనలు వెదజల్లే సబ్బులు, ఇల్లు శుభ్రం చేసే ఉత్పత్తుల వాడకం మానేయాలి.

**సర్ఫ్‌లు, బట్టల సబ్బులు**

సువాసనలు వెదజల్లే డిటర్జెంట్ పౌడర్లలో అనేక రసాయనాలు, విషాలు ఉంటాయి. ఇవి ఉబ్బసం, అలర్జీలు, హార్మోన్ల హెచ్చుతగ్గులకు దారి తీస్తాయి. కాబట్టి సువాసనలు వెదజల్లని డిటర్జెంట్ పౌడర్లు, సబ్బులు వాడుకోవాలి.

# నవ బిజినెస్




## ఆరంభ ఉత్సాహం ఆవిరి




**ముంబై-నవభూమి:** జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు గురువారం ట్రేడింగ్ ఆరంభంలో భారీగా పుంజుకున్నాయి. సెన్సెక్స్ 888.96 పాయింట్ల లాభంతో 81,456.67 ట్రేడింగ్ ప్రారంభించింది. సూచీకిదే ఇంట్రాడే గరిష్ఠ స్థాయి కూడా. జీఎస్‌టీ తగ్గింపుతో అధికంగా లబ్ధిపొందనున్న ఆటోమొబైల్, ఎఫ్ఎంసీజీ, సిమెంట్, ఇన్సూరెన్స్ రంగాల షేర్లలో ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు జరపడం ఇందుకు దోహదపడింది. అయితే, ఆరంభంలోని ఉత్సాహం క్రమంగా నీరుగారుతూ వచ్చింది. మార్కెట్ దిగ్గజాలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ సహా ఇతర రంగాల షేర్లలోనూ లాభాల స్వీకరణ కారణంగా క్రమంగా తగ్గుతూ వచ్చిన సూచీలు చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సెన్సెక్స్ కేవలం 150.30 పాయింట్ల వృద్ధితో 80,718.01 వద్ద ముగిసింది. ఇంట్రాడే గరిష్ఠ స్థాయితో పోలిస్తే, సూచీ 738 పాయింట్లు తగ్గింది. మరోవైపు ఆరంభంలో 25,000 స్థాయికి చేరువైన నిఫ్టీ.. చివరికి 19.25 పాయింట్ల లాభంతో 24,734.30 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 11 మాత్రమే రాణించాయి.

## వరుస వివాదాల్లో రిలయన్స్ అధినేత.. సీబీఐ కేసు..



**ముంబై-నవభూమి:** రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఎస్‌బీఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్(తోపాటు ఆ కంపెనీ డైరెక్టర్ అనిల్ అంబానీపై 'ది సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్' (సీబీఐ) దర్యాప్తునకు సిద్ధమైంది. ఆగస్టు 21వ తేదీన సీబీఐని ముంబై ఎస్‌బీఐ బ్యాంకు ఆశ్రయించింది. ముంబైకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్ లిమిటెడ్, దాని డైరెక్టర్ అనిల్ అంబానీ తప్పుడు అకౌంట్స్ చూపించి, మోసపూరితంగా రూ.2,219 కోట్లు లోన్ పొందినట్లు ఫిర్యాదు చేసింది.

ఎస్‌బీఐ నుంచి రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు ఇంటర్ కంపెనీ లోన్ లావాదేవీలు జరిగాయని తెలిపింది. కొందరు ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర వ్యక్తులు కూడా మోసంలో భాగం అయినట్లు వెల్లడించింది. బ్యాంకును మోసం చేసి రూ.2929.05 కోట్ల నష్టం వచ్చేలా చేశారని పేర్కొంది. ఎస్‌బీఐ ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో క్రిమినల్ కాన్స్పిరసీ, చీటింగ్, క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్, క్రిమినల్ మిస్ కండక్ట్ అండర్ ది ప్రివిషన్స్ ఆఫ్ ఇండియన్ పీనల్ కోడ్, ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద సీబీఐ క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తునకు సిద్ధమైంది.

**ఆరోపణల్ని కొట్టేసిన అనిల్ ప్రతినిధి**

ఎస్‌బీఐ పెట్టిన కేసుపై అనిల్ అంబానీ ప్రతినిధి స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఎస్‌బీఐ దాదాపు పదేళ్ల క్రితం ఆ కేసు పెట్టింది. ఆ సమయంలో అనిల్ అంబానీ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ప్రతీ రోజూ కంపెనీలో జరిగే పనులతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. ఎస్‌బీఐ ఐదుగురు నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లపై కేసును ఉపసంహరించుకుంది. ప్రస్తుతం రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఎస్‌బీఐ ఆధ్వర్యంలోని కమిటీ ఆఫ్ క్రెడిట్స్ పర్యవేక్షణలో నడుస్తోంది. అనిల్ అంబానీ తనపై వస్తున్న ఆరోపణల్ని తీవ్రంగా ఖండిస్తున్నారు' అని పేర్కొన్నారు.

## ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం కేవలం అలంకరణ వస్తువుగా మాత్రమే కాకుండా.. పెట్టుబడి మార్గంగానూ మారింది. ఆదాయం ఎక్కువగా ఉన్న వారు బంగారం వైపే మొగ్గుచూపుతున్నారు. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతో బంగారం ధరలు గత కొద్దిరోజుల నుంచి పెరుగుతూ వచ్చాయి. అయితే, శుక్రవారం మాత్రం పసిడి ప్రియులకు ఊరట లభించింది. 24, 22, 18 క్యారెట్ల బంగారం ధరలు తగ్గాయి.బంగారం ధరలు ఇలా..గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం.. నిన్న(గురువారం) హైదరాబాద్ మహా నగరంలో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,06,860 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,650 దగ్గర అమ్ముడయ్యింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర రూ.80,140 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 18, 22, 24 క్యారెట్ల బంగారంపై రూ.10లు తగ్గింది. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,06,850 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,640 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర రూ.80,130 దగ్గర ట్రేడ్ అవుతోంది. నేటి వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..పసిడి కంటే వెండి ధరలు నిలకడగా తగ్గుతూ వస్తున్నాయి. బంగారం పెరగటం, తగ్గటంతో సంబంధం లేకుండా వెండి ధరలు ప్రతీ రోజు తగ్గుతూ వస్తున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి ధర రూ.13,700ల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర రూ.1,37,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈరోజు మాత్రం 100 గ్రాములపై రూ.10, కేజీపై రూ.100లు తగ్గింది. ఈరోజు 100 గ్రాముల వెండి ధర రూ.13,690 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర రూ.1,36, 900 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## సస్టైనబుల్ వర్క్‌స్పేస్‌లపై విప్లవాత్మక నివేదిక - సిఐఐ-ఐజిబిసి, డానిష్ ఇండస్ట్రీ సంయుక్త ప్రకటన



**హైదరాబాద్-నవభూమి:** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ - ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ డానిష్ ఇండస్ట్రీ సహకారంతో, ఈరోజు హైదరాబాద్‌లోని గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో "సస్టైనబుల్ వర్క్‌స్పేస్ - కాటలిస్ట్ ఫర్ ప్రొడక్టివిటీ అండ్ ప్రాఫిటబిలిటీ ఇన్ ఇండియన్ బిజినెస్" అనే మైలురాయి పరిశోధన నివేదికను విడుదల చేసింది.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్ నుండి విద్యాపరమైన మద్దతుతో ప్రపంచంలోనే ప్రత్యేకమైన పరిశోధన అధ్యయనం, స్థిరమైన వర్క్‌స్పేస్‌లు భారతీయ వ్యాపారాలకు పరివర్తన కలిగిస్తాయని వెల్లడిస్తుంది. ఈ పరిశోధన యొక్క ముఖ్య ఫలితాలు ఏమిటంటే, గ్రీన్ బిల్డింగ్ పద్ధతులను అవలంబించే సంస్థలు అభివృద్ధి చెందుతున్న మరియు నిమగ్నమైన శ్రామిక శక్తిని కలిగి ఉండే అవకాశం ఉంది, ఇది సంస్థకు వ్యాపార పనితీరులో పెరుగుదలకు దారితీస్తుంది. పర్యావరణ బాధ్యతకు మించి, గ్రీన్ బిల్డింగ్ వ్యూహాలు ఉద్యోగుల ఉత్పాదకత, శ్రేయస్సు మరియు సంస్థాగత లాభదాయకతను గణనీయంగా పెంచుతాయని అధ్యయనం నిరూపిస్తుంది."భారతదేశ కార్యాలయాల్లో గ్రీన్ సొల్యూషన్స్‌ను అవలంబించడం వల్ల ఉద్యోగుల అభివృద్ధి, నిశ్చితార్థం మరియు అన్నింటికంటే శ్రేయస్సు ఫలితాలలో గణనీయమైన మెరుగుదలలు వస్తాయని ఈ బహుళ-సంవత్సరాల ప్రాజెక్ట్ ఇప్పటి వరకు బలమైన సాక్ష్యాలను అందిస్తుంది. 6 నగరాల నుండి 1,100 కంటే ఎక్కువ నివాసితుల ప్రతిస్పందనలతో 75 కేస్ స్టడీ భాగస్వాముల నుండి ఇన్‌పుట్‌లు మరియు 900 కంటే ఎక్కువ ఇండోర్ పర్యావరణ నాణ్యత డేటా పాయింట్ల విశ్లేషణతో కూడిన కఠినమైన, బహుళ-దశల విధానం ద్వారా,

# దేశంలో టెస్లా కారు తొలి డెలివరీ.. కొనుగోలు చేసింది ఎవరంటే?




**న్యూఢిల్లీ-నవభూమి:**ఎలక్ట్రికల్ కార్ల దిగ్గజం, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా సంస్థ భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. దేశంలో మొదటి షోరూమ్‌ను ముంబయి నగరంలో ఇటీవల ప్రారంభించింది. తాజాగా, టెస్లా తొలి కారును శుక్రవారం డెలివరీ చేసింది. 'మోడల్ వై'తెలుపు రంగు టెస్లా కారును మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ కొనుగోలు చేశారు. దీంతో 'టెస్లా ఎక్స్‌పీరియెన్స్ సెంటర్' ప్రతినిధులు కారును మహారాష్ట్ర మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే మొదటి టెస్లా కారును తాను కొనుగోలు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

పర్యావరణహిత వాహనాలను అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి ప్రతాప్ పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ వెహికల్స్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే టెస్లా ఈవీని కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. పర్యావరణం గురించి ముందస్తు అవగాహన పెంపొందించే దిశగా తన మనవడికి ఈ కారును కానుకగా ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. పర్యావరణహితమైన ఈ వాహనాల గురించి పిల్లలు తెలుసుకుని, స్థిరమైన రవాణా ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలని తాను కోరుకుంటున్నానని మహారాష్ట్ర మంత్రి ప్రతాప్ పేర్కొన్నారు.ప్రధానమంత్రి క్లీన్ మొబిలిటీ విజన్‌కు అనుగుణంగా వచ్చే దశాబ్దంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి నాంది పలికే లక్ష్యాన్ని మహారాష్ట్ర నిర్దేశించుకుందని శివసేన మంత్రి అన్నారు. అటల్ సేతు, సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై టోల్ మినహాయింపులు సహా అనేక ప్రోత్సాహకాలను కూడా తమ ప్రభుత్వం ప్రకటించిందని ఆయన గుర్తుచేశారు. "నేడు ఖర్చు కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ సరైన ఉదాహరణను చూపడం, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని వేగవంతం చేయడం మరింత ముఖ్యం.. .మహారాష్ట్ర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇప్పటికే ప్రజా రవాణా కోసం దాదాపు 5,000 ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసింది.. వాటికోసం రాష్ట్రవ్యాప్తంగా ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నాం" అని ఆయన తెలిపారు.

దిగ్గజ సంస్థ టెస్లా భారత మార్కెట్‌లో కార్ల విక్రయాలకు శ్రీకారం చుట్టింది. జులై 15న ముంబయిలోని బాంద్రా-కుర్లాలో తొలి షోరూమ్‌ను ప్రారంభించింది. మిడిల్ రేంజ్ ఎస్‌యూవీ 'మోడల్ వై' కార్ల విక్రయాలు మొదలుపెట్టింది. చైనాలోని టెస్లా ప్లాంటులో పూర్తిగా తయారైన వాహనాన్ని (కంప్లీట్లీ బిల్ట్ యూనిట్ -సీబీయూ) అక్కడ నుంచి దిగుమతి చేసుకుని విక్రయాలు చేపట్టింది.కాగా, ఈ కారును రెండు వేరియంట్లలో అందుబాటులోకి తీసుకొచ్చారు. రేర్-వీల్ డ్రైవ్ వేరియంట్ ప్రారంభ ధర రూ.59.89 లక్షలు. ఒకసారి ఛార్జింగ్‌తో 500 కిలోమీటర్లు వరకు ప్రయాణించొచ్చు. లాంగ్ రేంజ్ రేర్ వీల్ డ్రైవ్ ధర రూ.67.89 లక్షలుగా నిర్ణయించారు. ఒక ఛార్జింగ్‌తో 622 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చు. కాగా, భారత్‌లో ఇప్పటివరకు 600 బుకింగ్‌లు జరిగినట్టు తెలుస్తోంది.

## ఈ కొత్త స్కీమ్‌తో.. టాటా, బిర్లా, అంబానీ స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయొచ్చు.. రూ.500 ఉన్నా చాలు



**ముంబై-నవభూమి:** ప్రముఖ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ బరోడా బీఎన్‌పీ పరిబాస్ మ్యూచువల్ ఫండ్ ( మరో కొత్త స్కీమ్ తీసుకొచ్చింది. బరోడా బీఎన్?పీ పరిబాస్ బిజినెస్ కాంగ్లోమెరేట్స్ ఫండ్ పేరుతో న్యూ ఫండ్ ఆఫర్ లాంచ్ చేసింది. దేశంలోని దిగ్గజ బిజినెస్ గ్రూప్స్‌లో ఇన్వెస్ట్ చేసే అవకాశాన్ని ఈ ఫండ్ కల్పిస్తోంది. దీని ద్వారా టాటా, బిర్లా, అంబానీ (రిలయన్స్ ఇండస్ట్రీస్), అదానీ వంటి దిగ్గజ కంపెనీల్లో సింగిల్ పెట్టుబడి ద్వారా స్టాక్స్ కొనుగోలు చేయవచ్చు. వైవిధ్యమైన పోర్ట్ ఫోలియోను నిర్మించుకునేందుకు ఈ కొత్త ఫండ్ అవకాశం ఇస్తోంది.భారతదేశంలో ఉన్న గ్రూపులుగా కాంగ్లోమేరేట్‌లను గుర్తిస్తారు. ప్రమోటర్లు నాయకత్వం వహిస్తారు లేదా నియంత్రిస్తారు. వివిధ రంగాలు లేదా పరిశ్రమలలో కనీసం రెండు లిస్టెడ్ కంపెనీలను కలిగి ఉంటాయి. బరోడా బీఎన్‌పీ బరిబాస్ తీసుకొచ్చిన ఈ న్యూ ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే మొదలైపోయింది. సెప్టెంబర్ 15, 2025 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ ఎన్ఎఫ్ఓలో డిపాజిట్ చేసిన వారికి యూనిట్లు కేటాయించిన 5 రోజుల్లోనే ఈ స్కీమ్ క్రయ విక్రయాలకు రిటైల్ మార్కెట్లోకి అందుబాటులోకి వస్తుంది.ఈ స్కీమ్ బెంచ్ మార్క్ ఇండెక్స్ బీఎస్ఈ సెలెక్ట్ బిజినెస్ గ్రూప్స్ ఇండెక్స్ ఉంటుంది. ఇది కనీసం 4 పెద్ద గ్రూప్ కంపెనీల్లో ఇన్వస్ట్ చేస్తుంది. ఒక్కో గ్రూప్ కంపెనీల్లో గరిష్ఠంగా 25 శాతం పెట్టుబడి పెడుతుంది. ఈ ఫండ్‌ని జితేంద్ర శ్రీరామ్, కుషాంత్ అరోరా నిర్వహిస్తున్నట్లు బరోడా బీఎన్‌పీ పరిబాస్ మ్యూచువల్ ఫండ్ తెలిపింది. కంపెనీల విలీనం వంటి కార్పొరేషన్ నిర్ణయాల ద్వారా అదనపు బెనిఫిట్స్ పొందే అవకాశం ఉంటుందని జితేంద్ర శ్రీరామ్ అన్నారు. ఈ స్కీమ్ లాంచ్ చేయడం ద్వారా దేశంలోని దిగ్గజ వ్యాపార గ్రూప్స్‌లో కొంత వాటా కలిగి ఉండేందుకు ఇన్వెస్టర్లకు అవకాశం కల్పించినట్లు బరోడా బీఎన్‌పీ పరిబాస్ మ్యూచువల్ ఫండ్ పేర్కొంది.ఈ ఫండ్ తమ అసెట్స్‌లో 80-100 శాతం దేశంలోని దిగ్గజ వ్యాపార గ్రూప్ సంస్థల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత మార్గాల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. మిగిలిన 0-20 శాతం ఫండ్స్‌ని గ్రూప్ సంస్థలు కాకుండా ఇతర కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత మార్గాల్లో పెట్టుబడి పెడుతుంది. లేదా డెట్, మనీ మార్కెట్లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ స్కీమ్‌లో ఒకేసారి లంప్‌సమ్ పెట్టుబడి పెట్టాలనుకుంటే కనీస పెట్టుబడి రూ.1000గా ఉంది. ఆ తర్వాత రూ.1000 చొప్పున ఎంతైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. అలాగే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ సిప్ ద్వారా ఇన్వెస్ట్ చేయాలనుకునే వారికి కనీస పెట్టుబడి రూ.500గా నిర్ణయించారు. ఆ తర్వాత ఎంతైనా ఇన్వెస్ట్ చేయవచ్చు.

## భారతదేశంలో వివిధ రంగాల్లో మౌలిక సదుపాయాల ఆధారిత వృద్ధి దృక్పథం బలంగానే కొనసాగుతోంది: కేర్‌ఎడ్జ్ రేటింగ్స్

**ముంబై-నవభూమి:** కేర్ ఎడ్జ్ రేటింగ్స్ తాజా రంగాల దృక్పథం ప్రకారం, భారతదేశం యొక్క మౌలిక సదుపాయాల రంగం రాబోయే దశాబ్దంలో ఆర్థిక వృద్ధికి ప్రధాన శక్తిగా నిలవనుంది. ఈ అధ్యయనం రోడ్లు, రహదారులు, విమానాశ్రయాలు, ఓడరేవులు, విద్యుత్ మరియు పునరుత్పాదక శక్తి వంటి కీలక విభాగాలలో అవకాశాలు, సవాళ్లు, పెట్టుబడి సామర్థ్యాన్ని విశ్లేషించడమే కాకుండా, డేటా సెంటర్లు, గ్రీన్ హైడ్రోజన్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తోంది. కేర్ ఎడ్జ్ రేటింగ్స్ అంచనా ప్రకారం, మౌలిక సదుపాయాల పెట్టుబడులు భారతదేశ దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి మూలస్తంభంగా నిలుస్తూ, జిడిపిపై దాదాపు 2.5 రెట్లు బలమైన గుణక ప్రభావాన్ని చూపిస్తున్నాయి. గతి శక్తి, నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైప్‌లైన్ వంటి ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాలు, అలాగే ప్రైవేట్ రంగ భాగస్వామ్యం పెరుగుదల ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాయి. దీని ఫలితంగా, పట్టణీకరణ వేగవంతమవుతుందని (2030 నాటికి భారత జనాభాలో 42% పట్టణ ప్రాంతాల్లో నివసిస్తారని అంచనా) కేర్ ఎడ్జ్ రేటింగ్స్ పేర్కొంది. అదే సమయంలో, స్థిరమైన ఇంధన పరివర్తనను ముందుకు నడిపి, భారతదేశం విస్తృత అభివృద్ధి లక్ష్యాలకు మద్దతు అందించనుంది.

రోడ్లు - హైవేస్ సెక్టార్- -ద్రవ్యీకరణ పైప్‌లైన్ విలువ FY28 నాటికి దాదాపు రూ. 2 లక్షల కోట్లు భారతదేశ మౌలిక సదుపాయాల బలమైన స్తంభాలలో ఒకటైన రోడ్లు మరియు రహదారుల విభాగం, తాత్కాలిక మందగమనాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది అని కేర్ ఎడ్జ్ రేటింగ్స్ అంచనా వేసింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ ప్రాజెక్టులకు ఆమోదం పొందడంలో జాప్యం, అవార్డుల కార్యకలాపాలు తగ్గడం వంటి కారణాల వల్ల జాతీయ రహదారుల అమలు వేగం FY26లో 7-10% వరకు తగ్గే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. అయితే, టోల్ రోడ్ ట్రాఫిక్ మాత్రం FY26లో సుమారు 7% స్థిరమైన వృద్ధి సాధించనుందని అంచనా. దీనికి బలమైన దేశీయ బొగ్గు ఉత్పత్తి, మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్ల సృష్టిపై ప్రభుత్వ దృష్టి వంటివి ప్రధాన కారణాలు. కేర్ ఎడ్జ్ రేటింగ్స్ ప్రత్యేకంగా ప్రస్తావించిన విషయం ఏమిటంటే, మోనటైజేషన్ దృక్పథం బలంగా కొనసాగుతుంది. ప్రాజెక్టుల పైప్‌లైన్ ద్వారా దాదాపు రూ. 2 లక్షల కోట్లను FY28 నాటికి అన్‌లాక్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఈ 2025లో హైరిటర్న్స్ ఇచ్చిన ఈక్విటీ స్కీమ్స్ ఇవే




**ముంబై-నవభూమి:**ఈ ఏడాది 2025లో చాలా మ్యూచువల్ ఫండ్స్ మంచి రాబడులు అందించాయి. ఈ క్యాలెండర్ ఇయర్‌లో 26 శాతం వరకు రాబడులు అందించించినట్లు ఈటీ మ్యూచవల్ ఫండ్స్ పేర్కొంది. మొత్తంగా 482 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌ను పరిశీలించి అందులోని టాప్ 15 స్కీమ్స్ అందించిన లాభాల గురించి వెల్లడించింది. అలాగే 482 ఫండ్స్‌లో మొత్తం 256 పథకాలు పాజిటివ్ రిటర్న్స్ ఇచ్చాయని తెలిపింది. 14 పథకాలు డబుల్ డిజిటల్ రిటర్న్స్ ఇవ్వగా మిగిలినవి సింగిల్ డిజిట్ రిటర్న్స్ ఇచ్చాయి. 225 ఫండ్స్ నెగెటివ్ రిటర్న్స్ ఇచ్చాయి.వీటిల్లో నిప్పాన్ ఇండియా తైవాన్ ఈక్విటీ ఫండ్ ( %చీఱజూజూశీఅ ×అఎఖు ఝఱఖుఅ జునబఱఎ ఖీబఅఎ% ) టాప్‌లో నిలిచింది. ఈ 2025లో ఇప్పటి వరకు ఈ స్కీమ్ 25.59 శాతం మేర రిటర్న్స్ ఇచ్చింది. ఆ తర్వాత ఆదిత్య బిర్లా ఎస్ఎల్ ఇంటర్నేషనల్ ఈక్విటీ ఫండ్ 25.44 శాతం మేర రాబడులు ఇచ్చింది. ఇక మూడో స్థానంలో హెచ్‌డీఎఫ్‌సీ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్ ఫండ్ గత 8 నెలల కాలంలోనే 18.90 శాతం మేర రాబడులు అందించిందినాలుగో స్థానంలో నిప్పాన్ ఇండియా జపాన్ ఈక్విటీ ఫండ్ ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 14.95 శాతం మేర లాభాలు అందించింది. ఇక ఆ తర్వాత యూటీఐ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్ ఫండ్ 14.02 శాతం మేర రాబడులు ఇచ్చింది. టాప్ 5లోకి బంధన్ ట్రాన్స్‌పోర్టేషన్ అంటే లాజిస్టిక్స్ ఫండ్ 13.59 శాతం మేర లాభాలు అందించింది. ఇక ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ నాస్డాక్ 100 ఇండెక్స్ ఫండ్ ఈ ఏడాదిలో 13.14 శాతం మేర రిటర్న్స్ ఇచ్చింది.కోటక్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్ ఫండ్ ఈ 2025లో ఇప్పటి వరకు చూసుకుంటే 13.01 శాతం మేర రాబడులు అందించింది. అలాగే మోతీలాల్ ఓస్వాల్ ఎస్ అండ్ పీ 500 ఇండెక్స్ ఫండ్ పని తీరు గమనిస్తే 12.05 శాతం మేర రిటర్న్స్ ఇచ్చింది. వీటి తర్వాత ఐసీఐసీ ప్రూ ట్రాన్స్‌పోర్టేషన్ అండే లాజిస్టిక్స్ ఫండ్ 11.60 శాతం, క్వాంట్ బీఎఫ్ఎస్ఐ ఫండ్ 11.03 శాతం, , ఫ్రాంక్లిన్ ఆసియా ఈక్విటీ ఫండ్ 10.92 శాతం, ఐసీఐసీఐ ప్రూ కమోడిటీస్ ఫండ్ 10.61 శాతం మేర రాబడులు అందించింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా కన్జంప్షన్ ఫండ్ 10.28 శాతం, డీఎస్‌పీ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫండ్ 9.79 శాతం మేర రాబడులు అందించింది.

## ఇంకా 11 రోజులే టైం..ఐటీఆర్ ఫైల్ చేశారా లేదా

**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు ఈ ఏడాది ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేశారా లేదా. ఎందుకంటే ఈ సంవత్సరం ఐటీఆర్ ఫైల్ చేసేందుకు గడువు ఇంకా 11 రోజులు మాత్రమే (సెప్టెంబర్ 15 వరకు) ఉంది సమయం తక్కువ ఉంది కాబట్టి ఇప్పుడే దీని కోసం సిద్ధమవ్వండి. ఆలస్యం అయితే మాత్రం జరిమానా చెల్లించాల్సి వస్తుంది.

ఎంత మంది ఫైల్ చేయాలి?..సెప్టెంబర్ 3, 2025 నాటి డేటా ప్రకారం, దాదాపు 3 కోట్ల మంది ట్యాక్స్‌పేయర్లు ఇంకా తమ ఐటీఆర్ ఫైల్ చేయలేదు. గడువు ముగియడానికి ఇంకా 11 రోజులే మిగిలి ఉంది. సెప్టెంబర్ 15 అనేది ఆడిట్ అవసరం లేని ట్యాక్స్‌పేయర్లకు రిటర్న్ ఫైల్ చేయడానికి చివరి తేదీ. ఈ గడువు దాటితే, ఆలస్య రుసుముతో రిటర్న్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఈ ఏడాది గడువు మళ్లీ పొడిగించే అవకాశం తక్కువగా ఉందని ఆదాయ పన్ను శాఖ స్పష్టం చేసింది.

సెప్టెంబర్ 2, 2025 నాటికి, 4.45 కోట్ల మంది పన్ను చెల్లింపు దారులు తమ ఐటీఆర్ ఫైల్ చేశారు.

అందులో 4.22 కోట్ల మంది తమ రిటర్న్‌లను ఈ-వెరిఫై చేశారు. కానీ, ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ ఇప్పటివరకు కేవలం 3.04 కోట్ల రిటర్న్‌లను మాత్రమే ప్రాసెస్ చేసింది. అంటే, ఇంకా చాలా రిటర్న్‌లు ప్రాసెసింగ్‌లో ఉన్నాయి.

## ఈ ఏడాది అమ్మకాల్లో 7 శాతం వృద్ధి




**న్యూఢిల్లీ-నవభూమి:**జీఎస్‌టీ రేట్ల హేతుబద్ధీకరణతో దేశంలో కార్ల మార్కెట్ వృద్ధి రేటు మళ్లీ గాడిలో పడుతుందని ఆటోమొబైల్ పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అమ్మకాల వృద్ధి రేటు గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 1 నుంచి 2 శాతానికి మించి ఉండకపోవచ్చని నిన్న మొన్నటి వరకు పరిశ్రమ వర్గాలు అంచనా వేశాయి. జీఎసటీ మండలి తాజా నిర్ణయంతో ఎంట్రీ లెవల్ కార్లపై జీఎసటీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గనుంది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ అమ్మకాల వృద్ధి రేటు 7 శాతం వరకు ఉండే అవకాశం ఉందని మారుతి సుజుకీ ఇండియా (ఎంఎసఐ) చైర్మన్ ఆర్‌సీ భార్గవ చెప్పారు. పండగల సీజన్ నుంచే ఈ తగ్గింపు అమల్లోకి రావడం మరింత శుభ పరిణామమన్నారు. ఈ నిర్ణయంతో దేశంలో ఎంట్రీ లెవల్ కార్ల ధరలూ 8.5 నుంచి 9 శాతం (రూ.45,000 నుంచి రూ.50,000) తగ్గి వాటి అమ్మకాలూ మరింత పుంజుకునే అవకాశం ఉందన్నారు. కొన్ని ఎంట్రీ లెవల్ మోడల్ కార్ల ధర అయితే రూ.లక్ష వరకు కూడా తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. సిమెంట్ ధర రూ.30 వరకు తగ్గే చాన్స్ ..సిమెంట్‌పై ఉన్న 28 శాతం జీఎసటీని 18 శాతానికి తగ్గించడంపై సిమెంట్ పరిశ్రమ హర్షం వ్యక్తం చేసింది. దీనివల్ల ధరలు తగ్గి మౌలిక సదుపాయాల రంగం ఊపందుకుంటుందని సిమెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (సీఎంఏ) తెలిపింది. దీంతో 50 కిలోల బస్తా సిమెంట్ ధర రూ.25 నుంచి రూ.30 వరకు తగ్గవచ్చని జేఎం ఫైనాన్సియల్ ఇనిస్టిట్యూషనల్ సెక్యూరిటీస్ సంస్థ అంచనా. కాగా ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో హెూల్‌సేల్ మార్కెట్లో బస్తా సిమెంట్ ధర రూ.370 నుంచి రూ.385 వరకు ఉంది. జీఎస్‌టీ తగ్గింపుతో ఇది రూ.15 నుంచి రూ.20 వరకు తగ్గే అవకాశం ఉందని హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ఒక సిమెంట్ కంపెనీ ఉన్నతాధికారి చెప్పారు.మారిన జీఎస్‌టీ రేట్లకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్ ప్రక్రియ ఊపందుకుంది. కొత్త జీఎస్‌టీ రేట్లు అమల్లోకి వచ్చే ఈ నెల 22వ తేదీ లోపే ఈ ప్రక్రియ పూర్తవుతుందనే నమ్మకం ఉందని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ చెప్పారు. ఇందుకోసం కంపెనీలతోనూ చర్చిస్తున్నట్టు తెలిపారు. సాఫ్ట్‌వేర్‌ను అప్‌గ్రేడ్ చేస్తేనే కొత్త జీఎసటీ రేట్ల అమలు సాఫీగా జరుగుతుందన్నారు. అప్పుడు కంపెనీలు కూడా తమ రిటర్న్‌లను సాఫీగా అప్‌లోడ్ చేయగలుగుతాయని అగర్వాల్ చెప్పారు.

డెయిరీ ఉత్పత్తులపై జీఎస్‌టీ తగ్గింపు సకాలంలో తీసుకున్న సరైన చర్య. సగటు గృహస్థులు అధికంగా వినియోగించే పన్నీర్‌ను జీఎసటీ శ్లాబ్‌లోకి తేవడం, నెయ్యి, వెన్న, చీజ్‌పై రేటును 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం వల్ల వారికి ఎంతో ఊరట కల్పిస్తుంది. అత్యధిక నాణ్యత గల, బ్రాండెడ్ ఉత్పత్తులు.. అవ్యవస్థీకృత రంగ ఉత్పత్తులతో దీటుగా పోటీ పడే అవకాశం ఏర్పడుతుంది. ఈ తగ్గింపు ప్రయోజనాన్ని మేం పూర్తిగా వినియోగదారులకే పంచాలని భావిస్తున్నాం. రేట్ల పరివర్తన ప్రక్రియ సరళంగా సాగేందుకు భాగస్వాములు, పంపిణీదారులతో కలిసి మేం పని చేస్తున్నాం. పెరగనున్న డిమాండ్‌కు దీటుగా ఉత్పత్తి సామర్థ్యాలు పెంచేందుకు మేం ఎదురుచూస్తున్నాం.

## కార్ల నుంచి లగ్జరీ బైక్‌ల వరకు..40 శాతం జీఎస్టీ శ్లాబ్ గురించి తెలుసా




**న్యూఢిల్లీ-నవభూమి:**56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ నిన్న(సెప్టెంబర్ 9న) కీలకమైన మార్పులను ప్రకటించారు. ఈ మార్పులు మన రోజువారీ జీవితంలో ఉపయోగించే వస్తువుల ధరలపై ప్రభావం చూపబోతున్నాయి. ఈ క్రమంలో కొన్ని వస్తువులు చౌకగా మారుతుండగా, మరికొన్నింటి ధరలు మాత్రం భారీగా పెరగబోతున్నాయి.

ఈ జీఎస్టీ కౌన్సిల్ మీటింగ్‌లో పన్ను శ్లాబులను మార్పు చేశారు. గతంలో నాలుగు శ్లాబులు ఉండగా వాటిలో 12, 28 శాతం శ్లాబ్‌లను తీసేసి, కేవలం 5 శాతం, 18 శాతం మాత్రమే ఉంచారు. దీంతోపాటు కొత్తగా 40 శాతం శ్లాబ్‌ను ప్రవేశపెట్టి దీనిలో లగ్జరీ వస్తువులు, సిన్ గూడ్స్ ప్రవేశపెట్టారు. అయితే 40 శాతం శ్లాబ్ అంటే ఏంటి? ఏ వస్తువులపై ఈ ప్రభావం పడనుందనే విషయాలను ఇక్కడ చూద్దాం.

**సిన్ గూడ్స్ అంటే ఏంటి?**

ఇవి ఆరోగ్యానికి లేదా సమాజానికి హాని కలిగించే వస్తువులు. ఉదాహరణకు తంబాకు, గుట్కా, పాన్ మసాలా, మద్యం, చక్కెర ఎక్కువగా ఉండే డ్రింక్స్ వంటివి. వీటిని తక్కువగా వాడమని ప్రభుత్వం ఈ రకమైన వస్తువులపై ఎక్కువ ట్యాక్స్ వేస్తుంది. ఈ ట్యాక్స్ డబ్బును ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసం ఉపయోగిస్తారు.

40 శాతంలో ఇంకా ఏ వస్తువులు ఉంటాయి

1200 సీసీ కంటే ఎక్కువ ఇంజన్ సామర్థ్యం ఉన్న పెట్రోల్ కార్లు

1500 సీసీ కంటే ఎక్కువ ఇంజన్ సామర్థ్యం ఉన్న డీజిల్ కార్లు

350 సీసీ కంటే ఎక్కువ ఇంజన్ ఉన్న బైక్స్

స్టేషన్ వ్యాగన్‌లు, రేసింగ్ కార్లు

ప్రైవేట్ ఎయిర్ క్రాఫ్టులు, హెలికాప్టర్లు

నవభూమి
www.navabhoomidaily.com
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | శనివారం | 06 | సెప్టెంబర్ | 2025

# ‘లోక’ సినిమాపై ప్రశంసలు కురిపించిన ఆలియా భట్, ప్రియాంక చోప్రా




మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో వచ్చిన ‘లోకా: చాప్టర్ 1 ) చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. కేవలం రూ. 30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలైన వారం రోజులకే రూ.101 కోట్ల వసూళ్లను రాబట్టింది. మలయాళం జానపదం నుంచి తీసుకున్న కథ ఆధారంగా దానికి సూపర్ వుమెన్ కథను జోడించి ఈ సినిమాను దర్శకుడు డామినిక్ అరుణ్ తెరకెక్కించగా.. కళ్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో నటించింది. ప్రేమలు నటుడు నస్లెన్ కె. గఫూర్ కథానాయకుడిగా నటించాడు. అయితే తాజాగా ఈ సినిమా చూసిన బాలీవుడ్ హీరోయిన్లు ప్రియాంక చోప్రా, ఆలియా భట్.. సినిమాపై ప్రశంసలు కురిపించారు. భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో సినిమా మన ముందుకు వచ్చింది. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు నిర్మాత దుల్కర్ సల్మాన్‌తో పాటు చిత్రయూనిట్‌కి అభినందనలు. ఈ సినిమా మలయాళంలో అందరి హృదయాలను గెలుచుకుని ఇప్పుడు హిందీలో అందుబాటులోకి వచ్చింది. నేను ఇప్పటికే ఈ సినిమాను నా వాచ్‌లిస్ట్‌లో పెట్టుకున్నాను. మీరు చూశారా అంటూ ప్రియాంక రాసుకొచ్చింది. ఆలియా భట్ ఈ మూవీపై స్పందిస్తూ.. పౌరాణిక జానపదం, మిస్టరీ యొక్క అద్భుతమైన సమ్మేళనం ఈ లోక. ఈ సినిమాకు వస్తున్న ఆదరణ చూసి నేను చాలా సంతోషిస్తున్నాను. ఇలాంటి విభిన్నమైన సినిమాకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. సినిమా రంగానికి ఇది ఒక మంచి అడుగు అని



## పగడపు ముత్యంలా మెరిసిపోతున్న అనన్య..



ప్రస్తుతం ప్రపంచ ఫ్యాషన్ ప్రియులను అలరించడానికి ఇండియా బెస్ట్ డ్రెస్డ్ 2025” ఈవెంట్ ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఇందులో ప్రత్యేకించి కొంతమంది హీరోయిన్స్ తమ అద్భుతమైన ఆకర్షణతో అందరి దృష్టిని తమ వైపు తిప్పుకున్నారు. ముఖ్యంగా వినూత్నమైన.. సరికొత్త హంగులతో రూపొందించిన ఈ దుస్తులు అటు చూసే ఆడియన్స్ కు కన్నుల విందుగా అనిపించడమే కాకుండా.. వీటిని ధరించిన సెలబ్రిటీలను దేవకన్యలుగా మార్చేశాయని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే తాజాగా ముత్యాలతో చాలా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఒక డ్రెస్ ను ప్రముఖ హీరోయిన్ అనన్య పాండే ధరించింది. ఈ డ్రెస్ ఈమె అందాన్ని మరింత రెట్టింపు చేసిందని చెప్పవచ్చు. వన్ పీస్ డ్రెస్ గా డిజైన్ చేసిన ఈ ముత్యాల డ్రెస్ థైస్ కనిపించేలా పైకి చాలా అందంగా తయారు చేశారు.. సుమారుగా కొన్ని వేల ముత్యాలను ఈ డ్రెస్ డిజైనింగ్ కోసం ఉపయోగించినట్లు తెలుస్తోంది. అనన్య పాండే ధరించిన ఈ డ్రెస్ చూసి కుర్రాలలో కవిత్వం పుట్టుకొస్తోంది. ముత్యములా కనిపిస్తున్న నిన్ను చూసి చంద్రుడు కూడా సిగ్గుపడతాడేమో సఖి అంటూ ఎవరికి వారు కవిత్వాలు పలికేస్తున్నారు. ఇంకొంతమంది అప్పుడే ముత్యపు దిబ్బ నుండి బయటకు వచ్చావా అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే అనన్య పాండే ధరించిన ఈ డ్రెస్ ఆమె అందాన్ని రెట్టింపు చేయడమే కాకుండా ఇలాంటి ఫ్యాషన్ దుస్తులు కూడా ఉంటాయా అని అభిమానుల సైతం నోరెళ్లపెట్టేలా చేస్తోందని చెప్పవచ్చు. ప్రస్తుతం అనన్యకు సంబంధించిన ఈ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ పాటల కు రికార్డుల మోత ఖాయమట అనన్య పాండే కెరియర్ విషయానికి వస్తే.. ప్రముఖ నటుడు చుంకీ పాండే కూతురుగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది అనన్య పాండే.‘స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2’ చిత్రంతో నటిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. 1998 అక్టోబర్ 30న ముంబై మహారాష్ట్రలో జన్మించింది. ఈ చిత్రం తర్వాత ‘పతి పత్ని ఔర్ ఓ’ అనే సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక తర్వాత రెండు మూడు చిత్రాలలో నటించిన అనన్య పాండే.. తెలుగులో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో.. రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటించిన ‘లైగర్’ అనే చిత్రంలో నటించింది. అటు విజయ్ దేవరకొండకు ఇది తొలి పాన్ ఇండియా చిత్రం కావడం గమనార్హం . ఇందులో అనన్య అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మెప్పించింది కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా నిలిచింది. మొదటి సినిమా డిజాస్టర్ కావడంతో తెలుగులో మళ్లీ ఈమె అవకాశాలు అందుకోలేదు.

## ఓజీ రేంజ్ మామూలుగా లేదుగా.. అక్కడ 35 వేలకు పైగా టికెట్స్ బుక్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తాజాగా నటిస్తున్న చిత్రం ఓజీ. ప్రముఖ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్నో అంచనాల మధ్య సెప్టెంబర్ 25వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో.. ఇమ్రాన్ హస్మి , శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఇమ్రాన్ హస్మీ ను విలన్ గా ఇంట్రడ్యూస్ చేస్తూ రిలీజ్ చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. “డియర్ ఓజీ.. నిన్ను కలవాలని.. చూడాలని.. చంపాలని.. ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను.. హ్యాపీ బర్తడే ఓజీ.. నీ ఓమీ “ అంటూ విడుదలైన ఈ గ్లింప్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. యాక్షన్, మాస్ పెర్ఫార్మన్స్ తో తెరకెక్కబోతున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. మరోవైపు పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ కి డిప్యూటీ సీఎంగా మారిన తర్వాత ఆయన నుంచి రాబోతున్న రెండవ చిత్రం కావడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. దీనికి తోడు ఈ సినిమాకి అక్కడ భారీ డిమాండ్ ఏర్పడింది. ఇప్పటికే 35 వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోయి సంచలనం సృష్టిస్తోంది ఓజీ. అసలు విషయంలోకి వెళ్తే.. ప్రస్తుతం ఈ సినిమా యూఎస్ మార్కెట్లో దంచి కొడుతోంది అని అక్కడ లేటెస్ట్ రికార్డ్స్ బుకింగ్ చెబుతున్నాయి.. అలా ఇప్పటివరకు 35 వేలకు పైగా టికెట్స్ అమ్ముడుపోయినట్లు సమాచారం. మొత్తానికైతే ఓజీ హవా ఓవర్సీస్ లో గట్టిగానే ఉందని చెప్పవచ్చు. మరొకవైపు సుజీత్ సౌత్ ను మొదలుకొని నార్త్ కూడా తన మార్కెట్ ను పెంచుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే మాస్ యూత్ కి కనెక్ట్ అయ్యేలా యాక్షన్ ఓరియంటెడ్ డ్రామాగా ఈ సినిమాని రూపొందించినట్లు ఇటీవల విడుదలైన గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది. ఇక త్వరలోనే ఈ సినిమా ట్రైలర్ ని కూడా రిలీజ్ చేసి సినిమాపై మరింత అంచనాలు పెంచబోతున్నారు డైరెక్టర్. మరి ఈ సినిమా విడుదల తర్వాత ఎలాంటి రికార్డ్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి. పవన్ కళ్యాణ్ తదుపరి చిత్రాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఓజీ సినిమా షూటింగ్ తో పాటు మరొకవైపు తనకు గబ్బర్ సింగ్ లాంటి సూపర్ హిట్ సక్సెస్ అందించి.. కెరియర్ ను ప్రసాదించిన డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో మరో సినిమా చేస్తున్నారు. అదే ఉస్తాద్ భగత్ సింగ్. ఇందులో ప్రముఖ యంగ్ బ్యూటీ శ్రీలీలా హీరోయిన్ గా నటిస్తోంది. భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది ఈ సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. ప్రస్తుతం ఈ సినిమాలో ఒక పవర్ఫుల్ స్పెషల్ నెంబర్ ఉండబోతుందని.. ఈ పాట షూటింగు శనివారం రోజు ప్రారంభం కాబోతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా పవన్ కళ్యాణ్ మాస్ ఎనర్జిటిక్ పెర్ఫార్మన్స్ తో ఆడియన్స్ ఆకట్టుకోవడానికి సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.

## ఆ పాటల కు రికార్డుల మోత ఖాయమట




మెగాస్టార్ చిరంజీవి ఏడు పదుల వయసులో కూడా కుర్ర హీరోలకు సమానంగా వరుస సినిమాలను లైన్ లో పెట్టి చాలా బిజీగా ఉన్నారు. ఆల్రెడీ విశ్వంభర షూటింగ్‌ను పూర్తి చేసిన చిరూ, ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మన శంకరవరప్రసాద్ గారు టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అందరికీ మంచి అంచనాలున్నాయి. టైటిల్ గ్లింప్స్ కు అదిరిపోయే రెస్పాన్స్ ఆ అంచనాలకు తగ్గట్టే అనిల్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా, రీసెంట్ గా చిరూ బర్త్ డే సందర్భంగా మూవీ నుంచి రిలీజైన టైటిల్ గ్లింప్స్ అందరినీ ఎంతో ఆకట్టుకుంది. అనిల్ ఈ సినిమాను శరవేగంగా పూర్తి చేస్తుండగా, తాజాగా చిత్ర యూనిట్ మన శంకరవరప్రసాద్ గారుకి సంబంధించిన అప్డేట్ ను షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను చేసింది. పండక్కి విజువల్ ట్రీట్ గ్యారెంటీ ఆల్రెడీ కేరళలో షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ ఇప్పుడు కొత్త షెడ్యూల్ కు రెడీ అయింది. సెప్టెంబర్ 5 నుంచి 19 వరకు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని, ఈ షెడ్యూల్ లో రెండు సాంగ్స్ ను షూట్ చేయనున్నారని, ఈ రెండు పాటలూ రికార్డుల పరంగా మోత మోగించడం ఖాయమని, 2026 సంక్రాంతికి మెగా ఫ్యాన్స్ కు విజువల్ ట్రీట్ తో పాటూ ఫుల్ మీల్స్ ఖాయమని టీమ్ పేర్కొంది. నెక్ట్స్ సమ్మర్ లో విశ్వంభర అక్టోబర్ 5 నుంచి మొదలయ్యే షెడ్యూల్ లో వెంకటేష్ కూడా జాయిన్ కానున్నారని రీసెంట్ గా నిర్మాతల్లో ఒకరైన సాహు గారపాటి తెలిపారు. దీంతో పాటూ చిరూ నుంచి నెక్ట్స్ ఇయర్ విశ్వంభర కూడా రిలీజ్ కానుంది. బింబిసార డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సోషియో ఫాంటసీ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా, నెక్ట్స్ ఇయర్ సమ్మర్ కు విశ్వంభరను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తానని చిరూ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాల తర్వాత చిరంజీవి బాబీ దర్శకత్వంలో ఓ సినిమాను, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మరో సినిమాను లైన్ లో పెట్టారు.

## ముచ్చటగా మూడోసారి జోడీగా విజయ్ దేవరకొండ- రష్మిక .. భారీ ప్రాజెక్ట్ ప్లాన్!




టాలీవుడ్ క్రేజీ జోడీ విజయ్ దేవరకొండ రష్మిక మందన్న మళ్లీ స్క్రీన్‌పై కలసి కనిపించబోతున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. గతంలో గీత గోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించిన ఈ జంట ఇప్పుడు ముచ్చటగా మూడోసారి స్క్రీన్ షేర్ చేసుకోనుంది. ఇటీవల న్యూయార్క్ ఇండియా డే పరేడ్‌లో ఇద్దరూ కలిసి కనిపించడం, గత కొంతకాలంగా ఈ జంట రిలేషన్‌షిప్‌లో ఉందన్న ప్రచారానికి మరింత బలాన్ని ఇచ్చింది. ఇకపోతే తాజా సమాచారం ప్రకారం, యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ ఎమోషనల్ డ్రామాలో ఇద్దరూ నటించబోతున్నారని తెలుస్తోంది. హడావుడీ లేకుండానే ఈ ప్రాజెక్ట్ మొదలైందని సమాచారం. హైదరాబాద్‌లో ఫస్ట్ షెడ్యూల్ ఇప్పటికే ప్రారంభమైందట. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. కథ వినగానే రష్మిక వెంటనే ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న వార్తల ప్రకారం, ఈ సినిమా కథ 1854 %-% 1878 మధ్య బ్రిటిష్ పాలన నేపథ్యంలో జరిగే ఓ సంఘటన ఆధారంగా తెరకెక్కుతోంది. విజయ్ దేవరకొండ ఈ సినిమాలో రాయలసీమ యాసలో మాట్లాడే ఓ పల్లెటూరి యువకుడిగా కనిపించనున్నాడు. ఇది ఆయన కెరీర్‌లో ఇప్పటివరకు చేసిన పాత్రలకంటే భిన్నంగా ఉండనుందని సమాచారం. ఈ సినిమాలో ఎమోషన్, యాక్షన్ సన్నివేశాలు ఎంతో బలంగా ఉంటాయని, రాహుల్ సాంకృత్యాన్ అందించిన స్క్రీన్‌ప్లే సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుందని టాక్. ఆయన ఇప్పటికే ట్యాక్సీవాలా, శ్యామ్ సింగ రాయ్ సినిమాలతో డిఫరెంట్ కాన్సెప్ట్‌లకు మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ కొత్త ప్రాజెక్ట్‌ను కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ కాంబోలో వచ్చిన గీత గోవిందం బ్లాక్ బస్టర్ హిట్ కాగా, డియర్ కామ్రేడ్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి విజయం దక్కించుకోలేకపోయింది. విజయ్-రష్మిక మధ్య కెమిస్ట్రీకు అప్పట్లో మంచి ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు మూడోసారి కలిసి నటించడంతో అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగాయి.

## ఉపాసన ఎమోషనల్ పోస్ట్..



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ సతీమణి, అపోలో హెల్త్ వైస్ ఛైర్‌పర్సన్, సామాజిక సేవలో చురుకైన ఉపాసన కామినేని భక్తి పథంలో మరో ముందడుగు వేసింది. నిత్యం తన కార్యాలయ జీవితం, హెల్త్ ఇష్యూస్, ఫ్యామిలీ విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ కనిపించే ఉపాసన, తాజాగా 9 వారాల సాయిబాబా వ్రతాన్ని పూర్తి చేసి తన మనోవేదన, భక్తిని ప్రేక్షకులతో పంచుకున్నారు. గత గురు పౌర్ణమి రోజున (జూలైలో) ఉపాసన సాయి బాబా వ్రతాన్ని ప్రారంభించారు. ఈ ప్రయాణంలో ఆమెకు సపోర్ట్‌గా నిలిచిన వ్యక్తి క్లింకారా, నర్స్ లతా సిస్టర్. ఇద్దరూ కలిసి ఈ భక్తిమార్గాన్ని ప్రారంభించిన విషయం ఇప్పటికే ఆమె వెల్లడించారు. తాజాగా, సెప్టెంబర్ 4న వ్రతం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను షేర్ చేశారు.వ్రతం ముగిసిన సందర్భంగా ఉపాసన.. గురు పౌర్ణమి నాడు ప్రారంభించిన నా సాయిబాబా వ్రతం 9 వారాల పాటు కొనసాగింది. శాంతి, స్వస్థత, విశ్వాసంతో నా ప్రయాణం ముగిసింది. బాబా ఆశీస్సులతో నేను కోరుకున్న దానికన్నా ఎక్కువ దక్కింది. జీవిత కాలంలో వీలైనంత మందికి సేవ చేయాలని బాబాను ప్రార్థించాను. ఈ రోజు అత్తమ్మాస్ కిచెన్ తరపున భోజనం వడ్డిస్తున్నాము. జై సాయిరామ్. ఈ వీడియో మరియు క్యాప్షన్‌ను చూసిన అభిమానులు ఎంతో ఎమోషనల్‌గా స్పందిస్తున్నారు. ఉపాసన మానసికంగా బలంగా ఉండడాన్ని అభినందిస్తున్నారు. తన బిజీ షెడ్యూల్ మధ్యలోనూ ఉపాసన భక్తితో వ్రతం చేయడం విశేషం. చిన్ననాటి నుంచే దేవుని మీద తనకు ఉన్న విశ్వాసాన్ని ఆమె ఎన్నో సందర్భాల్లో తెలియజేశారు. వ్రతం మొదలుపెట్టిన దగ్గర నుంచి సానుకూల ఆలోచనలు, శాంతి, అనుకూల పరిస్థితులు తలుపు తట్టాయని ఆమె అనుభవాన్ని పంచుకున్నారు.ఈ పవిత్ర ప్రయాణాన్ని చూసిన రామ్‌చరణ్ అభిమానులు ఉపాసనను అభినందిస్తూ సోషల్ మీడియా కామెంట్లతో ముంచెత్తుతున్నారు. బాబా ఆశీస్సులతో ఆమె కుటుంబం శుభం చేకూరాలని కోరుకుంటున్నారు.ఉపాసన వ్యక్తిగత జీవితం, పాజిటివ్ ఎనర్జీ, సామాజిక సేవా రంగాల్లో ఆమె చూపుతున్న కమిట్‌మెంట్ యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.

## అక్కినేని హీరోతో ఎయిర్‌పోర్ట్‌లో దొరికిన బ్యూటీ..



సినీ ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్ ఒకే చిత్రంలో కనిపించినా లేదా తరచూ కలుసుకుంటే, వారి మధ్య ఏదో ఉందని పుకార్లు ఎప్పుడూ హాట్ టాపిక్ అవుతుంటాయి. తాజాగా, టాలీవుడ్ యాక్టర్ సుశాంత్ నటి మీనాక్షి చౌదరి జంట వార్తలలోకి ఎక్కారు. తాజాగా ఈ జంట ఎయిర్‌పోర్టులో కలిసి కనిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ఈ ఇద్దరి మధ్య సంబంధం ఉందంటూ పుకార్లు మళ్లీ ఊపందుకున్నాయి. ఆ వీడియోలో మీనాక్షి ముఖానికి మాస్క్ వేసుకొని హ్యాండ్‌బ్యాగ్ తో నడుస్తుండగా, సుశాంత్ లగేజ్ ట్రాలీతో పాటు మరో బ్యాగ్‌ను పట్టుకుని ఉన్నాడు. వీరిద్దరూ క్లోజ్‌గా మాట్లాడుకుంటూ నడుస్తున్న దృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.మీనాక్షి చౌదరి 2021లో ‘ఇచ్చట వాహనములు నిలుపరాదు’ చిత్రం ద్వారా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమాలో హీరోగా సుశాంత్ నటించగా, అప్పటి నుంచి వీరిద్దరి మధ్య మంచి స్నేహం కొనసాగుతోంది. అప్పటి నుంచి వీరిద్దరూ కలిసి కనిపించిన ప్రతిసారీ వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందంటూ రూమర్స్ తెగ వెలువడుతున్నాయి. త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారనే ఊహాగానాలు వస్తున్నాయి. వీటి గురించి మీనాక్షి పలు ఇంటర్వ్యూలలో స్పందిస్తూ.. “సుశాంత్ నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే” అని స్పష్టంగా చెప్పింది. అయినా ఈ పుకార్లు మాత్రం ఆగడం లేదు.ప్రస్తుతం మీనాక్షి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో నవీన్ పోలిశెట్టితో కలిసి ‘అనగనగా ఒక రాజు’ సినిమాలో నటిస్తున్నారు. ఇటీవలి కాలంలో జపాన్ ట్రిప్‌కి వెళ్లిన ఆమె, అక్కడి ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ సందడి చేసింది.

## స్వియటెక్‌కు షాక్



**న్యూయార్క్-నవభూమి:** యూఎస్ ఓపెన్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన పోలెండ్ భామ ఇగా స్వియటెక్‌కు అనూహ్య పరాజయం ఎదురైంది. వరుస విజయాలతో జోరుమీదున్న రెండో సీడ్ స్వియటెక్‌కు క్వార్టర్స్‌లో లోకల్ స్టార్ అమందా అనిసిమోవా ఝలక్ ఇచ్చింది. కాగా, పనైపోయిందనుకొన్న మాజీ చాంపియన్ నవోమి ఒసాక మరో సంచలన విజయంతో సెమీసకు దూసుకెళ్లింది. పురుషుల డిఫెండింగ్ చాంప్ యానిక్ సినర్ కూడా ఫైనల్-4లోకి అడుగుపెట్టాడు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో ఎనిమిదో సీడ్ అనిసిమోవా 6-4, 6-3తో స్వియటెక్‌ను వరుస సెట్లలో ఓడించింది. ఈ క్రమంలో వింబుల్డన్ ఫైనల్లో తనను చిత్తుగా ఓడించిన పోలెండ్ బ్యూటీపై అనిసిమోవా గట్టిగా బదులు తీర్చుకొంది. మూడో సీడ్ కొకా గాఫ్‌ను ఓడించిన జపాన్ ప్లేయర్ ఒసాక అదే జోరును కొనసాగించింది. 23వ సీడ్ ఒసాక 6-4, 7-6(3)తో 11వ సీడ్ కరోలినా ముచోవా (చెక్)పై గెలిచింది. శుక్రవారం జరిగే సెమీఫైనల్స్‌లో టాప్ సీడ్ సబలెంకాతో జెస్సికా పెగుల, అనిసిమోవాతో ఒసాక తలపడనున్నారు.

సినర్ అలవోకగా..: డిఫెండింగ్ చాంప్ సినర్ అలవోక విజయంతో ముందంజ వేశాడు. ఇద్దరు ఇటలీ ఆటగాళ్ల మధ్య జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో సినర్ 6-1, 6-4, 6-2తో 10వ సీడ్ లొరెంజో ముసెట్టిపై వరుస సెట్లలో నెగ్గాడు. మరో మ్యాచ్‌లో 25వ సీడ్ ఫెలిక్స్ అగర్ అలియస్సిమి (స్పెయిన్) 4-6, 7-6(7), 7-5, 7-6(4)తో 8వ సీడ్ అలెక్స్ డి మినార్ (ఆస్ట్రేలియా)పై పోరాడి గెలిచి కెరీర్‌లో రెండోసారి గ్రాండ్‌స్లామ్ సెమీసకు చేరుకొన్నాడు. శనివారం జరిగే సెమీఫైనల్స్‌లో అల్కారజ్‌తో జొకోవిచ్, సినర్‌తో ఫెలిక్స్ అమీతుమీ తేల్చుకోనున్నారు.

## భారత్ జోరు




**రాజ్‌గిర్ (బిహార్)-నవభూమి** ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత జట్టు జోరు కొనసాగిస్తోంది. అపజయమెరుగని రికార్డును నిలబెట్టుకుంది. సూపర్-4లో తొలి విజయం అందుకుంది. గురువారం జరిగిన మ్యాచ్‌లో 4-1తో మలేసియాను చిత్తు చేసింది. మన్‌ప్రీత్ సింగ్ (17), సుఖ్‌జీత్ సింగ్ (19), షీలానంద్ లక్రా (24), వివేక్ సాగర్ ప్రసాద్ (38) భారత్ తరపున గోల్స్ చేశారు. మలేసియాకు ఏకైక గోల్‌ను హసన్ షఫీక్ (1) అందించాడు. బుధవారం జరిగిన సూపర్-4 తొలి మ్యాచ్‌లో కొరియాతో మనోళ్లు డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. రెండో మ్యాచ్ గెలుపుతో లభించిన రెండు పాయింట్లతో కలిపి..మొత్తం మూడు పాయింట్లతో సూపర్-4 పట్టికలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. శనివారం జరిగే ఆఖరి పోరులో చైనాతో భారత్ తలపడనుంది. ఆ మ్యాచ్‌ను డ్రా చేసుకుంటే మనోళ్లకు ఫైనల్ బెర్త్ ఖాయమవుతుంది. ఇక..గురువారం జరిగిన మరో సూపర్-4 మ్యాచ్‌లో చైనా 3-0తో డిఫెండింగ్ చాంపియన్ కొరియాకు షాకిచ్చింది.

## విజయంతో ఆరంభించాలని..




**హాంగ్‌ఝూ (చైనా):-నవభూమి** ఇటీవలి కాలంలో ఓటములతో డీలాపడ్డ భారత మహిళల హాకీ జట్టు శుక్రవారం నుంచి జరిగే ఆసియా కప్‌ను విజయంతో ఆరంభించాలనుకొంటోంది. పూల్-బిలో థాయ్‌లాండ్‌తో జరిగే తమ తొలి మ్యాచ్‌లో వరల్డ్ నెం:9 భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. జపాన్, సింగపూర్ కూడా ఇదే గ్రూప్‌లో ఉన్నాయి. పూల్-ఎలో చైనా, కొరియా, మలేసియా, చైనీస్ తైపీ జట్లున్నాయి. ఈ నెల 14న ఫైనల్ జరుగుతుంది. వచ్చే ఏడాది బెల్జియంలో జరిగే వరల్డ్ కప్‌నకు క్వాలిఫయింగ్ టోర్నీ కావడంతో ప్రతి జట్టుకూ ఇది కీలకంగా మారింది. వెటరన్ గోల్ కీపర్ సవిత, ఏస్ డ్రాగ్ ఫ్లికర్ దీపిక గాయాలతో టోర్నీకి దూరం కావడం భారత్‌కు దెబ్బగానే పరిగణించాలి. వీరి గైర్హాజరీలో కెప్టెన్ సలీమా టెటే, నవ్‌నీత్ కౌర్, ఉదిత, షర్మిలా దేవి, లాల్ రిమ్సియామి జట్టు బాధ్యత తీసుకోవాల్సి ఉంది. భారత జట్టు 2004, 2017లో ఆసియా కప్ విజేతగా నిలిచింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**